సమకాలీనాంశాల విశ్లేషణాత్మక పక్ష పత్రిక

ఎనాలిసిస్

నవంబరు 16-30, 2005 రూ.10/-

ఎవరీ వోకర్? ఏమిటా వివాదం? ఎంత వాస్తవం?


అల్‌ఖైదాను పోషిస్తున్న ఇరాక్ సంక్షోభం

మాఫియా ముట్టడిలో సినీపరిశ్రమ

తెలంగాణా ప్రాజెక్టులకు అన్యాయం నిజమేనా?

రబీలో వరి, పండిస్తున్న వివాదం

రిటైల్ వ్యాపారంలో విదేశీ పెట్టుబడుల హోల్‌సేల్ సమస్యలు



గౌరవ సంపాదకులు:
డాక్టర్ కె.నాగేశ్వర్



The Golden Elephant

14వ బాలల అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఇండియా





నిర్వహణ

చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ, ఇండియా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఎనాలిసిస్

Vol. 8 No. 16

నవంబర్ 16-30, 2005

గౌరవ డైరెక్టర్

కె. సదాశివరావు

గౌరవ సంపాదకులు

డాక్టర్ కె. నాగేశ్వర్

సంపాదకురాలు

కె. శ్రీలక్ష్మి

సేల్స్ ఆఫీసర్

కె. మోహన్

లేవుట్

సత్యనారాయణ

ప్రింటింగ్:
ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్,
1-1-294/8,
అశోక్‌నగర్,
హైదరాబాద్ - 500 020.
ఫోన్: 2761 6284

మార్కెటింగ్ :
శాండిల్య మార్కెటింగ్
5-4-670, నియో మైసూర్‌కేఫ్ లేన్,
నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్ - 500 001.
ఫోన్: 2461 4641

వార్షిక చందా రూ. 230/-

ANALYSIS పేరిట తీసిన డి.డి. లేదా ఎం.ఓ.ను
ఈ కింది చిరునామాకు పంపించగలరు.
Plot No.221, Saket, Kapra,
ECIL Post, Hyderabad - 500 062.
Phone: 2712 8507,

ఈ సంచికలో...

డాక్టర్ కె.నాగేశ్వర్

ఎవరీ వోకర్? ఏమిటా కథ? ఎంత వాస్తవం?

ఐక్యరాజ్య సమితి నియమించిన పాల్ వోకర్ కమిటీ నివేదిక ప్రపంచంలోనే కాదు భారతదేశంలో కూడా రాజకీయ ప్రకంపనలను సృష్టిస్తోంది. ముందుగా అసలు ఈ నివేదిక ఏమిటో చూద్దాం. ఐక్యరాజ్య సమితిని ప్రక్కకుపెట్టి, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అమెరికా ఇరాక్‌ను ఆక్రమించింది. ఈ దురాక్రమణ జరిగి సంవత్సరం అయ్యాక ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ కోఫీ అన్నన్ ఈ కమిటీని ఏర్పాటు చేశారు. 1996-2003 మధ్యకాలంలో ఇరాక్‌లో అమలైన ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని ఆహారంకై చమురు కార్యక్రమం తీరును విచారణ జరిపేందుకు ఏప్రిల్ 2004లో, స్వతంత్ర విచారణ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీకి పాల్ వోకర్ నేతృత్వం వహించారు. ఆహారంకై చమురు కార్యక్రమంలో ఐక్యరాజ్య సమితి అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు, కాంట్రాక్టింగ్ కంపెనీలు అవినీతికి పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలను విచారించేందుకు ఈ కమిటీ ఏర్పడింది. ఆహారంకై చమురు కార్యక్రమ నిర్వహణ యాజమాన్యం, దానిపై వచ్చిన ఆరోపణలను విచారించడం కూడా ఈ కమిటీ బాధ్యత. అసలు ఈ ఆహారంకై చమురు కార్యక్రమమేమిటో ముందుగా చూద్దాం.

1991లో సద్దాం హుస్సేన్ నేతృత్వంలోని ఇరాక్, కువైట్‌పై దురాక్రమణ చేసింది. దీనిని ఆసరాగ చేసుకొని అమెరికా నేతృత్వంలోని మిత్రదేశాల బలగాలు ఇరాక్‌పై యుద్ధం చేసాయి. ఇదే మొదటి గల్ఫ్ యుద్ధం. ఈ యుద్ధం జరిగాక 1991 నుంచి 2003 మధ్య కాలంలో ఐక్యరాజ్య సమితి పేరిట అమెరికా ఇరాక్‌పై అత్యంత దుర్మార్గమైన ఆర్థిక ఆంక్షలను అమలు చేసింది. ఈ ఆంక్షలు ఇరాక్ సమాజానికి తీరని కష్టనష్టాల్ని కలిగించాయి. ఇరాక్ ప్రజలు ఆకలి మంటలలో ఆహుతి అయ్యారు. ఇరాక్ అండర్ సీజ్ అనే పుస్తకంలో ఆంటోని ఆర్నోవ్ చేసిన సాధికారిక అంచనా ప్రకారం ఈ ఆంక్షల మూలంగా సుమారు పది లక్షల మంది ఇరాకీ ప్రజలు చనిపోయారు. అనంతరం తమ ప్రజల ఆకలిని తీర్చేందుకు పరిమిత స్థాయిలో ఆహారాన్ని కొనుగోలు చేసుకొనేందుకు చమురును కొద్ది స్థాయిలోనైనా అమ్ముకొనేందుకు ఐక్యరాజ్య సమితి ఇరాక్ పాలకులను అనుమతించింది. దీనినే 'ఆహారంకై చమురు కార్యక్రమం' ('ఆయిల్ ఫర్ ఫుడ్ ప్రోగ్రాం') అంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరాక్ నుంచి చమురును కొనుగోలు చేయడం, ఇరాక్‌కు మానవతావాద ఆహార అమ్మకాలను చేయడంకై జరిగిన లావాదేవీలలో సద్దాం హుస్సేన్‌కు ముడుపులు చెల్లించారన్నదే ఆరోపణ. ఈ లావాదేవీలలో అనేక భారతీయ కంపెనీలు భాగస్వాములు. రిలయెన్స్ లాంటి కంపెనీలతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత విదేశాంగ మంత్రి, ఆనాడు కాంగ్రెస్ పార్టీలో విదేశాంగ వ్యవహారాల ఇన్‌చార్జి అయిన నట్వర్ సింగ్ కూడా ఈ లావాదేవీలలో కాంట్రాక్టేతర లబ్దిదారులుగా ఉన్నారని పాల్ వోకర్ కమిటీ తాజా నివేదికలో పేర్కొనడం మనదేశంలో వివాదాన్ని రేపింది.

మన దేశ రాజకీయ, వ్యాపార, వాణిజ్య వర్గాలపై వచ్చిన ఆరోపణలపై వ్యాఖ్యానించాలంటే ముందుగా ఈ కమిటి ఏర్పాటులోను, అది సమర్పించిన నివేదికలోను ఉన్న లోపాలను చూడాలి. ఈ నివేదిక ద్వారా కాంగ్రెస్ పార్టీని తద్వారా యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం మొదలగు ప్రతిపక్షాలు కూడా ఈ కమిటీపై అడగాల్సిన కొన్ని కీలక ప్రశ్నలను అడగడంలేదు.

ఇరాక్‌పై ఆంక్షలు సృష్టించిన అతి దుర్మార్గమైన ప్రభావాన్ని విచారించకుండా ఆ పరిస్థితుల్లో అమలైన ఆహారంకై చమురు కార్యక్రమాన్ని మాత్రమే విచారించడం మొదటి పొరపాటు. ఆంక్షలు సృష్టించిన అతి దుర్మార్గమైన పరిస్థితిని ఎదుర్కొంటున్న ఇరాక్ ప్రభుత్వానికి ముడుపుల రూపంలోనైనా సహాయం చేస్తే తప్పేమిటని కొంత మంది ప్రశ్నించవచ్చు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిక్షేపాలున్న రెండవ పెద్ద దేశం ఇరాక్. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిక్షేపాలున్న దేశం సౌదీ అరేబియా. 1991లో మొదటి గల్ఫ్ యుద్ధం తర్వాత ఆంక్షల మూలంగా 1996 దాక ఇరాక్‌ను చమురు ఎగుమతులు చేసుకోనివ్వలేదు. ఇరాక్ జాతీయ ఆదాయంలో 95 శాతం చమురు ఎగుమతులు చేయడం ద్వారానే రావాలి. ఆహారం, మందులు కొనుగోలు చేసుకోవాలన్నా కూడా ఇరాక్ చమురు ఎగుమతులపైనే ఆధారపడాలి. ఇలాంటి పరిస్థితిలో చమురు ఎగుమతులను నిలిపివేయడం వల్ల ఆదేశం ఎంతటి దుస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితిలో ఆహారాన్ని కొనుగోలు చేసుకొనేందుకు చమురు ఎగుమతులను అనుమతించారు. అందువల్ల ఈ మొత్తం నేపథ్యాన్ని విచారించకుండా కేవలం ఆహారంకై చమురు కార్యక్రమాన్ని మాత్రమే విచారించడం మొదటి అభ్యంతరం.

ఈ కమిటీని స్వతంత్ర విచారణ సంఘమన్నారు. ఇది

నిజంగా స్వతంత్రమైందా? దీనికి నాయకత్వం వహించిన పాల్ వోకర్ అమెరికాకు చెందినవారు. అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్ బోర్డుకు మాజీ చైర్మన్. ఇరాక్‌పై యుద్ధం, ఆ తర్వాత ఆంక్షలకు ప్రధాన సూత్రధారి అయిన అమెరికాకు చెందిన ఒక అధికారి నేతృత్వంలో జరిగే విచారణ ఏ విధంగా స్వతంత్రంగా ఉంటుంది. ఇక ఈ కమిటీలోని ఇతర సభ్యుల బయోడేటా చూసినా కూడా ఇదే విధమైన అనుమానాలు కలగకమానవు. మరో సభ్యుడు దక్షిణాఫ్రికా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రిచర్డ్ గోల్డ్‌స్టోన్. దక్షిణాఫ్రికాలో శ్వేత జాతి దురహంకార పాలన అమలవుతున్న కాలంలో ఈయన న్యాయమూర్తిగా ప్రసిద్ధి గాంచారు. ఇక మూడవ సభ్యులు స్విట్జర్లాండ్‌కు చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్. ఈ కమిటీలోని సభ్యుల వివరాలు చూస్తే దాని పారదర్శికతపై , నిష్పాక్షికతపై సహజంగానే అనుమానాలు కలగకమానవు.

అమెరికా దురాక్రమణలో ఇరాక్ ఉన్న సమయంలో ఈ కమిటీ విచారణ జరపడంవల్ల దాని నిజాయితీపై మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి.

ఆహారానికై చమురు కార్యక్రమంలో మొత్తం మీద సద్దాం హుస్సేన్ నేతృత్వంలోని ఇరాక్ 6420 కోట్ల డాలర్ల విలువైన ముడి చమురును 248 కంపెనీలకు అమ్మింది. 3416 కంపెనీలు 3450 కోట్ల డాలర్ల విలువైన మానవతావాద వస్తువులను ఇరాక్‌కు అమ్మాయి. ఇవి ఆహారంకై చమురు అనే కార్యక్రమంలో జరిగిన మొత్తం లావాదేవీలు. ఐక్యరాజ్య సమితియే అనుమతించిన ఈ లావాదేవీలలో మొత్తం మీద మూడు రకాల అక్రమాలు జరిగాయని వోకర్ కమిటి నివేదిక ఆరోపించింది.

మొదటిది, ఇరాక్ నుంచి చమురును కొనుగోలు చేసిన కంపెనీలలో 139 కంపెనీలు సర్‌చార్జీల పేరిట 22.9 కోట్ల డాలర్లను చెల్లించాయి. అలాగే ఇరాక్‌కు మానవతావాద అమ్మకాలను చేసిన 2253 కంపెనీలు 155 కోట్ల డాలర్లను అమ్మకాల అనంతరం చెల్లించే సర్వీస్ చార్జీలు, అంతర్గత రవాణా చార్జీల రూపంలో చెల్లించాయి. వీటినే వోకర్ కమిటీ నివేదిక మానవతావాద ముడుపులుగా పేర్కొంది. ఇది వోకర్ కమిటీ దృష్ట్యా రెండవ అక్రమం. ఇంతకు ముందుగానే వివరించినట్లు ఆహారంకై చమురు కార్యక్రమంలో భాగంగా చమురు కొనుగోళ్ళు, మానవతావాద అమ్మకాలకు సంబంధించిన మొత్తం లావాదేవీలలో విలువ 98.70 బిలియన్ డాలర్లు అంటే 9870 కోట్ల డాలర్లు. ఇందులో కేవలం 1.82 శాతం ఇరాక్ ప్రభుత్వానికి సర్‌చార్జీలు , ఇతర చార్జీల పేరిట అక్రమంగా చెల్లించబడిందని వోకర్ కమిటీ ఆరోపణ. దీనినే వోకర్ కమిటీ అక్రమ ఆదాయంగా వర్ణిస్తోంది. ఈ చార్జీలను జోర్డాన్ బ్యాంక్‌లో తొలుత చెల్లించారు. ఆతర్వాత ఈ మొత్తాన్ని ఇరాక్ సెంట్రల్ బ్యాంక్‌కు తరలించారు. అందులో నుంచి తీసుకొని ఈ మొత్తాన్ని సద్దాం హుస్సేన్‌కు చెల్లించారన్నది వోకర్ కమిటీ ఆరోపణ. ఇక్కడ రెండు

ఆహారానికై చమురు కార్యక్రమం

ఇరాక్‌లో ఆంక్షల మూలంగా 1991-1998 మధ్యకాలంలో దాదాపు 5 లక్షల మంది పిల్లలు అకారణ మరణానికి గురైనట్లు యునిసెఫ్ నివేదిక పేర్కొన్నది. 1989తో పోలిస్తే 1999లో అయిదేళ్ల వయసులో వున్న పిల్లల్లో మరణాలు పదిరెట్లు పెరిగినట్లు ఐరాస భద్రతా మండలికి సమర్పించిన క్లార్క్ నివేదిక తెలిపింది. 1990-1999 నవంబరు మధ్యకాలంలో అతిసార, ఊపిరితిత్తుల వ్యాధి, పౌష్టికాహార లోపం కారణంగా అయిదేళ్లలోపు వయసున్న పిల్లలు 5,02,492 మంది చనిపోయారు.

ఔషధాల దిగుమతిపై నిషేధంతో సహా ఆంక్షలను అమలు చేయాలని అమెరికా, బ్రిటన్లు గట్టిగా పట్టుబట్టడంతో ఇరాక్ ప్రజలు చాలా కష్టాలు పడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ఒత్తిడికి తలవంచిన ఐరాస భద్రతామండలి 1995 ఏప్రిల్‌లో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ మానవావసరాలకు సంబంధించిన దిగుమతుల నిమిత్తం కావలసిన నిధులకోసం చమురు అమ్ముకోవచ్చని పేర్కొన్నది. నిజానికి 1996 డిసెంబర్ నుంచి చమురుకు ఆహారపథకం అమలులోకి వచ్చింది. ప్రతి ఆరు మాసాలకు ఎంత మొత్తం చమురు అమ్మాలో ఇరాక్‌లోని ఐరాస కార్యాలయం నిర్ణయిస్తుంది. ఈ అమ్మకం ద్వారా సమకూరిన మొత్తంలో మూడింట రెండొంతులను ఇరాక్‌కు అవసరమైన మానవావసర సరుకుల కోసం వినియోగించాల్సి ఉంటుంది. ఇలా సమకూర్చిన నిధి ఇరాక్ ప్రజల సొంతం. కానీ ఇది ఐరాస ఖాతాలో జమ అయ్యేది. 1991 యుద్ధ ఖర్చుల కింద ఈ నిధుల నుంచి కోట్ల డాలర్లు అమెరికా, బ్రిటన్లు స్వాహా చేశాయి. చమురు అమ్మకాల ద్వారా 6,500 కోట్ల డాలర్లు సమకూరగా 4,600 కోట్ల డాలర్లు మాత్రమే ఈ నిధిలో జమయ్యాయి. గాఢాంధకారంలో చిక్కుకున్న ఇరాక్ ప్రజలకు ఈ నిధి ఆశాజ్యోతిగా మారింది. 1998 నుంచి చమురు అమ్మకాలపై పరిమితిని పెంచారు. 1999 డిసెంబర్ నుంచి చమురు ఎగుమతిపై గల ఆంక్షలను భద్రతామండలి పూర్తిగా ఎత్తేసింది. అయితే మానవావసర వస్తువుల కొనుగోలుకు సంబంధించిన ప్రతి కాంట్రాక్టును భద్రతామండలి సభ్యులున్న కమిటీ పరిశీలించేది. అలాగే ప్రతి కాంట్రాక్టును భద్రతామండలి సభ్యులున్న కమిటీ పరిశీలించేది. అలానే ప్రతి కాంట్రాక్టుని అమెరికా, బ్రిటన్ ప్రతినిధుల ఆమోదం తప్పనిసరి. ఈ పథకం కారణంగా ఇరాక్ ప్రజల బాధలు స్వల్పంగా తగ్గాయి. అయితే అమెరికాలోని మితవాద బృందాలు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా వ్యతిరేకించాయి. వాళ్లు ఐరాసపై మండిపడుతూ ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశాయి. అవినీతి, దుర్వినియోగం అంటూ ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సద్దాం హుస్సేన్ వెయ్యి కోట్ల డాలర్ల నుండి రెండు వేల కోట్ల డాలర్ల మధ్య సంపాదించాడంటూ ఆరోపించారు.

ఇవి ముడుపులా! ఇది సహాయమా

ఆహారానికై చమురు కార్యక్రమానికి సంబంధించిన అన్ని లావాదేవీలలోని డబ్బంతా ముమ్మాటికీ ఇరాకీ ప్రజలదే. కానీ, సద్దాం హుస్సేన్‌కు గానీ, ఇరాక్ ప్రభుత్వానికిగానీ ఈ నిధులతో ఎలాంటి సంబంధమూ లేదు. చమురు అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఐరాస ఏర్పాటుచేసిన ఖాతాలోకి వెళ్లింది. మానవావసరాల కొనుగోళ్లకు సంబంధించి ప్రతి కాంట్రాక్టును ఐరాస పరిశీలించింది. చమురు కాంట్రాక్టులపైన సర్‌ఛార్జీలను విధించడం ద్వారా అలానే రవాణా పన్ను, అమ్మకపుపన్ను తదితరాల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడానికిగాను ఇరాకీ ప్రభుత్వం ప్రయత్నించింది. అలా చేయడానికి ఇరాక్ ప్రభుత్వానికి పూర్తి హక్కు ఉన్నదని ఆంక్షలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారు. అయితే ఇరాక్ సార్వభౌమత్వంపైన, ఇరాక్ ప్రజలపై సాగిన దుర్మార్గపు దాడిని సమర్థించే వారికి ఇవి ముడుపులుగా కన్పిస్తాయి.

ఇరాక్‌లో పునర్నిర్మాణ కాంట్రాక్టులను సంపాదించి అమెరికాకు చెందిన హాలిబర్టన్, బెచెల్ వంటి కంపెనీలు అతి స్వల్పకాలంలోనే అపారమైన లాభాలను సంపాదించాయి. ఇదొక పెద్ద కుంభకోణం. దానిపై విచారణ జరిపే ధైర్యం ఐరాసకు లేకపోయింది. ఇరాక్‌కు తమ మద్దతు ప్రకటించి, యుద్ధాన్ని, ఆంక్షలను వ్యతిరేకించే వారిపై బురద చల్లేందుకు అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు పూనుకున్నాయి. ఇరాక్‌లో బ్లెయిర్ ప్రభుత్వం నిర్వహించిన అత్యంత హేయమైన పాత్రను విమర్శించినందుకుగాను బ్రిటన్ పార్లమెంటు సభ్యుడైన జార్జ్ గెల్లోవెపై అవినీతి ఆరోపణలు చేశారు. సద్దాం హుస్సేన్ నుండి చమురు, డబ్బు అందుకున్నట్లుగా ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అయితే తత్సంబంధిత పత్రాలన్నీ ఫోర్జరీవని తేలటంతో ఈ ఆరోపణలను ప్రచురించిన డైలీ టెలిగ్రాఫ్ తదితర పత్రికలు ఆయనకు నష్టపరిహారాన్ని చెల్లించాల్సి వచ్చింది.

సమస్యలున్నాయి. సర్‌చార్జీలను, ఇతర రకాల చార్జీలను చెల్లిస్తున్న కంపెనీలకు తాము చెల్లిస్తున్న డబ్బు సద్దాం హుస్సేన్‌కు ముడుపుల రూపంలో వెళ్ళాయని తెలియకపోవచ్చు. ఇక రెండో విషయం అసలు దీనిని అక్రమ ఆదాయం అంటామా? అతి దుర్మార్గమైన ఆంక్షలు ఎదుర్కొనేందుకు, అక్రమ ముట్టడిని తట్టుకునేందుకు వచ్చిన ఈ చిన్న అవకాశాన్ని ఇరాక్ పాలకులు ఉపయోగించుకోవడం సహజమే కదా. అందుకే ఈ వ్యవహారాన్ని సహజంగా జరిగే అవినీతి, కుంభకోణాలతో పోల్చి చూడలేం.

ఈ మొత్తం వ్యవహారంలో అమ్మకందార్లుగా, కొనుగోలు దార్లుగా కాంట్రాక్టులు పొందినవారు, కాంట్రాక్టు లేకపోయినా తెర వెనుక నుంచి ప్రయోజనం పొందిన లబ్ధిదారులు ఇరాక్ ప్రభుత్వానికి ముడుపులు చెల్లించి లాభం పొందారని వోకర్ కమిటీ చెప్పిన మూడవ అక్రమం. ఇక్కడే భారతదేశ రాజకీయ, వ్యాపార, వాణిజ్య ప్రముఖుల ప్రస్తావన వస్తుంది. కాంగ్రెస్ పార్టీకి, ప్రస్తుతం విదేశాంగశాఖ మంత్రిగా ఉన్న ఆనాడు పార్టీ విదేశాంగ వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్న కె.నట్వర్ సింగ్ వేరువేరుగా మొత్తం 6.3 కోట్ల డాలర్ల విలువ కల చమురును కొనుగోలు చేసారు. ఇందుకై వీరు 7,48,540 డాలర్లను సర్ చార్జీలుగా చెల్లించారని వోకర్ నివేదిక ఆరోపణ. ఆహారంకై చమురు కార్యక్రమం క్రింద ఇరాక్ అమ్మిన చమురు ధర ప్రపంచ మార్కెట్‌లో ధరకన్నా తక్కువగా ఉంది. అందువల్ల దానిని కొనుగోలుచేసి చార్జీలను చెల్లించాక కూడా ఇంకా ఆ కాంట్రాక్టు తీసుకున్న కంపెనీలకు లాభమే. కాంగ్రెస్ పార్టీ, నట్వర్ సింగ్‌లు మనదేశానికి చెందిన ఆండలీబ్ సీగల్, హమ్‌దాన్ ఎక్స్‌పోర్ట్స్ అనే కంపెనీల ద్వారా ఆపరేట్ చేసారని ఆరోపణ. అయితే కాంగ్రెస్ పార్టీ, నట్వర్‌సింగ్‌లను వోకర్ కమిటీ నివేదిక కాంట్రాక్టేతర (నాన్ కాంట్రాక్టింగ్) లబ్ధిదారులుగా పేర్కొనడం తప్ప మరే ఇతర సాక్ష్యాధారాలు చూపలేదు. వోకర్ కమిటి నివేదిక చూపిన ఆధారం ప్రకారం ఆండలీబ్ సీగల్, హమ్‌దాన్ ఎక్స్‌పోర్ట్స్‌లు జోర్డాన్ నేషనల్ బ్యాంక్‌లో సర్ చార్జీలను చెల్లించారు. ఆండలీబ్ సీగల్ నట్వర్‌సింగ్ కుమారుడు జగత్‌సింగ్‌కు మిత్రుడు. అయితే నాకెంతో మంది మిత్రులుంటారు. వారి వ్యాపార లావాదేవీలు నాకెలా తెలుస్తాయని జగత్‌సింగ్ ప్రశ్నిస్తున్నారు. ఇరాక్ నుంచి చమురు కొనుగోళ్ళు వ్యవహారంలో రిలయెన్స్ కూడా లబ్ధిదారుగా వోకర్ నివేదిక పేర్కొంది. ఇక వోకర్ కమిటీ నివేదిక పేర్కొన్న రెండవ రకం అక్రమంలో కూడా భారతదేశానికి సంబంధం ఉంది. మనదేశానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన మొత్తం 130 కంపెనీలు ఇరాక్‌కు మానవతావాద అమ్మకాలలో పాల్గొన్నాయి. ఇందులో భాగంగా సద్దాం హుస్సేన్‌కు ముడుపులు చెల్లించారని ఈ కంపెనీలపై ఆరోపణ.

ఆహారంకై చమురు కార్యక్రమంలో భాగంగా ఇరాక్‌లోని ఆనాటి సద్దాం హుస్సేన్ ప్రభుత్వానికి మొత్తం 180 కోట్ల డాలర్ల అక్రమ ఆదాయం వచ్చిందని వోకర్ నివేదిక ఆరోపించింది. అయితే ఇలా ఇరాక్ పాలకులకు ముడుపులు చెల్లించారని ఆరోపించబడిన వందలాది కంపెనీలకు వివరణ కోరుతూ వోకర్ కమిటి లేఖలు రాసింది. కానీ, కాంగ్రెస్ పార్టీకి కానీ, నట్వర్ సింగ్‌కు కానీ వోకర్ కమిటీ ఎలాంటి నోటీసలను పంపించలేదు. ఏ విచారణ సంఘమైనా చూపాల్సిన ఈ కనీస మర్యాదను కూడా వోకర్ కమిటీ నివేదికను తయారు చేసేటప్పుడు చూపకపోవడం గమనార్హం. అయినా కాంగ్రెస్ పార్టీని, నట్వర్ సింగ్‌ను నాన్ కాంట్రాక్టింగ్ లబ్ధిదారులుగా వోకర్ కమిటి పేర్కొనడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. ●

డాక్టర్ కె. నాగేశ్వర్

మాఫియా ముష్కరుల ముట్టడిలో సినీపరిశ్రమ

అబూసలీం, మోనికా బేడీలను భారతదేశానికి తీసుకు రావడంతో మాఫియాకు బాలీవుడ్‌కు మధ్యనున్న సంబంధాలు మరోసారి చర్చలోకి వచ్చాయి. అయితే ఇది కొత్తేమీకాదు. సల్మాన్‌ఖాన్, ఐశ్వర్యరాయ్‌ని బెదిరించాడన్న ఆరోపణ, దావూద్ ఇబ్రహీం ఇచ్చిన విందుకు గోవింద హాజరయ్యాడన్న ఆరోపణలు ఇందుకు కేవలం తాజా ఉదాహరణలు మాత్రమే. ఇలా బాలీవుడ్‌కు, మాఫియాకు మధ్య సంబంధ బాంధవ్యాలు 'మూడు హత్యలు, ఆరు బెదిరింపులన్న' చందాన ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయి. అందుకే ఈ క్యాన్సర్‌కున్న మూలాలను వెతుకుదాం. వార్తల్లోకి వచ్చినప్పుడు భారీగా కవరేజిచ్చి ఆ తర్వాత మీడియా మరచిపోవడం కూడా పరిపాటయింది. బాలీవుడ్‌కు పట్టిన ఈ చీడ మన టాలీవుడ్‌కు పట్టదన్న గ్యారంటీ ఏమిటి? అందుకే బాలీవుడ్‌కు, మాఫియాకు మధ్యనున్న నెక్సస్‌ను అర్థం చేసుకొని నివారణ చర్యలను తీసుకోవడం అత్యవసరం.

స్టార్ కల్చర్ ఉన్మాద స్థాయికి పెరగడంతో హీరోల గొంతెమ్మ కోర్కెలకు నిర్మాతలు తలవంచాల్సి వచ్చింది. భారీ వ్యయంతో సినిమాలు తీస్తేనే భారీగా సక్సెస్ అవుతాయని ఎక్కువ మంది నిర్మాతలు నమ్మడం మొదలెట్టారు. దీనితో సినీ నిర్మాణ వ్యయానికి హద్దులు లేకుండా పోయాయి. పోనీ మార్కెటయినా సినీ నిర్మాతలకు సహకరించిందా అంటే అదీ లేదు. ఏ సినిమా ఎందుకు హిట్ అవుతుందో తెలియని పరిస్థితి. ఈ రకంగా సినీ పరిశ్రమ పెద్ద స్పెక్యులేటివ్ వ్యాపారంగా మారిపోయింది. హై రిస్క్ , హై ఇన్వెస్ట్‌మెంట్ ఉన్న వ్యాపారాలలో అక్రమాలకు అధిక అవకాశాలుంటాయి. నయానో భయానో లాభం పొందటానికి సినీరంగంలోని వారు మాఫియాను ఆశ్రయించడం మొదలయింది.

ఇతర పరిశ్రమలకు, సినీ పరిశ్రమకు స్పష్టమైన తేడా ఉంది. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సినీ పరిశ్రమకు సంస్థాగత రుణ సదుపాయం లభించడం కష్టం. కారణం, ఇతర పరిశ్రమలయితే భవనాలు, యంత్రాలు, లేదా మరే ఇతర ఆస్తులను తాకట్టు పెట్టి రుణం సంపాదించుకోవచ్చు. కానీ సినీ నిర్మాత దేనిని చూపించి రుణం తెచ్చుకోగలడు? తాను తీసిన సినిమా మాస్టర్ ప్రింట్‌ను చూపితే ఎవరూ రుణమివ్వరు. సినిమాయే నడవకపోతే ఇక ఈ మాస్టర్ ప్రింట్‌తో రుణమిచ్చినవాడేమి చేసుకొంటాడు. ఒకవైపు తాముచేసే సినిమాలకు ఫైనాన్స్ చేసేవాడే కరువై బాధపడ్తున్న పరిస్థితులలో పుండు మీద కారం చల్లినట్టుగా సినీ నిర్మాణానికయ్యే వ్యయం భారీగా పెరుగుతూ వచ్చింది. స్టార్ కల్చర్ ఉన్మాద స్థాయికి పెరగడంతో హీరోల గొంతెమ్మ కోర్కెలకు నిర్మాతలు తలవంచాల్సి వచ్చింది. భారీ వ్యయంతో సినిమాలు తీస్తేనే భారీగా సక్సెస్ అవుతాయని ఎక్కువ మంది నిర్మాతలు నమ్మడం మొదలెట్టారు. దీనితో సినీ నిర్మాణ వ్యయానికి హద్దులు లేకుండా పోయాయి. పోనీ మార్కెటయినా సినీ నిర్మాతలకు సహకరించిందా అంటే అదీ లేదు. ఏ సినిమా ఎందుకు హిట్ అవుతుందో తెలియని పరిస్థితి. ఈ రకంగా సినీ పరిశ్రమ పెద్ద స్పెక్యులేటివ్ వ్యాపారంగా మారిపోయింది. హై రిస్క్ , హై ఇన్వెస్ట్‌మెంట్ ఉన్న వ్యాపారాలలో అక్రమాలకు అధిక అవకాశాలుంటాయి. నయానో భయానో లాభం పొందటానికి సినీరంగంలోని వారు మాఫియాను ఆశ్రయించడం మొదలయింది. అనేక పద్ధతులలో ఇది జరిగింది. తమకు పోటీగా ఉన్న నిర్మాతలను బెదిరించడం, హత్యలు చేయించడం, తమకు కావలసిన నటీనటులు కాల్ షీట్స్ ఇవ్వకపోవడంతో మాఫియా సహాయంతో బెదిరించి దారికి తీసుకురావడం, తన సినిమా విడుదలయ్యాకనే పోటీ సినిమా విడుదలయ్యేలా మాఫియా సహాయంతో వ్యవహారం చేయడం మొదలగునవి. డబ్బు, గ్లామర్ ఉండడంతో మాఫియా కూడా సినీ పరిశ్రమతో చేతులు కలపటానికి ముందుకొచ్చింది.

బాలీవుడ్‌తో మాఫియా సంబంధాలు కేవలం బెదిరింపులు,

అధిక పెట్టుబడి, అధిక రిస్క్ ఉండడంతో సినీ రంగం నల్ల ధనంపై ఆధారపడడం మొదలయింది. నల్లధనం రెండు రకాలుగా ఉంటుంది. చట్టబద్ధ కార్యకలాపాలనుంచి వచ్చే నల్ల ధనం. అంటే చేసేది చట్ట బద్ధమయినప్పటికీ ఆదాయం మాత్రం లెక్కలోనికి రానిది. ఇక రెండవ రకం నల్ల ధనం చట్టవిరుద్ధమైన కార్యకలాపాల ద్వారా సంపాదించిన నల్ల ధనం. తొలుత మొదటి రకం నల్ల ధనంపై బాలీవుడ్ ఆధారపడినప్పటికీ కాలక్రమేణా సినీపరిశ్రమ రెండోరకం నల్లధనంపై కూడా ఆధారపడడం మొదలయింది. ఈ రెండవ రకం నల్లధనం సమకూర్చడంలో మాఫియాను మించినవారుండరు. మాఫియా కేంద్రం, బాలీవుడ్ కేంద్రం కూడా ముంబాయి అవడంతో మరీ కలసి వచ్చింది. ప్రపంచీకరణ, సరళీకరణ ఫలితంగా స్మగ్లింగ్ తగ్గి ఆదాయం తగ్గిన మాఫియా డాన్‌లకు బాలీవుడ్ కూడా ఆదాయ వనరుగా కనిపించింది. అందుకే సినిమాలలో డాన్‌లు హీరోలయ్యారు. మాఫియా పద్ధతులు హీరోయిజంగా మారాయి.

హత్యలకే పరిమితం కాలేదు. సినీ రంగంలో మాఫియా పెట్టుబడులు కూడా ప్రవేశించాయి. ఇందుకు కూడా ముందుగా చెప్పినట్లు సినీ పరిశ్రమలో చోటు చేసుకున్న స్పెక్యులేటివ్ ధోరణులే కారణం. అధిక పెట్టుబడి, అధిక రిస్క్ ఉండడంతో సినీ రంగం నల్ల ధనంపై ఆధారపడడం మొదలయింది. నల్లధనం రెండు రకాలుగా ఉంటుంది. చట్టబద్ధ కార్యకలాపాలనుంచి వచ్చే నల్ల ధనం. అంటే చేసేది చట్ట బద్ధమయినప్పటికీ ఆదాయం మాత్రం లెక్కలోనికి రానిది. ఇక రెండవ రకం నల్ల ధనం చట్టవిరుద్ధమైన కార్యకలాపాల ద్వారా సంపాదించిన నల్ల ధనం. తొలుత మొదటి రకం నల్ల ధనంపై బాలీవుడ్ ఆధారపడినప్పటికీ కాలక్రమేణా సినీపరిశ్రమ రెండోరకం నల్లధనంపై కూడా ఆధారపడడం మొదలయింది. ఈ రెండవ రకం నల్లధనం సమకూర్చడంలో మాఫియాను మించినవారుండరు. మాఫియా కేంద్రం, బాలీవుడ్ కేంద్రం కూడా ముంబాయి అవడంతో మరీ కలసి వచ్చింది. ప్రపంచీకరణ, సరళీకరణ ఫలితంగా స్మగ్లింగ్ తగ్గి ఆదాయం తగ్గిన మాఫియా డాన్‌లకు బాలీవుడ్ కూడా ఆదాయ వనరుగా కనిపించింది. అందుకే సినిమాలలో డాన్‌లు హీరోలయ్యారు. మాఫియా పద్ధతులు హీరోయిజంగా మారాయి.

తెలుగు సినీ పరిశ్రమలో కూడా భారీ బడ్జెట్ సినిమాలు పెరుగుతున్నాయి. రిస్క్ పెరుగుతోంది. స్పెక్యులేటివ్ ధోరణులు పెరుగుతున్నాయి. నిర్మాతల ఆత్మహత్యా ప్రయత్నాలు చూసాం. మాఫియా ప్రవేశానికి తెలుగు సినిమా కూడా సారవంతమైన నేలగా మారుతోంది అన్న భయాందోళనలు కలుగుతున్నాయి. మాఫియా అంటూ ప్రవేశిస్తే అది కాస్త సినిమాకు మాత్రమే పరిమితం కాదు. ముంబాయిలో మాఫియా కేవలం సినిమాలకు మాత్రమే పరిమితం కాలేదు. రాజకీయ రంగంలో సైతం మాఫియా బలాన్ని పుంజుకొంది. సృజనాత్మక కళయేకాకుండా కోట్లాది ప్రజలకు అత్యంత చౌకైన వినోద సాధనంలో పరమ కిరాతక మాఫియా ప్రవేశాన్ని అడ్డుకొనేందుకు చర్యలు అత్యవసరం. సినిమాను కూడా స్థిరమైన పరిశ్రమగా రూపొందించాలి.

•

కె. శ్రీలక్ష్మి

సార్క్‌కు ఇరవై ఏళ్ళు

డిసెంబర్ 8, 1985లో ఏడు దేశాలు కలసి దక్షిణాసియా ప్రాంతీయ సహకార కూటమిని ఏర్పాటు చేసాయి. అంటే సార్క్ ఏర్పడి ఇరవై ఏళ్ళు నిండాయి. కాగా ఇటీవల బంగ్లాదేశ్ రాజధానిలో జరిగిన 13వ వార్షిక సదస్సు. ఏడుసార్లు వివిధ కారణాల వల్ల సార్క్ సమావేశాలే జరగలేదంటేనే ఈ కూటమి ఏ మేరకు విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. సార్క్‌లోని ఏడు దేశాలు భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మాల్దావులు, భూటాన్. ప్రపంచంలోనే అత్యంత పేదరికం ఉన్న ప్రాంతమయినప్పటికీ ఈ ప్రాంతీయ కూటమి ఆశించిన ప్రగతిని సాధించలేకపోయింది. సార్క్‌లోని రెండు పెద్ద దేశాలయిన భారతదేశం, పాకిస్తాన్‌ల మధ్య నున్న ద్వైపాక్షిక విభేదాలు సార్క్ కూటమిని ముందుకు తీసుకెళ్ళ లేకపోయింది. ద్వైపాక్షిక వివాదాలను సార్క్ వేదికపై లేవనెత్తకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను తరచు సార్క్ వేదికపై ప్రస్తావన చేసేది. కానీ ఈసారి పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను ప్రస్తావించలేదు. భారత్, పాక్‌ల మధ్యనున్న ఉద్రిక్తతలు అనేక సందర్భాలలో సార్క్ శిఖరాగ్రసభలనే నిలిపివేసిన అనుభవమున్న నేపథ్యంలో ఈసారి పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను ప్రస్తావించకపోవడం గమనార్హం ఇందుకు ప్రధాన కారణం ఇరుదేశాల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న శాంతి ప్రక్రియ మన రెండు దేశాలకే కాదు మొత్తం దక్షిణాసియాకే మేలు చేస్తుందన్న వాస్తవాన్ని ఈసారి ఢాకా సదస్సు రుజువు చేసింది.

ఇరవై ఏళ్ళ క్రిందట ఏర్పడిన తర్వాత తొలిసారిగా కొత్త సభ్యురాలిని తీసుకొనేందుకు సార్క్ అంగీకరించింది. అఫ్ఘనిస్తాన్‌ను ఎనిమిదవ సభ్యురాలిగా తీసుకోనున్నారు. అంతేగాక పరిశీలక హోదాలో భాగస్వామ్యాన్ని అనుమతించాలని కూడా సార్క్ సూత్రప్రాయంగా అంగీకరించింది. చైనా, జపాన్‌లు పరిశీలక హోదాలో సార్క్‌లో భాగస్వామ్యాన్ని కోరుతున్న నేపథ్యంలో ఢాకా సదస్సు తీసుకున్న నిర్ణయం మంచి పరిణామం.

దక్షిణాసియా స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన చాలాకాలంగా నలుగుతున్నప్పటికీ కీలక ముందడుగును సాధించలేకపోయాం. ఈ కూటమిలోనే పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారతదేశం శ్రీలంకతో ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుందంటేనే దక్షిణాసియాలో స్వేచ్ఛా వాణిజ్య మండలం ప్రతిపాదన ముందుకు సాగడంలేదని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడిక కొత్తగా అఫ్ఘనిస్తాన్ సార్క్‌లో సభ్యురాలిగా ఏర్పడంవల్ల స్వేచ్ఛా వాణిజ్య మండలం ఏర్పాటు టైమ్ టేబుల్‌నే మార్చాల్సి రావచ్చు. అయితే అఫ్ఘనిస్తాన్‌లో ఈరోజు ప్రభుత్వం, రాజకీయాలు బలహీనంగా ఉండడం వల్ల ఆ దేశాన్ని సార్క్‌లో అంతర్భాగం చేసేందుకు ఇతర సభ్య దేశాలు ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరముంది. అఫ్ఘనిస్తాన్ సాంస్కృతికంగాను, ఆర్థికంగాను చూసినా దక్షిణాసియాలో అంతర్భాగమే. సార్క్‌లో చేరిన అఫ్ఘనిస్తాన్ దక్షిణాసియాకు, మధ్య ఆసియాకు మధ్య వారధి కానుంది. సార్క్‌లో చైనా, జపాన్‌లు పరిశీలకులుగా చేరితే, కూటమి బలోపేతమవుతుంది. ఈ ప్రాంతంలో పెట్టుబడులు, వాణిజ్య విస్తరించేందుకు ఈ మార్పు దోహదం చేస్తుంది. ఢాకాలో జరిగిన సార్క్ శిఖరాగ్ర సభ మరోసారి పేదరికం, టెర్రజాన్ని ఈ ప్రాంత ఎదుర్కొంటున్న రెండు ప్రధాన సమస్యలుగా పేర్కొంది. పేదరికాన్ని నిర్మూలించేందుకు వాణిజ్యాన్ని సార్క్ దేశాలు ఆయుధంగా ఉపయోగించుకోవాలి. దక్షిణాసియాలో ప్రాంతీయ వాణిజ్యానికి ఉన్న అడ్డంకులను తొలగించుకుంటే అన్ని దేశాలకు లాభం. అభివృద్ధి చెందిన దేశాలు తమలో తాము చేసుకునే వాణిజ్యంపై సగటున 5 శాతం మాత్రమే సుంకాలు విధించుకుంటుంటే దక్షిణాసియాలోని దేశాలు తమలో తాము చేసుకునే వాణిజ్యానికి సగటున 15 శాతం సుంకాలను విధించుకుంటున్నాయి.

ఈ సుంకాలను తగ్గించుకొని ప్రాంతీయ స్థాయి వాణిజ్యాన్ని పెంచుకుంటే అన్ని దేశాలకు లాభం. ఉదాహరణకు బంగ్లాదేశ్‌తో వాణిజ్య, రవాణా మార్గాలేర్పడితే మనదేశంలో వెనుకబడిన ఈశాన్య రాష్ట్రాలలోని ప్రజలకు గణనీయమైన మేలు జరుగుతుంది. అయితే స్వేచ్ఛా వాణిజ్య మండలం ఏర్పాటుకు బంగ్లాదేశ్ వెనుకాడుతూ వస్తోంది. ఇందుకు కారణం భారతదేశం, బంగ్లాదేశ్‌ల మధ్య వాణిజ్యంలో తీవ్ర అసమానతలున్నాయి. భారతదేశానికి బంగ్లాదేశ్ చేస్తున్న మొత్తం ఎగుమతుల విలువ కేవలం ***10*** *కోట్ల డాలర్లు మాత్రమే. కానీ, బంగ్లాదేశ్ మనదేశం నుంచి* ***200*** *కోట్ల డాలర్లదిగుమతులను చేసుకుంటోంది. స్వేచ్ఛా వాణిజ్యంవల్ల ఈ అసమానతలు పెరుగుతాయని బంగ్లాదేశ్ భయపడుతోంది. భారతదేశం ఈ విధమైన భయాలను నివారించాలి. దీనివల్ల మనదేశానికి కూడా లాభం. టాటా కంపెనీ బంగ్లాదేశ్‌లో* ***200*** *కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టాలని యోచిస్తోంది. స్టీల్‌ప్లాంట్లు, విద్యుత్ ప్లాంట్లు, ఎరువుల ఫ్యాక్టరీలను బంగ్లాదేశ్‌లో తెరచేందుకు టాటాలు యోచిస్తున్నాయి. ఇలా పరస్పరం లాభసాటిగా ఉండే రీతిలో సార్క్ దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సహకారం అభివృద్ధి కావాలి.*

●

డాక్టర్ కె.నాగేశ్వర్

అల్‌ఖైదాను పోషిస్తున్న ఇరాక్ సంక్షోభం

సద్దాం హుస్సేన్ నిరంకుశ పాలన నుంచి ఇరాకీలకు విముక్తి కలిగిస్తానంటూ అమెరికా యుద్ధం చేసింది. అసలు నియంతలను తొలగించడమే అమెరికా లక్ష్యమయితే సౌదీ అరేబియా, పాకిస్తాన్ లాంటి అమెరికా మిత్రదేశాలలో చాలా వాటిలో నియంతలు రాజ్యమేలుతున్నారు. ఇక అమెరికా చెప్పిన మరో కారణం ఇరాక్ తీవ్రవాదానికి నిలయంగా మారుతోంది. తీవ్రవాదాన్ని సద్దాం హుస్సేన్ ప్రోత్సహిస్తున్నాడు. ఆయనను తొలగిస్తే తీవ్రవాదం అంతమవుతుంది. వాస్తవానికి సద్దాం హుస్సేన్‌కు అల్ ఖైదా తీవ్రవాదానికి సంబంధముందని అమెరికా, బ్రిటన్‌లు యుద్ధానికి ముందు కానీ, యుద్ధం తర్వాత కానీ ఏ విధమైన ఆధారాలను చూపలేకపోయాయి. చివరకు యుద్ధానికి చెప్పిన ప్రధాన కారణమైన జనవిధ్వంసక మారణాయుధాల విషయంలో కూడా ఎలాంటి ఆధారాలను ఇప్పటికీ చూపలేకపోయాయి. కానీ, అమెరికా ఆక్రమణ తర్వాతనే ఇరాక్ అల్‌ఖైదాకు స్థావరమైందన డానికి మాత్రం స్పష్టమైన ఆధారాలు కనిపిస్తున్నాయి.

2001 సెప్టెంబర్‌లో అల్‌ఖైదా అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడులు జరిపింది. ఇందుకు ప్రతీకారంగా అమెరికా, బ్రిటన్‌లు అల్‌ఖైదాకు స్థావరంగా ఉన్న అఫ్ఘనిస్తాన్‌పై యుద్ధం చేసాయి. ఈ దాడిలో అల్‌ఖైదా బలగాలు 80 శాతం మేరకు నాశనమయ్యాయని అంచనా.

పదేళ్ళపాటు ఇరాక్‌పై క్రూరమైన ఆర్థిక ఆంక్షలను అమెరికా అమలు చేసింది. ఫలితంగా సుమారు పది లక్షల మంది ఇరాకీ ప్రజలు చనిపోయారని అంచనా. ఆ తర్వాత రెండోసారి యుద్ధంచేసి సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని కూల్చింది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ఇస్తామని చెప్పి అమెరికా ఇరాక్‌ను ఆక్రమించింది. అమెరికా ఆక్రమణకు వ్యతిరేకంగా ప్రతిఘటన తీవ్రమవుతోంది. ఈ ప్రతిఘటనను అణచివేసేందుకు పౌర లక్ష్యాలపై వైట్ ఫాస్పరస్‌లాంటి నిషేధిత ఆయుధాలను అమెరికా ప్రయోగించింది. ఈ విషయాన్ని ఇటీవల ఇటాలియన్ టెలివిజన్ ఛానెల్ ప్రసారం చేసింది. ఇరాక్‌లోని ఫాలూజా ప్రాంతంలో ప్రతిఘటనను అణచివేసే పేరిట అమెరికన్ బలగాలు ఇష్టం వచ్చినట్లు బాంబుల వర్షాన్ని కురిపించాయి. అబూగ్రాహిబ్ జైలులో ఇరాకీ ఖైదీల పట్ల అమెరికా సైనికులు అమానుషంగా ప్రవర్తించడం లాంటి పరిణామాలు ఇరాక్‌లో అల్‌ఖైదా బలాన్ని పెంచుకోవటానికి అనువైన పరిస్థితులను సృష్టించింది. అఫ్ఘనిస్తాన్‌పై అమెరికా జరిపిన యుద్ధంలో బాగా దెబ్బతిన్న అల్‌ఖైదా ఇరాక్ పరిణామాలతో కొత్త ఊపిరిని నింపుకుంది. మరోతరం జిహాదీలను తయారు చేసుకొనేందుకు అఫ్ఘనిస్తాన్ తర్వాత ఇప్పుడు ఇరాక్ శిక్షణా కేంద్రంగా మారిందని అమెరికన్, యూరోపియన్, అరబ్ ఇంటిలిజెన్స్ వర్గాలు సైతం అంగీకరిస్తున్నాయి. పాకిస్తాన్, యెమెన్, సౌదీఅరేబియాలలో ఉన్న దానికన్నా ఎక్కువ మంది అల్‌ఖైదా తిరుగుబాటుదార్లు ఈరోజు ఇరాక్‌లో ఉన్నారని అంచనా. అఫ్ఘనిస్తాన్‌పై యుద్ధం, ఆతర్వాత ఇరాక్‌పై రెండోసారి యుద్ధం, ఇరాన్, సైప్రస్‌పై కొనసాగుతున్న బెదిరింపులు ప్రపంచంలోని ముఖ్యంగా మధ్య ప్రాచ్య ప్రాంతంలోని ముస్లింలలో అమెరికా పట్ల తీవ్ర ద్వేషాన్ని పెంచింది. బలమైన మతభావాలు చివరికి యూరోపియన్ ముస్లింలలో కూడా వ్యక్తమవుతున్నాయి. ఇరాక్‌లో శిక్షణ పొందిన జిహాదీలను తమ తమ దేశాలకు పంపించి అక్కడ తీవ్రవాద కార్యకలాపాలను నిర్వహించేందుకు వినియోగించుకోవడంతోపాటు అరబ్ దేశాలలోని అమెరికా అనుకూల ప్రభుత్వాలను కూలదోయడం కూడా అల్‌ఖైదా కుట్రగా కనిపిస్తోంది.

ఇరాక్‌లోని అల్‌ఖైదా ఆపరేషన్స్‌కు అల్ జర్ఖావి నాయకత్వం వహిస్తున్నాడు. అమెరికా అంచనా ప్రకారమే ఇరాక్‌లో వేయి మంది అల్‌ఖైదా తిరుగుబాటుదార్లున్నారు. అయితే ఇతర అంచనాల ప్రకారం ఇరాక్‌లో ఐదువేల అల్‌ఖైదా జిహాదీలు,

పదేళ్ళపాటు ఇరాక్‌పై క్రూరమైన ఆర్థిక ఆంక్షలను అమెరికా అమలు చేసింది. ఫలితంగా సుమారు పది లక్షల మంది ఇరాకీ ప్రజలు చనిపోయారని అంచనా. ఆ తర్వాత రెండోసారి యుద్ధంచేసి సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని కూల్చింది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ఇస్తామని చెప్పి అమెరికా ఇరాక్‌ను ఆక్రమించింది. అమెరికా ఆక్రమణకు వ్యతిరేకంగా ప్రతిఘటన తీవ్రమవుతోంది. ఈ ప్రతిఘటనను అణచివేసేందుకు పౌర లక్ష్యాలపై వైట్ ఫాస్పరస్‌లాంటి నిషేధిత ఆయుధాలను అమెరికా ప్రయోగించింది. ఈ విషయాన్ని ఇటీవల ఇటాలియన్ టెలివిజన్ ఛానెల్ ప్రసారం చేసింది. ఇరాక్‌లోని ఫాలూజా ప్రాంతంలో ప్రతిఘటనను అణచివేసే పేరిట అమెరికన్ బలగాలు ఇష్టం వచ్చినట్లు బాంబుల వర్షాన్ని కురిపించాయి. అబూగ్రాహిబ్ జైలులో ఇరాకీ ఖైదీల పట్ల అమెరికా సైనికులు అమానుషంగా ప్రవర్తించడం లాంటి పరిణామాలు ఇరాక్‌లో అల్‌ఖైదా బలాన్ని పెంచుకోవటానికి అనువైన పరిస్థితులను సృష్టించింది.

మరో ఇరవై వేల స్థానిక మద్దతుదార్లు ఉన్నారు. అల్‌ఖైదా జిహాదీలు ఇరాక్‌లో ఉన్న పరిస్థితులను ఉపయోగించుకుంటుంటే, ఇరాక్‌లో అమెరికాకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటనలలో మాత్రం 90 శాతం స్థానికులే అని అంచనా.

అమెరికా దర్శకత్వంలో రచించబడిన నూతన రాజ్యాంగం ఇరాక్‌లో షియా, సున్నీల మధ్య ఆరని చిచ్చును రగిల్చింది. ఇరాక్‌లోని చమురు నిక్షేపాలు ప్రధానంగా షియాలు, కుర్దుల ప్రాబల్యమున్న ప్రాంతాలలో ఉన్నాయి. నూతన రాజ్యాంగం షియా, కుర్ద్ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తిని ప్రసాదించింది. దీనిని ఫెడరలిజంగా అమెరికా వర్ణించుకుంటోంది. కానీ ఇది తమకు చమురు సంపదలో వాటా లేకుండా చేసే కుట్రగా సున్నీలు భావిస్తున్నారు. ఇరాక్‌లో అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటనకు ప్రధానంగా సున్నీలే నాయకత్వం వహిస్తున్నారు. అందుకే తమకు వ్యతిరేకంగా రాజ్యాంగం పేరిట కుట్ర జరుగుతోందని సున్నీలు భావిస్తున్నారు. ఈ పరిణామాలు షియాలకు, సున్నీలకు మధ్య వైషమ్యాలను మరింతగా పెంచుతున్నాయి. ఇరుపక్షాలకు స్వంత సైన్యాలు ఉండడంవల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంది. ఉదాహరణకు సున్నీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుప్రీం కౌన్సిల్ ఫర్ ఇస్లామిక్ రెవెల్యూషన్ ఇన్ ఇరాక్‌కు ప్రైవేట్ సైన్యం ఉంది. అలాగే షియాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్తదా అల్ సదర్ అనే మతనాయకుడి నేతృత్వంలో ఉన్న ప్రైవేట్ సైన్యం ఇప్పటికే అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా రెండుసార్లు తిరగబడింది. ఇలా అమెరికాకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటనలో ప్రధానంగా సున్నీలే ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో షియా గ్రూపులు కూడా ప్రతిఘటిస్తున్నాయి.

మరోవైపు అమెరికా కొన్ని సాయుధ ముఠాలను లోబరచుకుంది. ఉదాహరణకు, ఇరాకీ ఫ్రీడమ్‌గార్డ్ అనే సాయుధ ముఠాను అమెరికా బలగాలు దగ్గరికి తీసాయి. దేశంలోని దక్షిణ ప్రాంతంలో అనేక మంది షియాలను ఈ సంస్థ తన బలగాలలోకి రిక్రూట్ చేసుకుంది. అమెరికా ఈ ఇరాకీ ఫ్రీడమ్ గార్డ్ బలగాలను అన్బర్ రాష్ట్రంలో సున్నీలకు వ్యతిరేకంగా మోహరించింది. అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా ప్రతిఘటన బలంగా ఉన్న రాష్ట్రం ఇది. ఇక దేశంలోని ఉత్తర ప్రాంతంలో కుర్దులతో కూడిన మెర్జా అనే సంస్థను చేరదీసింది. గత ఏడాది సున్నీలకు బలమున్న ఫాలూజాపై అమెరికా బలగాలు దాడి చేసినప్పుడు వారికి మద్దతుగా మెర్జా బలగాలు పోరాడాయి. ఇది సున్నీలకు, కుర్దులకు మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసాయి.

ఇరాక్‌లో అమెరికా సున్నీలకు వ్యతిరేకంగా షియాలను దగ్గర తీస్తోంది మరోవైపు షియాల ప్రాబల్యమున్న ఇరాన్‌పై కత్తులు దూస్తోంది. ఈ వ్యూహం ఎప్పుడో ఒకసారి బెడిసికొట్టి తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. సౌదీ అరేబియా, ఈజిప్ట్, జోర్డాన్‌లలో సున్నీలదే ప్రాబల్యం. ఇరాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా సున్నీల అణచివేత ఈ దేశాలలో ప్రతికూల పరిణామాలకు దారితీయవచ్చు.

ఇరాక్‌లోని షియా వర్గాలతో ఇరాన్ దోస్తీ చేస్తోందని సున్నీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ఆందోళనకు బలాన్ని చేకూర్చే పరిణామాలు జరుగుతున్నాయి. ఇరాక్‌లోని చమురు క్షేత్రాలకు సమీపంలో ఉన్న బాస్రా పట్టణం షియా గ్రూపుల ఆధీనంలో ఉంది. బాస్రా పట్టణం నుంచి తమ దేశంలోని చమురు నగరమైన అబదాకు పైప్‌లైన్‌ను నిర్మించనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అలాగే బాస్రా నుంచి కొర్రం సహర్‌కు రైల్వే లైను ఏర్పాటుచేసే ఆలోచనలో ఇరాన్ ఉంది. అబదాకు పది కిలోమీటర్ల దూరంలో కొర్రం సహర్ ఉంది. ఇరాక్ వాణిజ్యంకై తమ రేవులను వాడుకోవచ్చని ఇరాన్‌లో కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ప్రకటించారు. ఇరాక్‌లో, ఇరాన్ ప్రాబల్యం పెరుగుతోందన్న భయం సున్నీలు ప్రధానంగా ఉన్న సౌదీ అరేబియా లాంటి దేశాలలో వ్యక్తమవుతోంది. ఇరాక్ పరిణామాలు సౌదీఅరేబియా, ఇరాన్‌ల మధ్య సంబంధాలను కూడా దెబ్బతీస్తోంది. అమెరికా విధానం ఇరాక్‌లో వివిధ తెగల మధ్య వైషమ్యాలను పెంచింది. ఇరాక్‌ను ఇరాన్‌కు అప్పజెప్పే దిశగా అమెరికా విధానం దోహదం చేస్తోందని సౌదీఅరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ సౌదీ అల్ ఫజల్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో షియాల ప్రాబల్యం పెరుగుతోందని జోర్డాన్ రాజు అబ్దుల్లా బహిరంగంగానే ప్రకటించడం గమనార్హం. సౌదీ అరేబియా, జోర్డాన్‌లు అమెరికాకు మిత్రదేశాలన్నది మరువరాదు. సౌదీ అరేబియాలోని చమురు నిల్వలు కల తూర్పు రాష్ట్రాలలో షియా ప్రాబల్యం ఎక్కువ. ఇరాక్‌లో షియా, సున్నీల మధ్య వైషమ్యాలు సౌదీ అరేబియాలో సైతం కలకలం రేపనుంది. ఇక బెహరిన్‌లో మెజారిటీ ప్రజలు షియాలు. కానీ, రాజు మాత్రం సున్నీ తెగకు చెందినవారు. ఇరాక్‌లో షియా, సున్నీల మధ్య గొడవలు బెహరిన్‌లో కూడా అనిశ్చిత పరిస్థితులను సృష్టించవచ్చు. ఈ విధంగా తమ స్వప్రయోజనాల కోసం ఇరాక్‌లో అమెరికా సృష్టించిన కార్చిచ్చు మొత్తం పశ్చిమాసియానే అంటుకోవచ్చు. చివరకు ఇది అమెరికా ఆశించిన ప్రయోజనాలను కూడా ఇవ్వకపోవచ్చు. ***అల్‌ఖైదా లాంటి తీవ్రవాదం పెరిగి అమెరికాకే కాదు, మొత్తం ప్రపంచానికే ప్రమాదంగా మారవచ్చు. ఒసామా బిన్ లాడెన్ ఉదంతం ఇక్కడ గమనార్హం. అఫ్ఘనిస్తాన్‌లో ఆనాటి సోవియట్ అనుకూల ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికా సృష్టించిన భస్మాసురుడే బిన్‌లాడెన్. చివరకు అమెరికా తలపైనే చేయి పెట్టాడు. మళ్ళీ తీవ్రవాదాన్ని చూపి అమెరికా ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని పెంచుకుంటుంది. ఈ విధంగా అమెరికా వ్యూహం ప్రపంచానికి రెండు రకాల ప్రమాదాలను తేనుంది. పెరిగిన అమెరికా ఆధిపత్యం, పెరిగిన తీవ్రవాదం. ఈ రెండు పరస్పరం పోషించుకుంటూనే ఉంటాయి. పరస్పరం పోరాడుతున్నట్లు ప్రపంచాన్ని నమ్మిస్తారు.*** ●

రిటైల్ వ్యాపారంలో విదేశీ పెట్టుబడులు హోల్‌సేల్ సమస్యలు

కేంద్రంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ ప్రభుత్వం రిటైల్ మార్కెటింగ్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తోంది. కేవలం వామపక్షాల వ్యతిరేకత మూలంగానే కేంద్రం ఈ ఆలోచనకు ఆచరణ రూపాన్ని ఇవ్వలేకపోయింది. గతంలో నేషనల్ డెమాక్రటిక్ అలయెన్స్ ప్రభుత్వం కూడా ఇదే ఆలోచన చేసింది. భారతదేశంలో చిల్లర వ్యాపారంలోకి (రిటైల్ ట్రేడ్) ప్రవేశించేందుకు అనుమ తించాలంటూ ఈ రంగంలో బహుళ జాతి కంపెనీ అయిన వాల్‌మార్ట్ మన ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది.

చిల్లర వ్యాపారమంటే ఏదో చిల్లర వ్యవహారమనుకోకండి. పేరుకు రిటైల్ అయినప్పటికీ ఇందులో భారీగానే వ్యాపారం జరుగుతోంది. భారీగానే ఆదాయ అవకాశాలున్నాయి. భారతదేశ జాతీయాదాయంలో (స్థూల దేశీయోత్పత్తి - జిడిపి) 11 శాతం మేరకు రిటైల్ వ్యాపారం నుంచి వస్తోంది. ఇందులో సమారు నాలుగు కోట్ల మంది పనిచేస్తున్నారని అంచనా. ఇక దేశంలోని మొత్తం రిటైల్ వ్యాపారంలో 96 శాతం అసంఘటిత రంగమే. ఉదాహరణకు పేవ్‌మెంట్‌పై వ్యాపారం చేసుకొనేవారు, చిన్న చిన్న దుకాణదారులు. మనదేశంలో కల్పించబడ్తున్న ఉపాధిలో కేవలం 8 శాతం మాత్రమే సంఘటిత రంగంలో ఉంది. అందుకే దేశంలోని అత్యధిక మంది శ్రామికులు జీవనోపాధికై అనియత, అసంఘటిత రంగాలపైనే ఆధారపడ్తున్నారు. ఇలాంటి వారికి అతి సులభమైన రంగం రిటైల్ వ్యాపారం. ఇలాంటి వ్యాపారాలకు పెద్దగా పెట్టుబడి అవసరంలేదు, మౌలిక సదుపాయాల అవసరం కూడా అంతగా ఉండదు.

కొద్దికాలంగా ముఖ్యంగా గత దశాబ్దకాలంలో రిటైల్ వ్యాపారంలో సంఘటిత రంగం వాటా పెరుగుతూ వస్తోంది. మొత్తం రిటైల్ వ్యాపార పెరుగుదల రేటుకన్నా సంఘటిత రంగంలోని రిటైల్ వ్యాపార పెరుగుదల రేటు అధికంగా ఉంది. దీనితో చిన్న చిన్న వ్యాపారస్తులు దెబ్బతింటున్నారు. జీవనోపాధిని కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో రిటైల్ వ్యాపారంలోకి విదేశీ పెట్టుబడులు, బహుళ జాతి సంస్థలు ప్రవేశిస్తే చిల్లర వ్యాపారుల బ్రతుకులు చిరునామా లేకుండా పోతాయన్నదే ప్రధాన ఆందోళన. ఇప్పటికే నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న మనదేశంలో ఈ పరిణామాలు నిరుద్యోగ సమస్యను మరింత పెంచనుంది. వేల కోట్ల వ్యాపారం చేసే వాల్ మార్ట్ లాంటి కంపెనీలతో వీధి చివర దుకాణదారుడు ఎలా పోటీ పడగలడు? మనదేశంలో పారిశ్రామిక ఉత్పత్తిరంగం చాలాకాలంపాటు మందకొడిగా సాగింది. 1980లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయేతర సంస్థల్లో 39 శాతం ఉత్పత్తి సంస్థలుగా ఉండేవి (మ్యానుఫ్యాక్చరింగ్) కానీ, 1998 నాటికీ వ్యవసాయేతర సంస్థల్లో మ్యానుఫ్యాక్చరింగ్ వాటా 25 శాతానికి పడిపోయింది.

వ్యవసాయ రంగంపైనే ఇప్పటికీ ఎక్కువ మంది ఆధారపడ్తున్నారు. పారిశ్రామికోత్పత్తి రంగం కూడా స్తబ్దతలో ఉండడంవల్ల చాలా మంది ఏదో ఒక చిల్లర వ్యాపారం చేసుకొని జీవనాన్ని సాగిస్తున్నారు. అందుకే రిటైల్ వ్యాపారం పెరుగుతూ వస్తోంది. ఒక అంచనా ప్రకారం మన దేశంలో కోటి ఇరవై లక్షల చిన్న చిన్న దుకాణాలు, వ్యాపార సంస్థలున్నాయి. కొన్ని అంచనాల ప్రకారమైతే ఏటా పదకొండు లక్షల కోట్ల రూపాయల వ్యాపారం ఈ రిటైల్ రంగంలో జరుగుతోందని అంచనా. మనదేశంలో గత కొద్దికాలంగా అభివృద్ధి ప్రధానంగా సర్వీసుల రంగంలో కనిపిస్తోంది. కానీ, ఈ రంగం ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలోని విద్యాధికులకు మాత్రమే ఉపాధిని చూపిస్తుంది. కానీ, మన రాష్ట్రంలోనే చూస్తే గ్రామీణ శ్రామికులలో 96 శాతం నిరక్షరాస్యులు లేదా కేవలం ఐదవ తరగతి వరకు మాత్రమే చదువుకున్న వారు. ఇలాంటి వారంతా జీవనోపాధికై చిల్లర వ్యాపారాల పైనే ఆధారపడాల్సి వస్తోంది. తామే ఉత్పత్తి చేసుకొని అమ్ముకోవడమో లేదా చిన్న వ్యాపారం చేసుకోవడమో చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే మనం రిటైల్ వ్యాపార రంగంలో విదేశీ పెట్టుబడుల ప్రభావాన్ని విశ్లేషించుకోవాలి. మీరే గమనించండి ఎక్కడైనా ఒక పరిశ్రమ మూతబడితే అందులో పనిచేసేవారు జీవనోపాధికై చిల్లర వ్యాపారాలపై ఆధారపడ్తుంటారు. ఇప్పుడు విదేశీ పెట్టుబడుల ప్రవేశంతో ఈ చిల్లర వ్యాపారాల మనుగడే ప్రశ్నార్థకమైతే ఇక ప్రత్యామ్నాయ

ఉపాధి ఎక్కడ. రిటైల్ వ్యాపారంలో విదేశీ పెట్టుబడులను అనుమతించాలని కోరుతున్నవారు ఈ ప్రశ్నలకు ఇస్తున్న సమాధానాలను చూద్దాం.

విదేశీ పెట్టుబడుల రాకతో రిటైల్ మార్కెటింగ్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది. ఫలితంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇప్పటికే రిటైల్ వ్యాపార రంగం మనదేశంలో ఏటా 8.3 శాతం అభివృద్ధి రేటును సాధిస్తోంది. సూపర్ మార్కెట్లు, షాపింగ్ మాల్స్ రంగమైతే 25 నుంచి 29 శాతం మేరకు అభివృద్ధి సాధిస్తోంది. ఇక ఈ రంగంలోకి బహుళ జాతి సంస్థలు ప్రవేశిస్తే వృద్ధిరేటు మరింత ఎక్కువగా ఉంటుంది. ఉపాధి అవకాశాలు తగ్గడం కాదు పెరుగుతాయి. అందులోను మరింత నాణ్యత కల ఉపాధి పెరుగుతుంది.

ఈ వాదనలోని వాస్తవాలను అర్థం చేసుకొనేందుకు కొన్ని విశ్లేషణలను చూద్దాం. మెకన్సీ అనే ప్రసిద్ధ కన్సల్టెన్సీ సంస్థ జరిపిన అధ్యయనం ప్రకారం 2000 నుంచి 2010 మధ్య కాలంలో రిటైల్ వ్యాపార రంగంలో అదనంగా 71 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఇందులో 8 లక్షల ఉద్యోగాలు ఆధునిక రిటైల్ వ్యాపారం అంటే సూపర్ మార్కెట్ లాంటి వాటిలో లభిస్తాయి. అయితే ఈ దశాబ్ద కాలంలో దేశ ఆర్థికాభివృద్ధిరేటు ఏటా పది శాతం ఉంటుందని అంచనా వేసి రిటైల్ వ్యాపార రంగంలో ఉపాధిని అంచనా వేసారు. అభివృద్ధి రేటును బట్టి వస్తు వినిమయం ఉంటుంది. దానిని బట్టి వ్యాపారమైనా, రిటైల్ వ్యాపారమైనా ఉంటుంది. కానీ వాస్తవానికి వృద్ధిరేటు సగటున కేవలం ఆరుశాతం మాత్రమే ఉంది. అంటే అంచనా వేసిన దానికన్నా రిటైల్ వ్యాపార రంగంలో ఉపాధి అవకాశాలు తక్కువగా మాత్రమే పెరుగుతాయి. దీనికితోడు బహుళ జాతి సంస్థలు వస్తే ఉపాధి తక్కువగా ఏర్పడుతుంది. ఇది అర్థమయ్యేందుకు ఈ క్రింది వివరాలను చూద్దాం.

మన దేశంలో రిటైల్ వ్యాపార రంగం మొత్తం టర్నోవర్, 3,12,180 కోట్లు, 2004-2005 సంవత్సరానికి గాను భారతదేశ స్థూల జాతీయోత్పత్తి లో ఇది 11 శాతం. మనదేశంలో ఈ రంగంలో మొత్తం నాలుగు కోట్ల మంది పనిచేస్తున్నారు. అంటే ప్రతి 78045 రూపాయల టర్నోవర్‌కుగాను ఒక ఉద్యోగం దొరుకుతుంది. బహుళ జాతి సంస్థల విషయంలో ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి ఉంది. రిటైల్ రంగంలో ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన బహుళ జాతి సంస్థ వాల్‌మార్ట్ ఇంటర్నేషనల్.

చిల్లర వ్యాపారమంటే ఏదో చిల్లర వ్యవహారమనుకోకండి. పేరుకు రిటైల్ అయినప్పటికీ ఇందులో భారీగానే వ్యాపారం జరుగుతోంది. భారీగానే ఆదాయ అవకాశాలున్నాయి. భారతదేశ జాతీయాదాయంలో (స్థూల దేశీయోత్పత్తి - జిడిపి) 11 శాతం మేరకు రిటైల్ వ్యాపారం నుంచి వస్తోంది. ఇందులో సమారు నాలుగు కోట్ల మంది పనిచేస్తున్నారని అంచనా.

2005 సంవత్సరానికిగాను వాల్ మార్ట్ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక ప్రకారం ఈ సంస్థ మొత్తం అమ్మకాల విలువ 56277 మిలియన్ డాలర్లు. ప్రస్తుత ఎక్స్ఛేంజ్ రేటు ప్రకారం ఇది 244804.95 కోట్ల రూపాయలు. వాల్ మార్ట్ వెబ్‌సైట్ ప్రకారం ఈ సంస్థలో పనిచేసే వారి మొత్తం సంఖ్య మూడు లక్షల ముప్పై వేలు మాత్రమే. అంటే గణాంకాల ప్రకారం వాల్‌మార్ట్‌లో ప్రతి 7418332 కోట్ల రూపాయలకుగాను ఒక ఉద్యోగం దొరుకుతుంది. అంటే వాల్ మార్ట్ ఇంటర్నేషనల్‌తో పోలిస్తే మనదేశంలో రిటైల్ రంగంలో సగటు టర్నోవర్‌కుగాను లభించే ఉపాధి అవకాశాలు సుమారు 95 రెట్లు ఎక్కువ. అందుకే బహుళ జాతి సంస్థల ప్రవేశంవల్ల అమ్మకాలు గణనీయంగా పెరగవచ్చు. కానీ, ఉపాధి పెరగదు. తగ్గవచ్చు కూడా. అయితే ఇక్కడ మరో వాదన కూడా ఉంది. భారతదేశంలో రిటైల్ మార్కెట్‌లో అమ్మకాల గురించి అంచనాలలో చాలా తేడాలున్నాయి. ఆపరేషన్స్ రీసెర్చ్ గ్రూప్ అంచనా ప్రకారం మనదేశంలో రిటైల్ వ్యాపార రంగంలో నాలుగు కోట్ల మంది పనిచేస్తున్నారు. మరికొంత మంది అధ్యయనాల ప్రకారం ఈ రంగంలో మొత్తం 11 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారు. రిటైల్ వ్యాపార మొత్తం విలువ జాతీయాదాయంలో 11 శాతం అనుకున్నప్పటికీ, ఈ రంగంలో మొత్తం 11 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని అంచనా వేసినా కూడా వాల్ మార్ట్‌తో పోలిస్తే భారతీయ రిటైల్ వ్యాపార రంగం సగటు టర్నోవర్‌కు కల్పించే ఉపాధి అవకాశాలు కనీసం 25 రెట్లు ఎక్కువ.

ఇదంతా అంచనాలే. వాస్తవంలో ఇలా జరుగుతాయా అన్న ధర్మ సందేహం కొంతమందికి కలగవచ్చు. ఇందుకు ప్రపంచ దేశాల ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల అనుభవాలే చూద్దాం. థాయ్‌లాండ్ దేశంలో విదేశీ పెట్టుబడుల ప్రవేశం తర్వాత మొత్తం రిటైల్ వ్యాపారంలో సూపర్ మార్కెట్లలాంటి సంఘటిత వ్యాపార సంస్థల వాటా 40 శాతానికి పెరిగింది. కేవలం కొన్ని సంవత్సరాలలోనే పెద్ద వ్యాపార సంస్థల వాటా మొత్తం చిల్లర వ్యాపారంలో పెరగడంతో చిన్న చిన్న దుకాణాలు చాలా మేరకు మూతబడ్డాయి.

2003లో ఎ.సి.నీల్‌సన్ అనే సంస్థ ఆసియా ఖండంలో రిటైల్ వ్యాపార స్థితిగతులపై అధ్యయనం చేసింది. ఈ అధ్యయనం ప్రకారం చైనా, దక్షిణ కొరియా, మలేషియా, సింగపూర్, థాయ్‌లాండ్, తైవాన్‌లలో బహుళజాతి మార్కెటింగ్ కంపెనీలను అనుమతించారు. ఈ అన్ని దేశాల అనుభవాలు చూసినా

ఒక్క విషయం స్పష్టంగా అర్థమవుతుంది. భారీ సూపర్ మార్కెట్లు పెరిగిన కొద్దీ చిన్న చిన్న దుకాణదారులు చిరునామా లేకుండాపోయారు. 2004 సంవత్సరం నుంచే చైనాలో రిటైల్ మార్కెటింగ్ రంగంలో విదేశీ పెట్టుబడులకు భారీగా తలుపులు తెరిచారు. రిటైల్ రంగంలో పెరుగుతున్న పోటీ చైనాలో చిన్న వ్యాపార సంస్థల ఉనికికే ప్రమాదంగా మారుతోందని ఆసియా అభివృద్ధి నివేదిక బ్యాంక్ కూడా హెచ్చరించింది.

అమెరికాలాంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా రిటైల్ వ్యాపార రంగంలో బహుళ జాతి కంపెనీల ప్రాబల్యం పెరగడం వల్ల అధిక ఆదాయ, మధ్యతరగతి వారికి అద్భుతమైన వస్తు ప్రపంచం అందుబాటులోకి రావచ్చు. కానీ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనేవారు దెబ్బతిని కుటుంబ పేదరికం పెరిగింది. 2004 అగస్టులో అమెరికన్ అగ్రికల్చరల్ అసోసియేషన్ వార్షిక సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రంలో (వాల్ మార్ట్ మరియు గ్రామీణ పేదరికం) స్టీఫెన్ గోట్జ్ మరియు హేమాస్వామినాథన్‌లు అమెరికాలో అనుభవాలనే పేర్కొన్నారు. వాల్ మార్ట్ రాకతో స్థానిక ఉత్పత్తిదారులు, వ్యాపారులు దెబ్బతిన్నారు. 1990లో అమెరికాలో ఆర్థిక ప్రగతిని చూసాం. అయినా వాల్ మార్ట్ బలంగా ఉన్న లేదా వ్యాప్తి చెందిన ప్రాంతాలలో పేదరికం పెరిగింది. అమెరికాలో సైతం 1987 నాటికే వాల్ మార్ట్ కేంద్రాలు అధికంగా ఉన్న ప్రాంతాలు లేదా 1998 నాటికి వాల్‌మార్ట్ కేంద్రాలు అధికమయిన ప్రాంతాలలో పేదరికం పెరిగింది లేదా పేదరికం తరుగుదల తక్కువగా ఉంది. వాల్ మార్ట్ వ్యాప్తి వల్ల చిన్న చిన్న దుకాణాలు మూతబడ్డాయి. అమెరికాలో సైతం ఈ ధోరణి నిరుద్యోగాన్ని పెంచింది. ఈ విషయం అమెరికాలోని మిస్సోరి విశ్వవిద్యాలయంలో జరిగిన అధ్యయనంలో (కార్మికులపై వాల్‌మార్ట్ వ్యాప్తి ప్రభావం: ఉపాధి అవకాశాలను పెంచుతోందా లేదా దెబ్బతీస్తోందా) తేలింది. అమెరికాలోని కార్మికులకు సంబంధించిన గణాంకాలను చూసే శాఖకు చెందిన ఉత్పాదకత, మరియు సాంకేతిక అంశాల బ్యూరో రూపొందించిన నివేదిక కూడా ఇదే విషయాన్ని తెలియజేస్తోంది. (1987 నుంచి 1999 మధ్య కాలంలో కార్మికుల ఉత్పాదకత) వినియోగదార్లు కిరాణా దుకాణాలకన్నా సూపర్‌మార్కెట్లకు, హైపర్ మార్కెట్లకు ఎక్కువగా వెళ్తున్నారు. 1988లో వినియోగదార్లు ఆహార దినుసులలో 42.8 శాతం కిరాణా దుకాణాలనుంచి కొనుగోలు చేసేవారు. ఇది కాస్తా 1998 నాటికి 13.4 శాతానికి తగ్గింది. ఫలితంగా ఈ దశాబ్ద కాలంలో కిరాణా దుకాణాల మొత్తం సంఖ్య 8 శాతం తగ్గింది. 1987లో మొత్తం 137584 కిరాణా దుకాణాలుండగా వీటి సంఖ్య 1997 నాటికి 126546కి తగ్గింది. చిన్న చిన్న బట్టల దుకాణాలు బాగా దెబ్బతిన్నాయి.

మనదేశంలో విదేశీ పెట్టుబడులను అనుమతించక పోయినప్పటికి ఇప్పటికే సూపర్ మార్కెట్లు, హైపర్ మార్కెట్లు, పెద్ద పెద్ద దుకాణాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మనదేశంలో ఇప్పటికే 450 భారీ షాపింగ్ మాల్స్ ఉన్నాయి లేదా నిర్మాణమవుతున్నాయని అంచనా. ఇందుకు ప్రధాన కారణం ధనిక, ఉన్నత మధ్యతరగతి వర్గాలలో ఆదాయాలు ఇటీవల కాలంలో గణనీయంగా పెరగడమే. ఇలా విలాస వస్తు వినిమయంపైనే ఆధారపడే అభివృద్ధి ఉపాధి రహిత అభివృద్ధిగా ఉంటుంది. షాపింగ్ మాల్స్ పెట్టేందుకు మనదేశంలోని వ్యాపార సంస్థలు వద్ద పెట్టుబడి ఉంది. అలాంటప్పుడు విదేశీ పెట్టుబడుల అవసరమేమి. బహుళ జాతి కంపెనీల ప్రవేశం వల్ల చిన్న చిన్న దుకాణాలే దెబ్బతింటాయనుకుంటే పొరపాటు. ఇప్పటికే ఉన్న దేశీయ షాపింగ్ మాల్స్ కూడా పోటీని తట్టుకోలేవు. కొత్తవారు పెట్టలేరు. ఫలితంగా దేశీయ వ్యాపార, వాణిజ్య నైపుణ్యం కూడా దెబ్బతింటుంది.

అయితే రిటైల్ వ్యాపారంలో విదేశీ పెట్టుబడుల ప్రవేశంవల్ల లాభాలేమి లేవా? వినియోగదార్లకు నాణ్యత గ్యారంటీ ఉన్న వస్తువులు సరసమైన ధరలకు లభిస్తాయి. మెరుగైన సరఫరా వ్యవస్థ, అనేక ఆకర్షణలు వినియోగదార్లకు లభిస్తాయి. ఇలాంటి షాపింగ్ మాల్స్‌లో అమ్మకాలు చాలా ఎక్కువగా ఉంటాయి గనుక అతి తక్కువ లాభం మార్జిన్‌కు అమ్మగలరు. దీనితో వినియోగదారునికి తక్కువ ధరకే లభిస్తాయి. బహుళ జాతి కంపెనీలు ఒక్క మనదేశంలోనే అమ్మవు. ప్రపంచంలోని ఇతర మార్కెట్లలో కూడా అమ్మకాలు జరుపుతుంటాయి. గనుక మనదేశ వ్యవసాయ, పారిశ్రామిక

రిటైల్ వ్యాపారంలో విదేశీ పెట్టుబడుల ప్రవేశం వల్ల స్థానిక ఉత్పత్తి దార్లకన్నా అనేక రెట్లు బహుళ జాతి కంపెనీలే లాభపడ్డాయి. న్యూ ఇంటర్నేషనలిస్టు అనే పరిశోధన పత్రిక ఇస్తున్న వివరాలు ఈ విషయాన్ని తెలుపుతున్నాయి. ఉదాహరణకు మిల్క్ చాక్‌లేట్ బార్‌ను తయారు చేసేందుకు ఘనా దేశంలో ఉత్పత్తి అయ్యే కొకోవాను వినియోగిస్తారు. ఆ చాక్‌లేట్‌బార్‌కు వినియోగదారుడు చెల్లించే ధరలో కేవలం 3.9 శాతం మాత్రమే ఘనా దేశంలోని రైతుకు వస్తుంది.

కానీ ఈ చాక్‌లేట్‌ను అమ్మిన రిటైల్ కంపెనీకి 34.1 శాతం వస్తుంది. అలాగే జీన్స్‌ను తయారు చేసిన వారికి వినియోగదారుడు చెల్లించిన ధరలో కేవలం 12 శాతం మాత్రమే వస్తుంది. వీటిని అమ్మిన వ్యాపారికి 54 శాతం లభిస్తుంది. అలాగే అరటిపండ్లు ఉత్పత్తి చేసిన రైతుకు, కొనుగోలుదారుడు చెల్లించిన దానిలో, కేవలం ఐదు శాతం మాత్రమే వస్తుంది. కానీ డిస్ట్రిబ్యూటర్‌కు, రిటైల్ వ్యాపారికి 34 శాతం దక్కుతుంది.

ఉత్పత్తిదారులకు గిరాకీ పెరిగి లాభమవుతుంది. అయితే విమర్శకుల వాదనలు మరో రకంగా ఉన్నాయి. ఈ భారీ షాపింగ్ మాల్స్ తమకున్న గుత్తాధిపత్యంవల్ల అతి తక్కువ ధరకు ఉత్పత్తిదార్ల నుంచి కొనుగోలు చేస్తారు. పెద్ద పెద్ద బట్టల దుకాణాలు ఎన్ని వచ్చినా చేనేత కార్మికుల జీవన పరిస్థితి దయనీయంగా ఉండడం ఇందుకు ఉదాహరణ. ఇక బహుళ జాతి సంస్థలయితే ప్రపంచంలో ఎక్కడ తక్కువ ధర ఉంటే అక్కడి నుంచి కొనుగోలు చేస్తారు. వ్యాపార ప్రకటనలపై పెట్టినంత కూడా ఈ కంపెనీలు ఉత్పత్తిదార్లకు ఇవ్వవు.

రిటైల్ వ్యాపారంలో విదేశీ పెట్టుబడుల ప్రవేశం వల్ల స్థానిక ఉత్పత్తి దార్లకన్నా అనేక రేట్లు బహుళ జాతి కంపెనీలే లాభపడ్డాయి. న్యూ ఇంటర్నేషనలిస్టు అనే పరిశోధన పత్రిక ఇస్తున్న వివరాలు ఈ విషయాన్ని తెలుపుతున్నాయి. ఉదాహరణకు మిల్క్ చాక్‌లేట్ బార్‌ను తయారు చేసేందుకు ఘనా దేశంలో ఉత్పత్తి అయ్యే కొకోవాను వినియోగిస్తారు. ఆ చాక్‌లేట్‌బార్‌కు వినియోగదారుడు చెల్లించే ధరలో కేవలం 3.9 శాతం మాత్రమే ఘనా దేశంలోని రైతుకు వస్తుంది.

కానీ ఈ చాక్‌లేట్‌ను అమ్మిన రిటైల్ కంపెనీకి 34.1 శాతం వస్తుంది. అలాగే జీన్స్‌ను తయారు చేసిన వారికి వినియోగదారుడు చెల్లించిన ధరలో కేవలం 12 శాతం మాత్రమే వస్తుంది. వీటిని అమ్మిన వ్యాపారికి 54 శాతం లభిస్తుంది. అలాగే అరటిపండ్లు ఉత్పత్తి చేసిన రైతుకు, కొనుగోలుదారుడు చెల్లించిన దానిలో, కేవలం ఐదు శాతం మాత్రమే వస్తుంది. కానీ డిస్ట్రిబ్యూటర్‌కు, రిటైల్ వ్యాపారికి 34 శాతం దక్కుతుంది.

రిటైల్ వ్యాపార రంగంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవేశం గుత్తాధిపత్యాన్ని పెంచుతుందని అమెరికా, యూరప్ అనుభవాలే చెప్తున్నాయి. అమెరికా వ్యవసాయ శాఖకు చెందిన ఎకనామిక్ రీసెర్చ్ సర్వీస్ అంచనా ప్రకారమే 1987లో అమెరికాలో జరిగిన మొత్తం కిరాణా అమ్మకాలలో 36.5 శాతం కేవలం ఇరవై గుత్త కంపెనీలు చేసినవే. కానీ 2001 నాటికి అమెరికాలోని మొత్తం కిరాణా అమ్మకాలలో ఇరవై గుత్త కంపెనీల వాటా 58.7 శాతానికి పెరిగింది. ఇదే విధంగా 1992 నుంచి 1997 మధ్య కాలంలో యూరప్‌లో జరిగిన మొత్తం కిరాణా అమ్మకాలలో పది గుత్త కంపెనీల వాటా 27.8 శాతం నుంచి 36.2 శాతానికి పెరిగింది. అమెరికాలోనే ఆధునిక సూపర్‌మార్కెట్లు చేసే అమ్మకాలలో 15 శాతం వాల్ మార్ట్ చేస్తున్నవే.

వాల్ మార్ట్ లాంటి కంపెనీలు భారీ స్థాయిలో వెచ్చించి వినియోగదార్లను ఆకర్షించగలవు. వ్యాపార ప్రకటనలపై ఊహకు అందని స్థాయిలో ఖర్చు చేయగలవు. దీనితో పాపులర్ బ్రాండ్ ఇమేజ్‌ను తెచ్చుకుంటాయి. ఫలితంగా ఈ గుత్త కంపెనీల మార్కెట్ వాటా పెరుగుతుంది. అదే సమయంలో ఇదంతా వినియోగదారుని నుంచే వసూలు చేస్తారు. ఉదాహరణకు నైక్ షూస్ తయారయ్యేందుకు కేవలం ఐదు దాలర్లు ఖర్చవుతుంది . కానీ మార్కెట్‌లో ఈ షూస్ ధర 50 నుంచి 100 దాలర్లుంటుంది. నైక్ కంపెనీ ఇండోనేషియలో తమ షూస్ తయారు చేస్తున్న శ్రామికులకు చెల్లిస్తున్న దానికన్నా ఎక్కువగా నైక్ ఉత్పత్తులకు అడ్వర్టజ్‌మెంట్లను ప్రమోట్ చేసే మైకేల్ జోర్డన్‌కు చెల్లిస్తుంది. నాణ్యత కల ఉత్పత్తిని ఇవ్వటానికో లేదా వినియోగదారునికి తక్కువ ధరకు ఇవ్వటానికో కోక్, పెప్సీ లాంటి కంపెనీలు పోటీ పడడం లేదు. పోటీ అంతా ఎవరితో ప్రమోట్ చేయించి వ్యాపార ప్రకటనల ద్వారా ఎంత భారీగా ఖర్చుచేసి వినియోగదార్లను ఆకర్షించాలా అన్న దానిపైనే. రిటైల్ వ్యాపారంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవేశంవల్ల ధనిక, అధిక ఆదాయ వర్గాలకు కొన్ని లాభాలుండవచ్చు. కానీ స్థానిక ఉత్పత్తిదారునికి, చిన్న చిన్న వ్యాపారులకు కలిగే నష్టం అపారం. అందులోను రిటైల్ వ్యాపారంలోకి విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలన్న నిబంధనలను ప్రపంచ వాణిజ్య సంస్థ మనపై నిర్దేశించడంలేదు.

వాల్ మార్ట్ లాంటి కంపెనీలు భారీ స్థాయిలో వెచ్చించి వినియోగదార్లను ఆకర్షించగలవు. వ్యాపార ప్రకటనలపై ఊహకు అందని స్థాయిలో ఖర్చు చేయగలవు. దీనితో పాపులర్ బ్రాండ్ ఇమేజ్‌ను తెచ్చుకుంటాయి. ఫలితంగా ఈ గుత్త కంపెనీల మార్కెట్ వాటా పెరుగుతుంది. అదే సమయంలో ఇదంతా వినియోగదారుని నుంచే వసూలు చేస్తారు. ఉదాహరణకు నైక్ షూస్ తయారయ్యేందుకు కేవలం ఐదు దాలర్లు ఖర్చవుతుంది . కానీ మార్కెట్‌లో ఈ షూస్ ధర 50 నుంచి 100 దాలర్లుంటుంది. నైక్ కంపెనీ ఇండోనేషియలో తమ షూస్ తయారు చేస్తున్న శ్రామికులకు చెల్లిస్తున్న దానికన్నా ఎక్కువగా నైక్ ఉత్పత్తులకు అడ్వర్టజ్‌మెంట్లను ప్రమోట్ చేసే మైకేల్ జోర్డన్‌కు చెల్లిస్తుంది. నాణ్యత కల ఉత్పత్తిని ఇవ్వటానికో లేదా వినియోగదారునికి తక్కువ ధరకు ఇవ్వటానికో కోక్, పెప్సీ లాంటి కంపెనీలు పోటీ పడడం లేదు. పోటీ అంతా ఎవరితో ప్రమోట్ చేయించి వ్యాపార ప్రకటనల ద్వారా ఎంత భారీగా ఖర్చుచేసి వినియోగదార్లను ఆకర్షించాలా అన్న దానిపైనే.

విదేశీ పెట్టుబడులు రావద్దని ఎవరు అనడం లేదు. కానీ ఏ రంగంలో రావాలి? విదేశీ పెట్టుబడులు వచ్చి మనదేశంలో కొత్తగా పరిశ్రమలు పెడితే ఉపాధి పెరుగుతుంది. సాంకేతిక పరిజ్ఞానం లభిస్తుంది. ఉత్పాదకత పెరుగుతుంది. కానీ, అన్ని రంగాలలో విదేశీ పెట్టుబడులు లాభాలనివ్వవు. ●

ఉరుకులు పరుగుల విదేశీ పెట్టుబడులు

యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (UNCTAD), ప్రపంచవ్యాప్తంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI's) కు సంబంధించిన పలు వివరాలను తెలియజేసే ప్రపంచ పెట్టుబడుల నివేదిక (వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ రిపోర్ట్) – 2005ను ఇటీవలే ప్రచురించింది. ప్రపంచవ్యాప్తంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐల) గమనాన్ని, ఎఫ్‌డిఐ ప్రవహిస్తున్న వివిధ రంగాలను ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఎఫ్‌డిఐలకు గల కారణాన్ని, ఎఫ్‌డిఐల రూపంలో పెట్టుబడులను ప్రవహింపజేస్తున్న ట్రాన్స్‌నేషనల్ కార్పొరేషన్స్ గమనాన్ని ఈ నివేదిక విశ్లేషించింది. ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న పెట్టుబడి స్వరూపాన్ని ఎఫ్‌డిల రూపంలో పెట్టుబడి ప్రపంచీకరణ జరుగుతున్న విధానాన్ని, దీనిలో భాగంగా వివిధ దేశాలలో జరుగుతున్న శాసన పరమైన మార్పులను కూడా ఈ నివేదికలో పొందుపరచారు. ఎఫ్‌డిఐల రూపంలో జరుగుతున్న పెట్టుబడి ప్రపంచీకరణకు సంబంధించి ప్రపంచ పెట్టుబడి నివేదిక 2005లోని కొన్ని అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఆర్థికాభివృద్ధి పురోగమనంలో ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలలోకి ప్రవహించిన ఎఫ్‌డిఐ 380 బిలియన్ డాలర్లు. గతంలో కంటే 14 శాతం తగ్గింది. ఈ మొత్తం తగ్గుదలలో కూడా ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ (EU)కు సంబంధించి 36 శాతం తరుగుదల నమోదయింది. 1996 తరువాత తిరిగి 2004లో ఇంతటి తరుగుదల నమోదుకావడం గమనార్హం. ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు చేరుతున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2004 సంవత్సరంలోనే 233 బిలియన్ డాలర్లకు అంటే 40 శాతం పెరిగాయి. దీని ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ప్రవహించిన ఎఫ్‌డిఐలలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు చేరిన ఎఫ్‌డిఐ 36 శాతానికి చేరింది. 1997 సంవత్సరం నుండి చూస్తే ఇదే అత్యధికం. ఆసియాలోకి వచ్చిన ఎఫ్‌డిఐలు 101 బిలియన్ డాలర్ల నుండి 148 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఆఫ్రికా కూడా మెరుగైన స్థాయిలో ఎఫ్‌డిఐలను ఆకర్షించింది. గత ఏడాదితో పోలిస్తే 39 శాతం వృద్ధిని సాధించింది. లాటిన్ అమెరికా దేశాలు కూడా 44 శాతం వృద్ధి రేటను సాధించాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో చైనా, హాంకాంగ్, బ్రెజిల్, మెక్సికో మరియు సింగపూర్ అత్యధిక ఎఫ్‌డిఐలను ఆకర్షించిన మొదటి 5 దేశాలు. మొత్తం ఎఫ్‌డిఐలో 60 శాతం ఈ దేశాలే కైవసం చేసుకున్నాయి. అభివృద్ధి చెందని దేశాలలో కూడా ఎఫ్‌డిఐల ప్రవాహం పెరిగింది. చమురు ఉత్పత్తిచేసే అంగోలా, సూడాన్ వంటి దేశాలలో ఈ ఎఫ్‌డిఐ వృద్ధి రెండింతలుగా పెరిగింది. అయినప్పటికీ అభివృద్ధి చెందని దేశాల్లోకి ఎఫ్‌డిఐ ప్రవాహ శాతం మొత్తం ప్రపంచంలో 2 శాతం మించలేదు. రష్యా ఆకర్షించిన చేరిన ఎఫ్‌డిఐ 8 బిలియన్ల నుండి 12 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలకు ప్రవహించిన వివిధ రకాల మొత్తం పెట్టుబడులలో 51 శాతం ఎఫ్‌డిఐల రూపంలో ఉంది. ఇది గత అనేక సంవత్సరాల కంటే పెరుగుదలను సూచించింది.

ఫైనాన్షియల్ సెక్టార్‌లోనికి వచ్చే ఎఫ్‌డిఐ శాతం పెరుగుతూనే ఉంది. మొత్తం ఫైనాన్షియల్ సెక్టార్‌లోకి ప్రవహించిన ఎఫ్‌డిలలో 63 శాతం కేవలం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ కంపెనీల విలీనాలు మరియు కొనుగోళ్ళు (మెర్జర్స్ అండ్ ఎక్విజిషన్స్)కు సంబంధించినవే. ప్రపంచవ్యాప్తంగా విలీనాలు మరియు కొనుగోళ్ళకు గురి అయిన కంపెనీలలో మూడో వంతు ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు సంబంధించినవే. ఆర్థిక రంగంలో రీసెర్చ్ మరియు డెవలప్‌మెంట్ (R&D) కార్యక్రమానికి సంబంధించి బహుళజాతి సంస్థలు అభివృద్ధి చెందుతున్న దేశాలవైపు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల నుండి బయటికి వెళ్తున్న ఎఫ్‌డిఐ కూడా 18 శాతం పెంపుదల నమోదు చేసింది.

భారీగా విలీనాలు, కొనుగోళ్ళు:

2004 సంవత్సరంలో మెర్జర్స్ అండ్ ఎక్విజిషన్స్ కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రవహించిన పెట్టుబడి 381 బిలియన్ డాలర్లుగా నమోదయింది. గతంతో పోలిస్తే ఇది 28 శాతం ఎక్కువ. ఖండాంతరంగాను, వివిధ దేశాలలో అంతర్గతంగాను, కంపెనీలు విలీనాలు మరియు కొనుగోళ్ళ కోసం ప్రవహించిన

పెట్టుబడి శాతం పరిశీలిస్తే 50 శాతం మెరుగుదల రికార్డు అయింది. ఈ మొత్తం ఒక ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. సంఖ్యాపరంగా చూసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 5,100 కంపెనీలు ఒక్క 2004 సంవత్సరంలోనే విలీనానికి గురైనాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 12 శాతం ఎక్కువ. 2004 ఒక్క సంవత్సరంలోనే ఒక బిలియన్ డాలర్ విలువ దాటిని కంపెనీలు 75 విలీనానికి గురైనాయి. బ్రిటన్‌కు చెందిన Abbey National, స్పెయిన్‌కు చెందిన HISPANAను విలీనం చేసుకుని 15.8 బిలియన్ డాలర్ల మొత్తం విలీనంతో 2004లో అతిపెద్ద విలీనానికి గురయిన కంపెనీగా నిలిచింది. సంఖ్యాపరంగా, విలువ ఆధారంగా (మెర్జర్స్ అండ్ ఎక్విజిషన్స్) అభివృద్ధి చెందిన దేశాలలోనే ఎక్కువగా జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగిన విలీనాలు, కొనుగోళ్ళు (మెర్జర్స్ అండ్ ఎక్విజిషన్స్)లో 29 శాతం అభివృద్ధి చెందిన దేశాలలో జరిగినవే.

గ్రీన్‌ఫీల్డ్ పెట్టుబడులలో కూడా పెరుగుదల ఉంది. 2004 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా ఇది 9800 ప్రాజెక్టులకు విస్తరించింది. అయితే వివిధ దేశాలలో ఎఫ్‌డిఐ శాతం పెరుగుదలకు కారణం ఈ గ్రీన్‌ఫీల్డ్ పెట్టుబడులే. ఈ విధమైన గ్రీన్ ఫీల్డ్ మొత్తం పెట్టుబడులలో చైనా మరియు భారతదేశాలకే 50 శాతం చేరాయి.

బహుళజాతి సంస్థలు పెట్టే పెట్టుబడులు ఈక్విటీ పెట్టుబడులుగాను, కంపెనీ రుణాలుగాను, లాభాల సంపాదనకోసం తిరిగి పెట్టుబడులు పెట్టేవిగాను ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎఫ్‌డిఐ రూపంలో పెడుతున్న పెట్టుబడులలో ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్‌లోకి వస్తున్నదే అత్యధికశాతం. 1995 నుండి 2004 వరకు చూసినట్లయితే ఇది 58 శాతం నుండి 71 శాతంగా వృద్ధి నమోదు చేసింది. వివిధ కంపెనీలకు రుణాల రూపంలో వస్తున్న ఎఫ్‌డిఐ 23 శాతంగాను, తిరిగి లాభాల కోసం పెట్టుబడులుగా ఉంచుతున్న ఎఫ్‌డిఐ 12 శాతంగా ఉంది. అభివృద్ధి చెందిన దేశాలలోకి వెళుతున్న ఎఫ్‌డిఐలో సింహభాగం అంటే 67 శాతం, కొన్ని అభివృద్ధి చెందిన దేశాలలో ఇంకా ఎక్కువగాను ఈక్విటీ క్యాపిటల్ రూపంలోకి ప్రవేశించింది. ఉదాహరణకు అమెరికాలో గత సంవత్సరంలో వచ్చిన ఎఫ్‌డిఐలో ఈక్విటీ మార్కెట్‌లోకి ప్రవేశించింది 85 శాతం, జర్మనీలో 78 శాతం, బ్రిటన్‌లో 70 శాతంగా ఉంది. జర్మనీలాంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఎఫ్‌డిఐ ద్వారా వచ్చిన లాభాన్ని తిరిగి పెట్టుబడులు పెట్టే విషయాలలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతికూలతే ఎదురౌతోంది.

ఈ పెరుగుదలకు కారణాలు:

ప్రపంచవ్యాప్తంగా ఎఫ్‌డిఐల పెరుగుదల శాతం పెరగడానికి స్థూల, సూక్ష్మ, ఆర్థిక వ్యవస్థలతోపాటు వివిధ ఆర్థిక వ్యవస్థలలో జరిగిన వ్యవస్థీకృత మార్పులే కారణం. 2004లో ప్రపంచ ఆర్థిక అభివృద్ధి రేటు 5.1 శాతంగా ఉండడం, డాలరు బలహీన పడటం కూడా 2004 సంవత్సరంలో అనేక కంపెనీలు లాభాల బాటలోనికి వచ్చాయి.

లాభాలలో పెరుగుదల, పెట్టుబడులకు అనువైన వాతావరణం ఎఫ్‌డిఐల పెరుగుదలకు దోహదం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 48 దేశాల స్టాక్ మార్కెట్లలో షేర్ల పెరుగుదల కూడా ఎఫ్‌డిఐల వృద్ధిరేటుకు కారణమయింది. చమురు, గ్యాస్, ఇతర ముడి సరుకుల ధరల పెరుగుదల కూడా ఎఫ్‌డిఐల వృద్ధిరేటుకు కారణం. వివిధ దేశాలలో గతంలో అనుమతి లేని రియల్‌ఎస్టేట్ వంటి రంగాల్లోకి ఎఫ్‌డిఐని అనుమతించడం కూడా వీటి పెరుగుదలకు కారణం. కొన్ని దేశాలు రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి ఎఫ్‌డిఐని అనుమతించడం వలన 2004 సంవత్సరంలోనే 30 బిలయన్ డాలర్ల ఎఫ్‌డిఐ ఈ రంగంలోకి వచ్చింది. గతంతో పోలిస్తే ఇది 3 రెట్లు ఎక్కువ.

2004 సంవత్సరం నాటికి ప్రపంచవ్యాప్తంగా మొత్తం 70 వేల ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 6,90,000 కంపెనీలతో అనుబంధాన్ని కలిగిఉన్నాయి. అయితే అవి ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలకు మాత్రమే పరిమితమై ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మొదటి వంద అతిపెద్ద బహుళజాతి సంస్థలు కలిపి ప్రపంచం మొత్తం ఉత్పత్తిలో 18 శాతాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి. 2004 సంవత్సరంలో కూడా గతంలో ఉన్న కంపెనీలే మొదటి పది కంపెనీలుగా ఉన్నాయి. 250 బిలియన్ డాలర్ల ఆస్తుల విలువతో జనరల్ ఎలక్ట్రికల్స్ (జిఇ) మరియు VODAFONA కంపెనీలు ఈ జాబితాలో అగ్రభాగాన వున్నాయి. పెట్రోలియం కంపెనీ దిగ్గజాలు Shell మరియు EXXON MOBIL కంపెనీలు మొదటి 10 ర్యాంకులలో చేరి తమ స్థానాన్ని పదిలం చేసుకొన్నాయి.

మోటారు వాహనాల కంపెనీలుగా ఉన్న Ford, General Motors, Toyoto లు ఆధీనంలో ఉన్న పోస్టల్ సర్వీసెస్, నీటిసరఫరా, ఎలక్ట్రిసిటీ, టెలికమ్యూనికేషన్స్ వంటి రంగాలలో కూడా ప్రవేశించాయి. ప్రపంచవ్యాప్తంగా 100 బలమైన బహుళజాతి సంస్థలలో 71 కేవలం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, దేశాలకు సంబంధించినవే.

దేశాల వారీగా ఎఫ్‌డిఐ ప్రవహిస్తున్న తీరును, రంగాలను అధ్యయనం చేసిన యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (UNCTAD) ప్రపంచవ్యాప్తంగా ఎఫ్‌డిఐ రూపంలో పెట్టుబడి వైరుధ్యాలతో కూడి ఉందని పేర్కొంది. 2004 సంవత్సరంలో Azerbaijan ఎఫ్‌డిఐను స్వీకరించిన దేశాలలో

మొదటి స్థానంలో ఉంది. అపారమైన చమురు నిక్షేపాలు ఉండడమే. ఇందుకు కారణం. ఖజికిస్తాన్ అత్యధిక ఎఫ్‌డిఐలు స్వీకరించిన జాబితాలో ప్రపంచంలో 19వ స్థానంలో ఉంది. దీనికి కారణం ఈ దేశంలో అపారంగా లభ్యమవుతున్న ఖనిజ సంపదకు సంబంధించిన గనుల రంగంలోకి ఎఫ్‌డిఐ ప్రవహించడమే.

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఎఫ్‌డిఐలను ఆకర్షించేందుకు వివిధ దేశాలు శాసనపరమైన మార్పులకు కూడా పూనుకొంటున్నాయి. ఈ చర్యలన్నిటిలో 87 శాతం మార్పులు నియంత్రణలను తొలగించి విదేశీ కంపెనీలను తమ తమ దేశాలలో వ్యాపారం చేసుకునేందుకు నిర్దేశించినవే. ఈ విధానపరమైన మార్పుల్లో ఆసియా దేశాల్లోనే. వీటిలో కార్పొరేట్ ఇన్‌కంటాక్స్‌ను తగ్గించడం ముఖ్యమైనది. 2004లో 20 దేశాలు ఈ విధంగా ఎఫ్‌డిఐల కోసం కార్పొరేట్ టాక్స్‌లు తగ్గించాయి. జర్మనీ, భారతదేశం, వియాత్నం మాత్రం కార్పొరేట్ టాక్స్ పెంచిన జాబితాలో ఉన్నాయి. తమ దేశ ఆర్థిక వ్యవస్థ సామర్థ్యంతో పోలిస్తే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే విషయంలో 140 దేశాల జాబితాలో అజార్ బైజాన్, బెల్జియం, బ్రూనె, అంగోలా, ఐర్లాండ్ వరుసగా మొదటి 5 స్థానాలలో వుండగా ఈక్విడార్ 34వ స్థానంలోను బొలీవియా 43వ స్థానంలోను, చైనా 45వ స్థానంలోను వియాత్నం 50వ స్థానంలోను, బ్రెజిల్ 62వ స్థానంలోను, వెనుజులా 86వ స్థానంలోను, పాకిస్తాన్ 105వ స్థానంలోను, భారతదేశం 112వ స్థానంలోను ఉన్నాయి.

ఇదే సమయంలో ఎఫ్‌డిఐలను ఆకర్షించడం కోసం పెట్టుబడులకు సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకోవడం కూడా పెరిగాయి. ఒక్క 2004 సంవత్సరంలోనే 73 పెట్టుబడులకు సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందాలు కుదిరాయి. దీనితో ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులకు సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందాలు 2392కు పెరిగాయి. 2004లో చేసుకొన్నటువంటి 73 ద్వైపాక్షిక ఒప్పందాలలో 28 అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించినవే. అయితే పెట్టుబడుల కోసం చేసుకొంటున్న ఈ ద్వైపాక్షిక ఒప్పందాలు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలలోని పెట్టుబడులకు సంబంధించిన విషయాలకే పరిమితంకాక ఆదేశ విధాన నిర్ణయాలు, నియంత్రణా వ్యవస్థలకు సంబంధించినవై కూడా ఉండటం గమనార్హం. సరళీకరణతోపాటు పెట్టుబడులకు రక్షణ వంటి అంశాలు కూడా వాటిలో ఇమిడి ఉన్నాయి. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాల ఉల్లంఘనకు సంబంధించిన వివాదాలు పెరుగుతున్నాయి. జూన్ 2005 నాటికి ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాల ఉల్లంఘనకు సంబంధించి 183 కేసులు వివాదాలలో ఉన్నాయి. 57 దేశాల ప్రభుత్వాలు ఈ వివాదాలలో ఉండగా, వాటిలో 36 దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలే. ఈ వివాదాల పరిష్కారం కోసం ఆయా దేశాలకు ఖర్చులు పెరుగుతున్నాయి. ఒక సమీక్ష ప్రకారం ఒక్కో ప్రభుత్వానికి సరాసరి 4 లక్షల డాలర్లు పైబడి ఖర్చవుతోంది.

ఆర్థికాభివృద్ధి, సరళీకరణ ప్రక్రియను కొనసాగించడం, పెట్టుబడి విధానాలను సరళతరం చేయడం వంటివి బహుళజాతి సంస్థలను ఆకర్షించగలగటానికి ముఖ్య కారణాలు. భవిష్యత్తులో ఎఫ్‌డిఐలు సహజ వనరులకు సంబంధించిన రంగాలలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంది. ఆసియా దేశాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి ఎఫ్‌డిఐల రూపంలో పెట్టే పెట్టుబడి వచ్చే 5 సంవత్సరాలలో ఒక ట్రిలియన్ డాలర్లు దాటగలదని అంచనా. ప్రపంచవ్యాప్తంగా మరిన్ని కంపెనీలు విలీనం కోసం కూడా ఎక్కువ మొత్తంలో ఎఫ్‌డిఐ ప్రవహించనుంది. KPMG కన్సల్టెన్సీ రిపోర్టు ప్రకారం 2005 చివరికి ఈ విలీనాలు 30 వేలు దాటవచ్చు. భారతదేశం వంటి దేశాలు ఎఫ్‌డిఐలను ఆకర్షించడం కోసం ప్రోత్సాహకాలను ఇవ్వడం నియంత్రణా వ్యవస్థలకు సంబంధించిన సంస్కరణలను చెయ్యటం చేపడుతున్నాయి.

భారతదేశం కూడా కీలక పరిశ్రమలైన టెలికమ్యూనికేషన్స్, భవన నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల్లోకి ఎఫ్‌డిఐ అనుమతికి సిద్ధపడుతోంది. భవిష్యత్తులో ఎఫ్‌డిఐలు ఆసియా ఖండంలో పెరుగనున్నాయని కూడా నివేదిక పేర్కొంది. UNCTAD చేసిన సర్వే ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలలో అత్యంత ఆకర్షణీయమైన వ్యాపార కేంద్రాలుగా చైనా, భారతదేశాలు నిలిచాయి. 87 శాతం బహుళజాతి సంస్థలు చైనాలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. 51 శాతం కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత చూపాయి. అభివృద్ధి చెందిన దేశాలలో వృద్ధిరేటు మందగమనంలో ఉందని, పెట్టుబడుల రక్షణకు తక్కువగా ఉందని అందుకనే అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడులు పెట్టడానికి బహుళజాతి సంస్థలు సుముఖంగా ఉన్నాయని కూడా ఈ నివేదిక పేర్కొంది.

ఇప్పటికే ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, టెలికమ్, పౌర విమానయానం వంటి కీలక రంగాలలోకి కొంత శాతం మేరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించిన భారతదేశం వీటి పరిమితిని మరింత పెంచాలని యోచిస్తోంది. అలాగే రియల్ ఎస్టేట్, రిటైల్ వ్యాపారం, ప్రింట్ మీడియా, మైనింగ్ తదితర రంగాలలోకి ఎఫ్‌డిఐలను అనుమతించాలని కూడా భారత ప్రభుత్వం యోచిస్తోంది. ●

ఈ వ్యాస రచయిత ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్‌కు ప్రధాన కార్యదర్శి

కె. శ్రీలక్ష్మి

నేడు డిస్కాంల తుది అంచనా ప్రకారం రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అనుభవించే 19 లక్షల మంది రైతులు 20 లక్షల పంపు సెట్ల కింద సాగుచేస్తున్నారు. అలాగే ఉచిత విద్యుత్‌కు అర్హులుకాని 98 వేల మంది రైతులు 1.17 లక్షల పంపుసెట్లు వినియోగిస్తున్నారు. 2003-04 లెక్కల ప్రకారం ఈ పంపుసెట్ల కింద రెండు పంటలను లెక్కగడ్తే 60 లక్షల ఎకరాలు సాగవుతున్నట్లు తేలింది. అంటే రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి వసతి కల్పించిన భూమికి ఇది సమానమన్న మాట. ప్రస్తుతం సాగునీటి వనరుల కింద గల భూమిలో 30 లక్షల ఎకరాలు స్వాతంత్ర్యానికి పూర్వమే నీటి వసతి కల్పించగా, మరో 30 లక్షల ఎకరాలు రూ.12 వేల కోట్ల వ్యయం చేసి సాగునీటి వసతి కల్పించారు.

రబీలో వరి, పండిస్తున్న వివాదం

రబీలో వరి పండిస్తే ఉచిత విద్యుత్తు ఇవ్వనంటూ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేసిన ప్రకటన రాష్ట్రంలో కలకలాన్ని రేపింది. దీనితో ప్రభుత్వం వెనుకకు తగ్గి, తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే రబీలో వరి వేసుకోమని రైతులకు విజ్ఞప్తి చేసింది. ఒకవేళ ఇలా వరి సాగు తప్పనిసరి అయితే, శ్రీ వరి సాగు మాత్రమే వేయమని కూడా సలహా ఇచ్చారు. రబీ సీజన్‌లో ఆరుతడి పంటలు వేసుకుంటేనే ఉచిత విద్యుత్ ఉంటుందని చేసిన ప్రకటనకు ప్రభుత్వం ఇప్పటికీ కట్టుబడి ఉంది. అయితే తక్కువ నీటిని వినియోగించే 'శ్రీ' వరి సాగును (ఈ పద్ధతిపై వివరాలకు ఇదే సంచికలో నున్న మరో వ్యాసాన్ని చూడండి.) ఆరు తడి పంటగా ప్రభుత్వం ప్రకటించింది. రబీలో వరి వేసుకోవద్దన్న ప్రభుత్వ సూచన శాస్త్రీయంగా చూస్తే సరైనదే. పదికాలాలపాటు భూగర్భ జలాలను కాపాడుకోవాలనుకుంటే అధిక నీటి వినియోగాన్ని చేసే వరి సాగును నిరుత్సాహ పరచాల్సిందే. అయితే ఇది బలవంతంగా జరగాలా అన్నదే ప్రశ్న. పంటల మార్పిడి మంచిదే. కానీ, ఇతర పంటలకు లాభసాటిగా ధర వచ్చేలాగా చేయగలిగితే తప్ప వరి సాగు వద్దన్న సూచన ఆచరణలో సాధ్యంకాదు.

అయితే రబీలో వరి సాగుపై రేగిన దుమారాన్ని రెండు రకాలుగా విశ్లేషించాలి. మొదటిది ఉచిత విద్యుత్తును అందరికీ ఇస్తామంటూ ప్రారంభమైన రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో అడుగు వెనక్కు వేస్తోందన్న ఆందోళన కలుగుతోంది. ముందుగా ఎన్నికల సమయంలో కానీ, ఆ తర్వాత ఉచిత విద్యుత్తుపై సంతకం చేసినప్పుడు కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకందరికీ ఉచిత విద్యుత్ అన్నది. కానీ, ఈ విధానం నుంచి తొలి అడుగు వెనక్కువేస్తూ సుమారు 9 శాతం పంపుసెట్లకు ఉచిత విద్యుత్‌ను ఉపసంహరించింది. "3 పంపుసెట్లు ఉంటే ఉచిత విద్యుత్‌కు అనర్హులు. ఆ ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారు అనర్హులు. ఆయకట్టులో రెండున్నర ఎకరాలకన్నా ఎక్కువ ఉన్న రైతులు ఉచిత విద్యుత్‌కు అనర్హులు". ఇది రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ విధానానికి చేసిన తొలి కత్తిరింపు. దీనితో మన రాష్ట్రంలో ఉన్న సుమారు 23 లక్షల పంపు సెట్లలో సుమారు 9 శాతం పంపుసెట్లకు ఉచిత విద్యుత్తును ఉపసంహరించారు.

ఐఎస్ఐ మార్కు ఉన్న ప్రమాణిక పంపుసెట్లను అమర్చుకున్న వారికి మాత్రమే ఉచిత విద్యుత్ అంటూ మరో మెలిక వచ్చింది. నాణ్యత గల పంపుసెట్టు ఉంటేనే విద్యుత్ వృధాను నివారించగలం. ఇందులో సందేహంలేదు. కానీ, అదే సమయంలో ప్రామాణిక పంపుసెట్టు పెట్టాలంటే ఒక్కో రైతు ఇరవై వేల వరకు పెట్టుబడి పెట్టాలి. అంత పెట్టలేని రైతు ఉచిత విద్యుత్ కోల్పోవాలి.

ఇక మరో తాజా మెలిక కెపాసిటర్ రూపంలో వచ్చింది. రైతులంతా కెపాసిటర్లు అమర్చుకుంటేనే ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రెండు సంవత్సరాలపాటు ఉచిత విద్యుత్ లాభాన్ని పొందారు కనుక కేవలం 300 నుంచి 500 రూపాలు మాత్రమే ఖర్చయ్యే కెపాసిటర్లను రైతులు

వరంగల్ జిల్లాలో కొన్ని ప్రాంతాలో రైతులు గంజాయి పండిస్తున్నవారు. ఇదేమిటని అధికారులు ప్రశ్నిస్తే మీరే చెప్పారు గదా పంటల మార్పిడి అని .... లాభసాటి ఉన్న పంట ఇది ఒక్కటే కనిపిస్తోంది. అందుకే వరి మానేసి గంజాయి సాగుచేస్తున్నాము అని రైతులకు సెలవిచ్చారు. అధికారులు అవాక్కయ్యారు. బలవంతపు పంటల మార్పిడి సృష్టించే పరిణామాలకు ఇదొక ఉదాహరణకు.

బిగించుకోవాలని ప్రభుత్వ వాదన. కెపాసిటర్ల వల్ల మోటార్లుగా కాలిపోకుండా ఉంటాయి. ఇది రైతులకు లాభం. అయితే అదే సమయంలో విద్యుత్తు వినియోగం వృధాను అరికట్టవచ్చు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లను బిగిస్తే ట్రాన్స్‌కో 7 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. ఈ లాభం ఉన్నందునే ట్రాన్స్‌కోయే కెపాసిటర్ల ఖర్చును పెట్టుకోవాలన్నది రైతుల సంఘాల వాదన. లేదా, రైతు కొంత, ట్రాన్స్‌కో కొంత పెట్టుకోవాలి.

కెపాసిటర్లను పంపుసెట్ల వద్ద నిర్బంధంగా బిగింప జేయడంకన్నా ప్రభుత్వం కేవలం రూ.150 కోట్ల ఖర్చుతో తనే స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద బిగించవచ్చు. దీనివల్ల ఇబ్బందులేవీ ఉండవు. సరికదా నిర్వహణ, మన్నిక, నాణ్యత, ప్రయోజనాలు అధికం. అలాగే రూ.50 కోట్లు ఖర్చు చేస్తే అవసరమున్న రైతులందరికీ తనే రాపిడిలేని ఫుట్‌వాల్వులు ఇవ్వవచ్చు. ఏటా వందల కోట్ల వ్యయంతో ఉచిత కరెంటు ఇచ్చే ప్రభుత్వానికి ఈ అదనపు రూ.200 కోట్ల ఖర్చు ఏ మూలకు?

ఇక ఉచిత విద్యుత్ విధానంపై తాజా దాడి 'రబీలో వరి వద్దు' అన్న విజ్ఞప్తి రూపంలో వచ్చింది. 1993 నుంచీ విద్యుత్తు శాఖ రబీలో వరి వేయవద్దు మొర్రో అంటూ ప్రచారం చేస్తూనే ఉంది. అయినా రబీలో వరి సాగు పెరిగింది కానీ తగ్గలేదు. దీనికి కారణం ఒక్కటే. నిజంగా వరిని మించిన ప్రత్యామ్నాయం కనిపిస్తే, ప్రభుత్వ చూపిస్తే రైతు నిర్బంధించినా వరి వేసుకోడు. అందులో ప్రభుత్వం విఫలమైంది కాబట్టే ఇన్నేళ్లుగా రైతు వరి నుంచి మరలడం లేదు. వాస్తవానికి పంట మార్పిడికీ, ఉచిత కరెంటుకూ సంబంధం లేదు. అనంతపురంలో వేరుసెనగ, వరంగల్ ఎర్రచెల్క భూముల్లో పత్తి, గుంటూరులో పొగాకు సాగు చేయవద్దని, లాభదాయక పంటలవైపు మారాలని ప్రభుత్వం, శాస్త్రవేత్తలు ఎంతోకాలంగా కోరుతున్నా ఆ పంటలు తగ్గడంలేదు. నష్టదాయకమని తెలిసీ ఎందుకేన్నున్నారంటే మరో లాభదాయకమైన ప్రత్యామ్నాయం లేకపోవడమే.

ఇక్కడ మరో అంశాన్ని కూడా గమనించాలి. బావులు ఎక్కువగా పల్లపు ప్రాంతాలలోనే తవ్వుతారు. పల్లం ఉన్న చోట వర తప్ప మరో పంట వేయలేని భూములున్నాయి. నీటి వనరులు కలిగిన ఆయకట్టు చివరి భూములలో కూడా కొన్ని చోట్ల బావులున్నాయి. ఆ చుట్టు పక్కల వరి సాగుచేస్తుంటారు. మధ్యలో మెట్ట పంటలు వేయడం సాధ్యమా? అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి ఏ పంట వేయాలో, చెప్పగల్గిన వ్యవసాయ శాఖ నిర్వీర్యంగా మారింది. విత్తనాలు, సలహాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లేకుండా, మార్కెట్ బెడద లేకుండా పండించాల్సింది ఒక్క వరి మాత్రమే. అంతేకాకుండా వెనుకబడిన ప్రాంతాలలోనే బావుల సేద్యం ఉంది. అక్కడ వారి కుటుంబ అవసరాలకు కావల్సిన ఆహార ధాన్యాలు పండించు కోవాలి. బావుల కింద రైతులు వాణిజ్య పంటలు పండిస్తే నేటి మార్కెట్ దోపిడీకి, సంక్షోభంలోకి నెట్టబడతారు. నేడు పత్తి రైతులు, మొక్కజొన్న రైతులు కనీస మద్దతు ధర రాక రోజుల తరబడి మార్కెట్లలోనే నివాస ముంటున్నారు.

అధిక వర్షాల వల్ల జల విద్యుదుత్పత్తి పెరిగింది. రాష్ట్రంలో మొత్తం జల విద్యుత్ స్థాపిత శక్తి 3,600 మెగావాట్లు. వర్షాభావ సంవత్సరాలలో 19 శాతం మేర ఉత్పత్తి చేస్తేనే 6 వేల మిలియన్ యూనిట్లు వచ్చేది. నేడు పూర్తి స్థాయిలో జలవిద్యుత్ ఉత్పత్తి పెరిగింది. పైగా భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నట్లు ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు చెబుతున్నారు. మరి వరి ఎందుకు వేయరాదు? స్థిర ఆదాయం, కుటుంబ అవసరం తీర్చే వరి పంటను మార్చి మరే పంట వేసినా మార్కెట్టు సంక్షోభం వల్ల భూమి పోగొట్టుకోవాల్సి వస్తుంది.

రాష్ట్రమంతటా వరి సాగు ఒకే రకంగా లేదు. అందువల్ల రాష్ట్రం మొత్తం మీద రబీలో వరి సాగుస్తే ఉచిత విద్యుత్ లేదనండంలో ఇబ్బందులున్నాయి. ఉదాహరణకు రెగ్యులేటరీ కమిషన్ ఉత్తర్వు 2005-06 లోని 250వ అంశం ప్రకారం నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో ఖరీఫ్ పంట ఆలస్యంగా వేస్తారు. "వరి పంటను ఖరీఫ్‌గానే గుర్తించాలని చెప్పింది. వరి పంట వేస్తే ఉచిత విద్యుత్ అవకాశం లేకున్న నిబంధన ఈ జిల్లాలకు వర్తింపచేయకూడదు" అని స్పష్టం చేసింది.

అందుకే ప్రత్యేకతల్ని, ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న సమస్యలను పరిగణలోనికి తీసుకొంటూ వెనుకబడిన ప్రాంతాల రైతుల ప్రయోజనాలకు నష్టం కలుగకుండా సమగ్ర పంటల విధానాన్ని రూపొందించాలి. ●

2005-06 సంవత్సరానికి వ్యవసాయ విద్యుత్‌కు ప్రభుత్వం ***871.17*** కోట్లు సబ్సిడీ ఇస్తున్నట్లు రెగ్యులేటరీ కమిషన్ తన తీర్పులో స్పష్టపరచింది. వ్యవసాయ సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం వ్యవసాయం నుండి తన బడ్జెట్టుకు ఎంత ఆదాయం పొందుతున్నదీ పరిశీలించదా? ధాన్యం మొదలుకొని పొగాకు వరకు ఉత్పత్తిపైన, ఉప ఉత్పత్తుల పైన ఎన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నది. మార్కెటు ఫీజు ***రు.150*** కోట్ల పైన ఏటా వస్తున్నది. వాణిజ్య పంటలు, విత్తనాలు, చెరకు ద్వారా వందల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం పొందుతోంది.

'శ్రీ' వరిసాగు గురించి...

సిస్టం ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్ అన్న పదాల ఆంగ్ల పొడి అక్షరాలు శ్రీ. అదే పేరుతో దీనిని తెలుగులో 'శ్రీ' పద్ధతి అంటున్నాం. దీనిని 1983లో మడగాస్కర్‌లో అభివృద్ధి పర్చారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో, అన్ని ప్రాంతాలలో శ్రీ (SRI) పద్ధతిలో వరి సాగు చేస్తున్నారు.

మామూలుగా అధిక దిగుబడి కావాలంటే ఎక్కువ పెట్టుబడులు, ఎక్కువ విత్తనం ఎక్కువ నీరు కావాలని అనుకుంటాం. ఇందుకు విరుద్ధంగా శ్రీ పద్ధతిలో తక్కువ విత్తనం, తక్కువ నీరుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. రసాయనిక ఎరువులు మాని వేసి సేంద్రియ ఎరువులు వాడాలన్నది 'శ్రీ పద్ధతిలో చాలా కీలకమైనది. అప్పుడే దీని ఫలితాలు ఆశించినంతగా ఉంటాయి.

'శ్రీ' అనేది వరిలో ఒక రకం విత్తనం కానీ, వంగడం కానీ కాదు. ఇదొక సాగు పద్ధతి మాత్రమే. ఈ పద్ధతిలో ఏ వరి రకాన్నైనా సాగు చేయవచ్చు.

సాంప్రదాయ సేద్యానికి ఓ ప్రత్యామ్నాయం చూపుతున్న 'శ్రీ' పద్ధతిలో వరి సాగుకు సంబంధించిన పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన అంశాలు.

శ్రీ పద్ధతిలో వరిసాగు చేయటానికి చౌడు భూములు పనికి రావు. చౌడు భూములలో నీరు నిల్వ గట్టి వరిసాగు చేసినపుడు మంచి దిగుబడులు వస్తాయి. కానీ శ్రీ పద్ధతిలో నేలను మధ్య మధ్యలో ఆరగడుతూ ఉండాలి. ఇలా ఆరగట్టినప్పుడు చౌడు భూములలోని ఉప్పు లవణాలు పైకి వస్తాయి. దీంతో వరి మొక్కలు చనిపోతాయి.

కాబట్టి శ్రీ పద్ధతిని పాటించదలుచుకున్న వాళ్లు ముందుగా పరీక్ష చేయించి అన్ని వివరాలు తెలుసుకోవాలి

శ్రీ పద్ధతిలో వరిసాగు చేయడానికి ఎంచుకునే భూమి చదునుగా ఉండాలి. నీళ్ళు పెట్టినప్పుడు అవి మడి అంతా సమంగా పారాలి. అదే విధంగా చేలో ఎక్కువ నీళ్లు ఉన్నప్పుడు వాటిని తీసేసే మార్గం – అంటే మురుగు నీరుపోయే సౌకర్యం ఉండాలి. కాబట్టి శ్రీ పద్ధతిలో వరిసాగు చెయ్యదలుచుకున్న వారు మడులను బాగా చదును చేసుకోవాలి. మురుగు నీరు ఎక్కువగా ఉన్న నీరు పోయే కాల్వలు అవసరమైతే కల్పించుకోవాలి. మడికి బాగా ఎండ తగిలేటట్లు ఉండాలి.

శ్రీ పద్ధతిలో రసాయనిక ఎరువుల కంటే సేంద్రియ ఎరువుల వాడటం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాబట్టి సేంద్రియ ఎరువుల ద్వారా భూసారాన్ని పెంచే పద్ధతులను ముందు నుంచే చేపట్టాలి. కింద పేర్కొన్న కనీసం ఏ రెండు పద్ధతులనైనా తప్పకుండా పాటించాలి.

చెరువు మట్టి వేయడం, పెంటపోగు ఎరువు, పచ్చిరొట్ట పైరు, పశు జీవాలు మంద కట్టడం.

శ్రీ పద్ధతిలో 8-12 రోజుల నారును నాటుతారు. కాబట్టి నారుమడి తయారీలో నారు పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎకరం పొలంలో నాటడానికి రెండు కిలోల విత్తనం సరిపోతుంది.

పొలం దున్నడం, దమ్ము చేయడం వంటి పనులకు సంబంధించి మామూలు పద్ధతికి, శ్రీ పద్ధతికి తేడా ఏమీలేదు.

వరి మొక్క నీటిలో కూడా పెరుగుతుంది. అయితే దీనికి తప్పనిసరిగా నీళ్ళు ఉండాలని లేదు. సాధారణంగా రైతులు కలుపును అరికట్టడానికి నీళ్ళు ఎక్కువగా పెట్టి ఉంచుతారు. కాల్వల ప్రాంతాలలో కూడా నీటి దుర్వినియోగం ఎక్కువగా ఉంది. బాగా నీళ్ళు ఉన్న నేలల్లో వరి వేళ్ళు ఆరోగ్యంగా ఉండవు. శ్రీ పద్ధతిలో వరిపొలంలో నీళ్ళు నిలబడేలా పెట్టరు. పొలం తడిచేలా మాత్రమే పెడతారు. నేల సన్నటి నెర్రలు కొడుతున్న దశలో మళ్ళీ నీళ్ళు పెట్టాలి. నేలను బట్టి, వాతావరణం బట్టి ఎన్ని రోజులకు ఒకసారి నీళ్ళు పెట్టాల్సి ఉంటుందో నిర్ణయించుకోవాలి. ఇలా చెయ్యటంవల్ల వరి మొక్క వేళ్లు ఆరోగ్యంగా, లోతుగా, అన్ని వైపులా విస్తరిస్తాయి.

మామూలుగా అధిక దిగుబడి కావాలంటే ఎక్కువ పెట్టుబడులు, ఎక్కువ విత్తనం ఎక్కువ నీరు కావాలని అనుకుంటాం. ఇందుకు విరుద్ధంగా శ్రీ పద్ధతిలో తక్కువ విత్తనం, తక్కువ నీరుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. రసాయనిక ఎరువులు మాని వేసి సేంద్రియ ఎరువులు వాడాలన్నది 'శ్రీ పద్ధతిలో చాలా కీలకమైనది. అప్పుడే దీని ఫలితాలు ఆశించినంతగా ఉంటాయి.

పొలం చదునుగా ఉండాలి. నాటు వేసేటప్పుడు నీళ్లు అసలు ఉండకూడదు.

శ్రీ పద్ధతిలో దూరం దూరంగా నాటడం ముఖ్యం. వరుసకీ వరుసకీ మధ్య, వరుసలో మొక్కకీ మొక్కకీ మధ్య 10 అంగుళాల ఎడం ఉండాలి. (25 x 25 సెం.మీ.) ఈ విధంగా శ్రీ పద్ధతిలో చదరపు మీటరుకి 16 మొక్కలు పడతాయి. అదే సాంప్రదాయ పద్ధతిలో 33-40 కుదుళ్ళు వరకు పెడతారు. ఒక్కొక్క కుదురుకి 2-3 మొక్కలు పెడతారు.

లేత నారు (8-12 రోజులు), ఒక్కొక్క మొక్క నాటడం శ్రీ పద్ధతి ప్రత్యేకత. నారుమడిని జాగ్రత్తగా పెంచటమే కాకుండా నాటు వేయడంలో కూడా ఎంతో జాగ్రత్తను పాటించాలి. మొక్కకి ఎటువ,టి అదురు 'షాక్' తగలకూడదు. నారు మడిలోంచి తీసేటప్పుడు, నాటేటప్పుడు మొక్కకి ఎటువంటి హాని జరగకూడదు.

మామూలు పద్ధతిలో వరి మొక్కను పట్టుకుని నారు పీకుతారు. దీనిని నారు లాగటం అంటారు. శ్రీ పద్ధతిలో నారు మొక్క చాలా చిన్నగా ఉంటుంది. కాబట్టి మందపాటి ఇనుపరేకుని మడిలో అడుగు భాగానికి (3-4 అంగుళాల కింద నుంచి) చొప్పించి నారుని మట్టితోపాటు పైకి లేపాలి.

శ్రీ పద్ధతిలో నాటు చేయడానికి ఎకరానికి 10-15 మంది కూలీలు పట్టవచ్చు. అలవాటు ఉన్న వారైతే ఇంకా తక్కువ మందితోనే నారు వెయ్యవచ్చు.

వరి మొక్క నీటిలో కూడా పెరుగుతుంది. అయితే దీనికి తప్పనిసరిగా నీళ్ళు ఉండాలని లేదు. సాధారణంగా రైతులు కలుపును అరికట్టడానికి నీళ్ళు ఎక్కువగా పెట్టి ఉంచుతారు. కాల్వల ప్రాంతాలలో కూడా నీటి దుర్వినియోగం ఎక్కువగా ఉంది. బాగా నీళ్ళు ఉన్న నేలల్లో వరి వేళ్ళు ఆరోగ్యంగా ఉండవు.

శ్రీ పద్ధతిలో వరిపొలంలో నీళ్ళు నిలబడేలా పెట్టరు. పొలం తడిచేలా మాత్రమే పెడతారు. నేల సన్నటి నెర్రలు కొడుతున్న దశలో మళ్ళీ నీళ్ళు పెట్టాలి. నేలను బట్టి, వాతావరణం బట్టి ఎన్ని రోజులకు ఒకసారి నీళ్ళు పెట్టాల్సి ఉంటుందో నిర్ణయించుకోవాలి. ఇలా చెయ్యటంవల్ల వరి మొక్క వేళ్లు ఆరోగ్యంగా, లోతుగా, అన్ని వైపులా విస్తరిస్తాయి.

దూరంగా నాటడం, సేంద్రియ ఎరువులు నాటడం వల్ల వరి మొక్కలు ఆరోగ్యంగా పెరిగి పురుగులు, తెగుళ్ళు, సహజంగానే తక్కువగా ఉంటాయి. అవసరమైనప్పుడు, లేదా ముందుగానే కొన్ని రకాల కషాయాలు వంటివి పిచికారి చేస్తూ వాటిని సులువుగా అదుపు చేయవచ్చు. చేనుపచ్చగా ఉన్నపుడే గింజ తయారవుతుంది.

●

నార్మన్ డి. లివర్‌గుడ్

చమురు సామ్రాజ్యవాదం

ప్రపంచానికి ఇకముందు ఇంధనం అంటే బొగ్గుకాదని, చమురు, సహజవాయువు మాత్రమేనని బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు శతాబ్దారంభంలోనే గ్రహించాయి. ప్రపంచ చమురు కార్టెల్స్ అయిన స్టాండర్డ్ ఆయిల్, షెల్, బ్రిటిష్ పెట్రోలియం కంపెనీలు ఫ్రాన్స్, హాలెండ్, స్పెయిన్, పోర్చుగల్‌లకు చెందిన వలసలను చేజిక్కించుకునేందుకు పన్నిన వ్యూహం వల్లనే మొదటి ప్రపంచ యుద్ధం వచ్చింది. ఇప్పుడు సామ్రాజ్యవాద యుద్ధ రథం పెట్రోలియం ఉత్పత్తులతో నడుస్తోంది. అందువల్ల చమురుపై ఎవరికి ఆధిపత్యం వస్తే వారు యుద్ధంలో గెలుస్తారు. ఆధిపత్యం లేనివారు ఓడిపోతారు. ఈ ఆధిపత్యమే ప్రపంచాన్ని ఎవరు ఏలుతారన్న విషయాన్ని నిర్ణయిస్తుంది. ఇప్పుడు అధికార చిహ్నం బంగారం కాదు, చమురు.

చమురు సామ్రాజ్యం

1919 నాటికే చమురు సామ్రాజ్యం ఈ ప్రపంచాన్ని ఏలుతోంది. ఈ సామ్రాజ్యం దేశాలు, జాతుల ఆధారంగా ఏర్పడలేదు. ప్రైవేటు చమురు కార్పొరేషన్ల ఆధారంగా ఏర్పడింది. పర్షియన్ గల్ఫ్, ఆగ్నేయాసియా ప్రాంతాల్లోని చమురును నియంత్రించే మూడు పెద్ద చమురు సంస్థలు, సోవియట్ యూనియన్‌లోని భారీ చమురు నిల్వలను చేజిక్కించుకోవాలని చూశాయి. రష్యాపై దండెత్తి విజయం సాధిస్తాయనే ఆశతో అవి జర్మనీ, ఇటలీ, జపాన్‌లోని ఫాసిస్టు శక్తులను ఆర్థికంగా పెంచి పోషించాయి. ముందు ఫాసిస్టు శక్తులు రష్యాను స్వాధీనం చేసుకుంటే ఆ తరువాత జర్మనీ, ఇటలీ, జపాన్‌లను ఓడించి రష్యాలోని చమురు నిల్వలను తాను చేజిక్కించుకోవాలని చమురు సిండికేట్ ప్రణాళిక వేసింది. బ్రిటిష్ పర్షియన్ చమురు సిండికేట్ చేతిలో ఉన్న పర్షియన్ గల్ఫ్ చమురు నిల్వలనూ, రాయల్‌డచ్ షెల్ ఆధీనంలోని ఆగ్నేయాసియా చమురు నిల్వలనూ చేజిక్కించుకోడానికి రాక్ ఫెల్లర్ గ్రూపు ప్రణాళిక వేసుకుంది. ఆ విధంగా రెండవ ప్రపంచ యుద్ధం వెనుక చమురు సిండికేట్ల చమురు సామ్రాజ్యాల విస్తరణకాంక్ష దాగి ఉంది.

జపాన్‌కు చమురు సరఫరాను రద్దుచేస్తూ అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ సంతకం చేయడమే 1941 జులైలో అమెరికా రెండో ప్రపంచ యుద్ధంలోకి ప్రవేశించడానికి కారణమైంది. ఫ్రెంచ్ ఆధీనంలోని ఇండో చైనాపై జపాన్ దాడికి ప్రతీకారంగా అమెరికా అధ్యక్షుడు ఈ చర్య తీసుకొన్నాడు.

చమురు సరఫరా నిలిపివేయాలన్న రూజ్‌వెల్ట్ నిర్ణయంతో జపాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో తమకు గనుక చమురు సరఫరా కొనసాగించకపోతే పసిఫిక్ ప్రాంతంలో ఉన్న అమెరికా స్థావరాలపై దాడి చేస్తామని జపాన్ దౌత్య మార్గాల ద్వారా 1941 నవంబర్ చివరిలో రాతపూర్వకంగా ఒక యుద్ధ హెచ్చరిక పంపింది. ఈ హెచ్చరికను ఉపేక్షించిన అమెరికా ఎటువంటి సమాధానమూ ఇవ్వలేదు. రెండు వారాల తర్వాత పెరల్ హార్బర్‌లో ఆగి ఉన్న అమెరికా నౌకలపై జపాన్ బాంబులు వేసింది. దాంతో అమెరికా రెండో ప్రపంచ యుద్ధంలోకి దిగింది.

మూడు పెద్ద చమురు సంస్థలు పథకం వేసినట్లుగా 1939, 40లలో జర్మనీ, ఇటలీలు రష్యాపై దాడి చేయలేదు. ఎందుకంటే వారి పథకం మరోవిధంగా ఉంది. సూయజ్ కాలువను గుప్పిట్లో పెట్టుకుని, చమురు రవాణా చేజిక్కించుకోడానికి జర్మన్ సైనిక జనరల్ రొమెల్ తన సైన్యాన్ని ఉత్తర ఆఫ్రికా గుండా అటువైపై నడిపించాడు. సూయజ్ కాలువ తరువాత పర్షియా గుండా ప్రయాణించి బ్రిటిష్-పర్షియన్ చమురు క్షేత్రాలను బ్రిటన్ నుండి స్వాధీనం చేసుకోవాలని రొమెల్ ప్రణాళిక వేశాడు. మరోవైపు 1939లో రష్యాపై దాడి విఫలమైన తరువాత జపాన్ తన మార్గం మార్చుకుంది. ఆగ్నేయాసియాపై దాడిచేసి రాయల్ డచ్ షెల్ చమురు స్టాకులన్నిటినీ చేజిక్కించుకుంది. 1945లో జపాన్ ఓటమి తరువాత ఈ రాయల్ డచ్‌కు చెందిన చమురు క్షేత్రాల్లో అత్యధికం రాక్‌ఫెల్లర్‌కు చెందిన స్టాండర్డ్ ఆయిల్ నియంత్రణలోకి వచ్చాయి.

1939 నాటికి రొమానియాలోని చమురు నిల్వలను స్వాధీనం చేసుకోవాలని, తద్వారా తాను చమురు స్వయం సమృద్ధి సాధించాలని హిట్లర్ భావించాడు. ఆయన అనుకున్నట్లే జరిగింది. తదుపరి 1941 నాటికి పర్షియా, 1942 నాటికి రష్యా చమురు నిల్వలను జర్మనీ జనరల్ రొమెల్ స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. అప్పుడు మాత్రమే అమెరికాతో యుద్ధం చేయడానికి

సరిపోయినంత చమురు హిట్లర్‌కు అందుబాటులో ఉంటుంది. అయితే పెరల్ హార్బర్‌పై దాడిచేసిన వారం లోపే అమెరికాపై యుద్ధం ప్రకటించడానికి హిట్లర్‌ను జపాన్ అంగీకరింపచేసింది. రష్యాపై జపాన్ దాడికి దిగితే తాను అమెరికాపై యుద్ధానికి దిగుతానని హిట్లర్ షరతు పెట్టాడు. ఈ షరతుకు జపాన్ అంగీకరించడంతో అమెరికాపై హిట్లర్ యుద్ధానికి దిగాడు. ఆ విధంగా జపాన్ దాడుల నుండి రష్యా సైనికులు ఆత్మరక్షణలో పడితే రష్యాను తాను ఓడించడం సులువవుతుందని హిట్లర్ భావించాడు. అయితే హిట్లర్ అనుకున్నట్లు జరగలేదు. రష్యాపై దాడి చేయడంలో జపాన్ విఫలమయింది. హిట్లర్ సేనలను రష్యా తిప్పికొట్టింది. దీంతో హిట్లర్‌కు చమురు నిల్వల కొరత ఏర్పడింది. రొమేనియాలో ఉన్న చమురు నిల్వలు ఒకేసారి రెండు వైపులా యుద్ధం చేయడానికి జర్మనీకి సరిపోవు. దీంతో హిట్లర్‌కు చమురు నిల్వల కొరత ఏర్పడింది. దీంతో జర్మనీ యుద్ధ యంత్రం వేగం తగ్గింది.

రెండవ ప్రపంచ సంగ్రామంలో జర్మనీ చేసిన రెండవ పెద్ద యుద్ధం బల్జ్ యుద్ధం. ముందుకు వస్తున్న అమెరికా బ్రిటిష్ సేనలపై దాడిచేసి వాటిని ఓడించి, వాటి చమురు నిల్వలను స్వాధీనం చేసుకోవాలని జర్మన్ ఫీల్డ్ మార్షల్ జనరల్ వాన్ రుండ్ స్టెడ్ భావించాడు. అదే జరిగితే జర్మనీ యుద్ధ ప్రయత్నాలకు తగినంత చమురు అందేది. అయితే జనరల్ ఐసన్ హోవర్ అమెరికా, బ్రిటన్‌ల చమురు నిల్వలను తగులబెట్టించాడు. దాంతో జర్మనీ ఓడిపోయింది.

రెండో ప్రపంచయుద్ధం ముగిసే నాటికి 'బ్రిటిష్ పర్షియన్ ఆయిల్ కంపెనీ' ఇరాన్‌లోని అత్యధిక చమురు బావులపై నియంత్రణ కలిగి ఉంది. హిట్లర్ నాజీ 'ఆర్యజాతి' ఉద్యమంలో పొత్తుపెట్టుకుంటున్నట్లు పర్షియన్లు బాహాటంగా ప్రకటించారు. జర్మనీ జనరల్ 'రొమెల్' ఆఫ్రికా గుండా సైన్యాలు నడిపించి, బ్రిటిష్ వలస పాలన నుండి తమను విముక్తి చేస్తాడని పర్షియన్లు ఆశించారు. చివరికి వారు హిట్లర్ మెప్పుకోసం పర్షియా అన్న తమ దేశం పేరును ఆర్యన్‌గా మార్చుకున్నారు. (ఆర్యన్ పార్శీ భాషలో ఇరాన్ అయింది). కానీ వారి ఆశలు ఫలించలేదు. పర్షియన్లను రక్షించడంలో జర్మనీ విఫలమయింది.

గల్ఫ్ చమురుపై ఆధిపత్యం

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత గల్ఫ్ చమురుపై ఆధిపత్యం కోసం అమెరికా బరితెగించింది. బ్రిటన్ నుండి పర్షియన్ గల్ఫ్ ఆయిల్‌ను చేజిక్కించుకునేందుకు 1954లో అమెరికా కుట్రద్వారా ఇరాన్ ప్రభుత్వాన్ని కూల్చేసింది. అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రోజ్‌వెల్ట్ మేనల్లుడైన కెర్మిట్ రూజ్‌వెల్ట్ నాయకత్వంలో సిఐఎ గూఢచారులు ఇరాన్ ప్రభుత్వాన్ని కూలదోసి అక్కడ అమెరికాకు అనుకూలుడైన 'షా'ను అధికారంలో కూర్చోబెట్టారు. 'షా' బ్రిటిష్ వాళ్లను దేశం నుండి వెళ్లగొట్టాడు. దాంతో అప్పటివరకు బ్రిటన్ ఆధీనంలో ఉన్న బ్రిటిష్-పర్షియన్ పెట్రోలియం బావులు రాక్‌ఫెల్లర్‌కు చెందిన స్టాండర్డ్ ఆయిల్ నియంత్రణలోకి వచ్చాయి.

రాక్‌ఫెల్లర్‌కు సామంత రాజులా ఉన్న ఆర్మండ్ హామ్మర్‌కు చెందిన ఆక్సిడెంటల్ పెట్రోలియం కంపెనీ 1950వ దశకంలో ఇరాన్ గుండా ఒక చమురు పైపులైన్ నిర్మించింది. ఈ పైపులైన్ గుండా ఇరాన్ చమురునే కాకుండా, రష్యా నుండి దిగుమతి చేసుకున్న చమురును కూడా స్టాండర్డ్ ఆయిల్ సంస్థ ప్రపంచ మార్కెట్లలో అమ్మింది.

1979లో అమెరికా తొత్తు ఇరాన్ షాకు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగింది. స్టాండర్డ్ ఆయిల్ మద్దతుతో అధికారం చెలాయిస్తున్న ఇరాన్ షాను బ్రిటిష్ మద్దతుదారులు అధికారం నుండి దించి ఆయతుల్లా ఖోమైనీకి పట్టం కట్టారు. దాంతో అమెరికా ప్రతీకార చర్యలకు దిగింది. తమ దేశంలో ఉన్న 790 కోట్ల డాలర్ల ఇరాన్ ఆస్తులను స్వాధీనంలోకి తీసుకుంటామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించింది. రాక్‌ఫెల్లర్ ఒత్తిడి వల్లనే అమెరికా ప్రభుత్వం ఈ చర్యకు పూనుకుంది. అయితే దీనికి ప్రతిగా రాక్‌ఫెల్లర్‌కు చెందిన స్టాండర్డ్ ఆయిల్‌ను బ్లాక్ మెయిల్ చేసేందుకు ఇరాన్ పూనుకుంది. 1979 నవంబర్ 4న ఇరాన్ టెర్రరిస్టులు 65 మంది అమెరికన్లను బందీలుగా పట్టుకొన్నారు. సుదీర్ఘంగా సాగిన చర్చల అనంతరం రాక్‌ఫెల్లర్ మద్దతుతో అధ్యక్షుడిగా కొనసాగుతున్న జిమ్మీ కార్టర్, 1981 జనవరి 20వ తేదీన ఇరాన్ ఆస్తులకు సంబంధించిన 790 కోట్ల డాలర్లను అమెరికా ఖాతా నుండి ఇరాన్ ఖాతాకు తరలించేందుకు అంగీకరించాడు.

1988 జనవరి 27న రాక్‌ఫెల్లర్‌కు చెందిన స్టాండర్డ్ ఆయిల్, బ్రిటిష్ పెట్రోలియం కంపెనీలో విలీనం అవుతున్నట్లు వాల్‌స్ట్రీట్ పత్రికలో ప్రకటన వచ్చింది. వాస్తవానికి ఇది విలీనం కాదు. స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ, బ్రిటిష్ ఆయిల్‌ను కొనేసింది. విలీనమైన కొత్త కంపెనీకి బిపి-అమెరికా అని పేరుపెట్టారు. గత 13 ఏళ్ల కాలంలో బిపి అమెరికా అనేక చిన్నా చితకా కంపెనీలను తనలో విలీనం చేసుకుంది. 1911లో అమెరికా ప్రభుత్వ నిర్ణయంతో స్టాండర్డ్ ఆయిల్ నుండి విడిపోయిన చిన్న చిన్న ఆయిల్ కంపెనీలన్నింటినీ తిరిగి బిపి-అమెరికా తనలో విలీనం చేసుకుంది. ఈ కంపెనీని ఇప్పుడు బిపి-అమోకో (BP-AMOCO) అని పిలుస్తున్నారు. అయితే ఈ వాస్తవాలు ప్రపంచంలో కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఇప్పుడు బ్రిటిష్ ప్రధాని టోనిబ్లెయిర్ తీవ్రవాదంపై యుద్ధానికి (వాస్తవానికిది కాస్పియన్ సముద్రం, ఇరాకీ ఆయిల్ కోసం యుద్ధం) అధికార ప్రతినిధిలా ఎందుకు వ్యవహరిస్తున్నాడో దీన్ని బట్టే అందరూ అర్థం చేసుకోవచ్చు.

అమెరికా, బ్రిటన్‌లు చమురు కోసం ప్రపంచవ్యాప్తంగా జరిపిన, జరుపుతున్న యుద్ధాలను తర్వాత వ్యాసంలో చదవండి. ●

నార్మన్ డి. లివర్‌గుడ్

చమురు కోసమే ఈ యుద్ధాలు

ఇప్పుడు అమెరికా, బ్రిటన్‌లు ప్రపంచ ఇంధన వనరులపై పూర్తి పట్టు సాధించేందుకు కొత్త సామ్రాజ్యవాద వ్యూహంతో పనిచేస్తున్నాయి. తాము దాడిచేయదలచుకున్న దేశంలోని ప్రభుత్వానికి ముందుగా ఆయుధాలు సరఫరా చేస్తాయి. (ఉదాహరణకు పనామా, ఇరాక్, యుగోస్లావియా/ కొసావో, ఆఫ్ఘనిస్తాన్, సౌదీ అరేబియా) తరువాత ఆ ప్రభుత్వాల వల్ల ప్రపంచానికి ప్రమాదం ఉందని ప్రచారం చేసి వాటిపై యుద్ధాలు చేస్తారు. (ఉదాహరణకు పనామాపై దాడి, గల్ఫ్ యుద్ధం, కొసావో యుద్ధం, అఫ్ఘనిస్తాన్ యుద్ధం). యుద్ధానంతరం ఆ దేశాల్లో సామ్రాజ్యవాద మిలటరీ బలగాలు శాశ్వతంగా తిష్టవేస్తాయి. అక్కడి నుండి పక్క దేశాల్లోని ఇంధన వనరులను అదుపుచేస్తాయి. పూర్తి స్థాయి ఆధిపత్యం అనే సిద్ధాంతంపై ప్రస్తుత అమెరికా విదేశాంగ విధానం సాగుతోంది. ప్రపంచంలో ఎక్కడైనా ఆర్థిక, రాజకీయ, సైనిక పరిణామాలను అమెరికా నియంత్రించాలనుకొంటోంది.

ఉగ్రవాదంపై యుద్ధం

ఈ కొత్త వ్యూహం పనామాపై దాడితో ప్రారంభమయింది. తరువాత గల్ఫ్ యుద్ధం సృష్టించబడింది. దీనికి కొనసాగింపే బాల్కన్స్‌పై ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో సాగిన యుద్ధం, ప్రస్తుతం ఇది కొత్తగా ఉగ్రవాదంపై యుద్ధాల (ఆఫ్ఘనిస్తాన్, ఫిలిప్పిన్స్, ఇరాక్) రూపంలో సాగుతోంది. 2001, జనవరి 20న అమెరికా రక్షణ కార్యదర్శి డొనాల్డ్ రమ్స్‌ఫెల్డ్ ఒక ప్రకటన చేస్తూ ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు మరో 15 దేశాల్లో అమెరికా సైన్యాన్ని మోహరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పాడు. అఫ్ఘనిస్తాన్‌లో ప్రారంభమయిన ఉగ్రవాదంపై యుద్ధం వాస్తవానికి కాస్పియన్ సముద్ర పరిధిలోని చమురును కైవసం చేసుకునేందుకేనని అమెరికా, బ్రిటన్‌లకు బాగా తెలుసు.

కొసోవో గుండా పశ్చిమ యూరోపియన్ దేశాలకు కాస్పియన్ సముద్ర చమురును తీసుకెళ్లే పైప్‌లైన్ నిర్మించేందుకే ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో యుగోస్లావియాలో యుద్ధం జరిగింది. ఐఎంఎఫ్ నిబంధనలను యుగోస్లావియా తిరస్కరించినప్పటి నుండి ఆ దేశాన్ని అస్థిరపరచడానికి జర్మనీ, అమెరికా ప్రణాళికా బద్ధంగా ప్రచారం చేశాయి. యుగోస్లావియాపై యుద్ధంలో అఫ్ఘనిస్తాన్‌కు చెందిన మిలిటెంట్లనూ వాడుకున్నారు. ఫలితంగా కొసావో అమెరికా మిలటరీ స్వాధీనంలోకి వచ్చింది.

కాస్పియన్ సముద్రతీర ప్రాంతంలో దాదాపు 20,600 కోట్ల బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయని అంచనా. మొత్తం ప్రపంచంలో ఉన్న చమురు నిల్వల్లో ఇది 16 శాతం. సౌదీ అరేబియాలో 26,100 కోట్ల బ్యారెళ్లు ఉండగా అమెరికా స్వంతంగా 2,200 కోట్ల బ్యారెళ్ల నిల్వలు కలిగిఉంది. తక్కువలో తక్కువగా లెక్కించినా కాస్పియన్ సముద్ర తీరప్రాంతంలోని చమురు నిల్వల విలువ దాదాపు 3,00,000 కోట్ల డాలర్లుంటుంది. మరోవైపు కకాసస్‌లో కొత్త చమురు, సహజ వాయువుల నిల్వలు బయటపడ్డాయి. దీంతో సౌదీ అరేబియాలో

కాస్పియన్ సముద్రతీర ప్రాంతంలో దాదాపు 20,600 కోట్ల బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయని అంచనా. మొత్తం ప్రపంచంలో ఉన్న చమురు నిల్వల్లో ఇది 16 శాతం. సౌదీ అరేబియాలో 26,100 కోట్ల బ్యారెళ్లు ఉండగా అమెరికా స్వంతంగా 2,200 కోట్ల బ్యారెళ్ల నిల్వలు కలిగిఉంది. తక్కువలో తక్కువగా లెక్కించినా కాస్పియన్ సముద్ర తీరప్రాంతంలోని చమురు నిల్వల విలువ దాదాపు 3,00,000 కోట్ల డాలర్లుంటుంది.

కొత్త వ్యవస్థను సృష్టించాలని స్టాండర్డ్ ఆయిల్ భావిస్తోంది. అందుకోసం పశ్చిమాసియాలో తమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక కొత్త కేంద్రాన్ని ఏర్పరుచుకోవాలి. అందుకోసమే ఇరాక్‌పై యుద్ధం!

కాస్పియన్ సముద్రతీర ప్రాంతంలో భారీ ఎత్తున చమురు నిల్వలు ఉన్నాయని 1970 దశకం చివర్లో కనుగొన్న సోవియట్ యూనియన్, హిందు మహాసముద్ర ఓడ రేవుల్లోకి చమురును తరలించేందుకు అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మీదుగా పైప్‌లైన్‌ను నిర్మించాలని భావించింది. సోవియట్ నిర్మించతలపెట్టిన పైప్‌లైన్ ప్రమాదమని గ్రహించిన స్టాండర్డ్ ఆయిల్ అమెరికా ప్రభుత్వాన్ని ప్రభావితం చేసింది. ఒసామా బిన్‌లాడెన్‌తో సహా టెర్రరిస్టు గ్రూపులన్నింటికీ అమెరికా గూఢచారి సంస్థ సిఐఏ శిక్షణనిచ్చి ఆయుధాలు సరఫరాచేసింది. 1980 దశకం చివర్లో సోవియట్ యూనియన్ అఫ్ఘనిస్తాన్ నుండి వెనక్కు వెళ్లిపోయింది.

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తరువాత సోవియట్ రిపబ్లిక్కులలోని అన్ని దేశాలకూ చమురు, గ్యాస్ సరఫరాను రష్యా నియంత్రించింది. రష్యా ఆధిపత్యాన్ని గ్రహించిన మాజీ సోవియట్ రిపబ్లిక్కులు – తుర్కుమిస్తాన్, కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్, కిర్గిజిస్తాన్‌లు పశ్చిమ దేశాల కంపెనీలను సంప్రదించడం ప్రారంభించాయి.

మధ్యప్రాచ్యం

బాల్కన్స్ నుండి ప్రారంభమై మాజీ సోవియట్ రిపబ్లిక్‌లను, దక్షిణాసియా దేశాలనూ నియంత్రించాలని అమెరికా ప్రభుత్వంతో కలిసి స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ కుట్ర పన్నుతోంది. ఉజ్బెకిస్తాన్‌లో ఇప్పటికే అమెరికా శాశ్వత మిలటరీ కార్యక్రమాలను సాగిస్తోంది. మధ్యప్రాచ్యం, దక్షిణాసియా ప్రాంతాల్లోని చమురు నిల్వలను నియంత్రించడం, మాజీ సోవియట్‌ను నిలువరించడం. ఈ రెండూ అమెరికా ప్రతిపాదించిన ఉగ్రవాదంపై యుద్ధ వ్యూహం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ వ్యూహం అమలుకు అఫ్ఘనిస్తాన్ తమ చేతుల్లో ఉండటం అమెరికా, బ్రిటన్‌లకు అవసరం.

చైనా, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్ సభ్య దేశాలుగా గల షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ)లో రష్యా కూడా చేరింది. షాంఘై గ్రూపులో రష్యా ఉండటం వల్ల మధ్య ఆసియాలో అది శక్తివంతమైన కూటమిగా మారింది. తమ దేశాల్లోని చమురు క్షేత్రాలను అమెరికా బ్రిటన్‌ల నుండి రక్షించుకోవడం కోసమే ఈ దేశాలు షాంఘై గ్రూపుగా ఏర్పడ్డాయి.

అఫ్ఘనిస్తాన్ కేంద్రంగా

రష్యా, చైనా భారత్ తదితర దేశాల నుంచి ఎటువంటి వ్యతిరేకత వచ్చినప్పటికీ లెక్కచేయకుండా దక్షిణాసియా, మధ్య ప్రాచ్యంపై ఆధిపత్యం చెలాయించాలని అమెరికా, బ్రిటన్‌లు నిర్ణయించుకున్నాయి. దీనికి అవసరమైన కార్యక్రమాలు సాగించడానికి వాటికి అఫ్ఘనిస్తాన్ కేంద్రంగా ఉపయోగపడుతోంది. (ఇరాక్, అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్యలో ఇరాన్ ఉండబట్టే ఇప్పుడు ఆ దేశాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకున్నారని గమనించాలి.) ఈ ప్రాంతాన్ని జయించిన తరువాత శాశ్వత మిలటరీ స్థావరాలను ఏర్పరిచి తుర్క్‌మెనిస్తాన్, అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ గుండా పైప్‌లైన్ నిర్మించి ఏసియాన్ మార్కెట్‌కు పెట్రోలియంను తరలిస్తారు.

'స్టాండర్డ్ ఆయిల్' కంపెనీ ప్రయోజనాలను రక్షించడంలో అగ్రభాగాన ఉండే 'యూనోకాల్' సంస్థ అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ గుండా హిందూ మహాసముద్రంలోకి ఉత్తర–దక్షిణ పైప్‌లైన్ నిర్మించేందుకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. సెంట్రల్ ఆసియా గ్యాస్ సంస్థలో 46.5 శాతం వాటాలు కల్గిన 'యూనోకాల్' కాలిఫోర్నియా నుండి పనిచేస్తోంది. ఇది అఫ్ఘనిస్తాన్ గుండా గ్యాస్‌పైప్‌లైన్ నిర్మించాలని చాలా ఏళ్లు ప్రయత్నం చేసి కుదరకపోవడంతో 1998లో నిరాశతో మానుకుంది. దాదాపు 190 కోట్ల డాలర్ల ఖర్చుతో తుర్క్‌మెనిస్తాన్‌లోని దౌలతాబాద్

వియత్నాంలో...

వియత్నాం సముద్రతీరంలో పెద్ద ఎత్తున చమురు నిక్షేపాలున్నాయని రెండో ప్రపంచ యుద్ధం ముగిసేనాటికే రాక్‌ఫెల్లర్‌కు చెందిన స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ తెలుసుకుంది. వియత్నాం యుద్ధకాలంలో అమెరికా యుద్ధయంత్రాన్ని తెలివిగా ఉపయోగించుకున్న ఈ కంపెనీ ఒకవైపు యుద్ధం జరుగుతుండగా సీస్మిక్ టెక్నాలజీని ఉపయోగించుకుని సముద్ర తీరంలో చమురు నిక్షేపాలు ఎక్కడెక్కడున్నాయో కనిపెట్టడం ప్రారంభించింది. ఇరవయ్యేళ్ల యుద్ధం తరవాత, లక్షలాది మంది వియత్నాం పౌరులు, 57,000 మంది అమెరికన్లు చనిపోయిన తరువాత స్టాండర్డ్ ఆయిల్ కంపెనీకి కావలసిన సమాచారం లభించడంతో యుద్ధం ముగిసింది. నెల్సన్ రాక్‌ఫెల్లర్‌కు పెర్సనల్ సెక్రటరీగా పనిచేసిన హెన్రీ కిసింజర్ అమెరికా తరఫున వియత్నాం–పారిస్ శాంతి చర్చల్లో పాల్గొన్నాడు. ఈ బేరం చేసినందుకు ఆయనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చింది. విశేషమేమిటంటే యుద్ధానంతరం వియత్నాం ప్రభుత్వం తన దేశ సముద్ర తీరంలోని చమురును వెలికి తీయడానికి అనేక కంపెనీలకు కాంట్రాక్టులు ఇస్తే వాటిలో ఒక్క స్టాండర్డ్ ఆయిల్ కాంట్రాక్టు తీసుకున్న క్షేత్రాల్లో మాత్రమే చమురు లభించింది. మిగిలిన కంపెనీలు అన్వేషించిన ప్రాంతాల్లో చమురు లభించలేదు. కారణం వియత్నాం యుద్ధకాలంలోనే స్టాండర్డ్ ఆయిల్ సీస్మిక్ టెక్నాలజీతో అన్వేషణ జరిపేసింది.

కొసోవో గుండా పశ్చిమ యూరోపియన్ దేశాలకు కాస్పియన్ సముద్ర చమురును తీసుకెళ్లే పైప్‌లైన్ నిర్మించేందుకే ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో యుగోస్లావియాలో యుద్ధం జరిగింది. ఐఎంఎఫ్ నిబంధనలను యుగోస్లావియా తిరస్కరించినప్పటి నుండి ఆ దేశాన్ని అస్థిరపరచడానికి జర్మనీ, అమెరికా ప్రణాళికా బద్ధంగా ప్రచారం చేశాయి. యుగోస్లావియాపై యుద్ధంలో అఫ్ఘనిస్తాన్‌కు చెందిన మిలిటెంట్లనూ వాడుకున్నారు. ఫలితంగా కొసావో అమెరికా మిలటరీ స్వాధీనంలోకి వచ్చింది.

నుండి పాకిస్తాన్‌లోని ముల్తాన్ వరకు దాదాపు 1,271 కిలో మీటర్ల పొడవునా ఈ పైప్‌లైన్‌ను నిర్మించాలనుకున్నారు. మరో 60 కోట్ల డాలర్లు ఖర్చుచేస్తే చమురుకోసం తహతహ లాడుతున్న భారత్‌కు కూడా ఈ పైప్‌లైనును పొడిగించవచ్చని భావించారు.

అఫ్ఘనిస్తాన్ మొత్తాన్ని తాలిబన్లు నియంత్రించలేరని 'యూనోకాల్' సంస్థ నిర్ధారణకు వచ్చింది. ఉత్తర-దక్షిణ పైప్‌లైన్ నిర్మాణ ప్రాజెక్టుకు స్థిరమైన రాజకీయ వాతావరణాన్ని కూడా వారు కల్పించలేరని గ్రహించింది. దాంతో అది తాలిబాన్లతో చేసుకున్న ఒప్పందాన్ని 1988లో రద్దు చేసుకుంది. ఇక అఫ్ఘనిస్తాన్‌పై ఆధిపత్యం కోసం అమెరికా ప్రభుత్వంపై స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ ఒత్తిడి తెచ్చి 'ఉగ్రవాదంపై యుద్ధం' ప్రారంభించింది. ఆ విధంగా అఫ్ఘనిస్తాన్ 'స్టాండర్డ్ ఆయిల్' వశమైంది. నిజానికి అఫ్ఘనిస్తాన్‌లో 'ఉగ్రవాద వ్యతిరేక యుద్ధం' ఎంతగా నవ్వుల పాలయిందంటే అక్కడ ఇప్పటికీ యుద్ధ ప్రభువులే దేశాన్ని పాలిస్తున్నారు. అఫ్ఘనిస్తాన్‌ను నియంత్రించేందుకు జార్జి బుష్ ప్రభుత్వం తన స్వంత మనిషైన కర్జాయ్‌ని నియమించింది. కర్జాయ్ అఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడిగా కన్నా అమెరికా సేవకుడిగానే బాగా పనిచేసాడు. ఖర్జాయ్ గతంలో 'యునోకాల్' సంస్థ సలహాదారు. తుర్కమెనిస్తాన్ నుండి పశ్చిమ అఫ్ఘనిస్తాన్ మీదుగా పాకిస్తాన్ వరకు సెంట్రల్ ఆసియా గ్యాస్ సంస్థ తలపెట్టిన పైపులైన్‌కు సంబంధించి తాలిబన్‌తో జరిపిన చర్చల్లో ఖర్జాయ్ 'యూనోకాల్'కు ప్రముఖ సలహాదారుగా వ్యవహరించాడు. అఫ్ఘనిస్తాన్‌లో తమ మిలటరీ బలగాలు కొనసాగుతాయని అధ్యక్షుడు బుష్ ప్రకటించాడు. దీనర్థం ఐక్యరాజ్యసమితి సేనలు పారామిలటరీ పోలీసు సేనలు అందిస్తే అమెరికా సేనలు ఉత్తర -దక్షిణ పైప్‌లైన్ నిర్మాణానికి రక్షణగా నిలుస్తాయన్న మాట.

ఇరాక్‌పై దాడి

ప్రస్తుతం అఫ్ఘనిస్తాన్‌లో 'ఉగ్రవాదంపై యుద్ధం' ముగిసింది. ఉజ్బెకిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌లో అమెరికా శాశ్వత సైనిక స్థావరాలను ఏర్పాటు చేసింది. తరువాత 'స్టాండర్డ్ ఆయిల్' ప్రభావంలోని అమెరికా ప్రభుత్వం చేయాల్సిందేమిటి? ఏ దేశాలను అదుపులోకి తీసుకుంటే ప్రపంచ చమురుమీద అధికారం వస్తుంది? ఇరాక్? సిరియా? ఇరాన్? దక్షిణ అమెరికా? విశేషమేమిటంటే ఉగ్రవాద దేశాలుగా అమెరికా ముద్రవేసిన వాటిలో ఈ దేశాలన్నీ ఉన్నాయి.

ప్రస్తుత బుష్ తండ్రి సీనియర్ జార్జిబుష్ 1991లో జరిపిన గల్ఫ్‌యుద్ధం ఫలితంగా దక్షిణ ఇరాక్‌లోని రుమైలా చమురు బావులు అమెరికా అధీనంలోకి వచ్చాయి. దాంతో ఆయన కువైట్ సరిహద్దులను ఇరాక్‌లోకి జరిపించాడు. దీనివల్ల స్టాండర్డ్ ఆయిల్ అదుపులో ఉన్న కువైట్ చమురు ఉత్పత్తి రెండింతలు పెరిగింది. ఇరాక్ పశ్చిమ ఎడారిలో ఇటీవలే చమురు నిల్వలు కనుగొన్నారు. దీంతో ఇరాక్‌లో సౌదీ అరేబియా కన్నా ఎక్కువ చమురు నిల్వలున్నట్లు తేలింది. 2003లో అమెరికా దాడిచేయడానికి ముందు ఇరాక్ రోజుకు 30 లక్షల బ్యారెల్ల చమురు ఉత్పత్తి చేసేది. దీంట్లో అత్యధిక భాగం ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణ కార్యక్రమం ద్వారా ప్రపంచ మార్కెట్‌కు చేరేది. సద్దాం హుస్సేన్ సిరియాకు చమురు ఎగుమతి చేసేవాడు. దాన్ని సిరియా తిరిగి ప్రపంచ మార్కెట్‌లో అమ్మేది. సిరియా చమురును కొనుగోలు చేసే అత్యధిక కస్టమర్లలో అమెరికా ఒకటని, సల్ఫర్ శాతం తక్కువ గల ఇరాకీ చమురును అమెరికా ఇష్టపడుతుందని 'మిడిల్ ఈస్ట్ ఎకనమిక్ న్యూస్' పత్రిక పేర్కొంది. ఐక్యరాజ్య సమితి కళ్లుగప్పి సిరియా, టర్కీ, జోర్డాన్‌లకు చమురును స్మగుల్ చేసి అమ్ముకోవడం ద్వారా ఇరాక్ ఏడాదికి 15 కోట్ల డాలర్ల

ప్రస్తుతం అఫ్ఘనిస్తాన్‌లో 'ఉగ్రవాదంపై యుద్ధం' ముగిసింది. ఉజ్బెకిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌లో అమెరికా శాశ్వత సైనిక స్థావరాలను ఏర్పాటు చేసింది. తరువాత 'స్టాండర్డ్ ఆయిల్' ప్రభావంలోని అమెరికా ప్రభుత్వం చేయాల్సిందేమిటి? ఏ దేశాలను అదుపులోకి తీసుకుంటే ప్రపంచ చమురుమీద అధికారం వస్తుంది? ఇరాక్? సిరియా? ఇరాన్? దక్షిణ అమెరికా? విశేషమేమిటంటే ఉగ్రవాద దేశాలుగా అమెరికా ముద్రవేసిన వాటిలో ఈ దేశాలన్నీ ఉన్నాయి.

ఆదాయాన్ని పొందగలిగింది.

2001 సెప్టెంబర్ ప్రారంభంలో ఇరాక్‌నూ 'తీవ్రవాదంపై యుద్ధం' జాబితాలో చేర్చుతామని బుష్ ప్రభుత్వం బెదిరించింది. ఇరాక్‌పై దాడి జరిపితే అప్పటికే ఆ దేశంలో తమ వస్తువులనూ, సేవలనూ అమ్ముకొని కోట్లు గడిస్తున్న హాలీబర్టన్, జి.ఇ. మొదలైన కంపెనీల సంగతేంటనే ప్రశ్న ముందుకొచ్చింది. హాలీబర్టన్ అమెరికా ఉపాధ్యక్షుడు డిక్ చెనీకి చెందిన కంపెనీ అన్న విషయం అందరికీ తెలిసిందే. సద్దాం హుస్సేన్‌ను తొలగించడంలో అమెరికాకు మరో సమస్య ఉంది. సద్దాం బూచిని చూపించి అమెరికా అరేబియా ప్రాంతంలో అనేక సైనిక స్థావరాలు నెలకొల్పింది. ఇప్పుడు సద్దాంను తొలగిస్తే ఆ షేక్‌లంతా ఇంక మాకు అమెరికా స్థావరాలతో పనేమిటి అని అంటారు. వీటన్నింటినీ సర్దుబాటు చేసినాకే అమెరికా-బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇరాక్‌పై దాడిచేశారు.

అమెరికా దాడికి ముందు సద్దాం హుస్సేన్ తన దేశంపై ఉన్న ఐక్యరాజ్యసమితి ఆంక్షలను తొలగించుకునేందుకు చాలా ప్రయత్నించాడు. దీనికోసం బెహరైన్, కువైట్, ఒమన్, ఖతర్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్యదేశాలుగా ఉన్న గల్ఫ్ అరబ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి)తో సత్యసంబంధాలు కొనసాగించేందుకు తహతహలాడాడు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఇరాక్‌కు మిత్రుడిగా వ్యవహరించే రష్యా ఇరాక్‌పై ఆంక్షల సమస్యను ఒక కొలిక్కి తీసుకు రావాలని కోరింది. ఇరాక్‌లో మోహరించిన అమెరికా సైన్యాలనూ ఉపసంహరించాలని కోరింది. ఇరాక్‌పై అమెరికా సైనిక చర్యలను వ్యతిరేకిస్తామని ప్రకటించింది. దీనికి బలమైన కారణమే ఉంది.

ఇరాక్‌లోని పశ్చిమ కుర్నా చమురు నిల్వలను అభివృద్ధి చేసేందుకు రష్యాకు చెందిన 'ల్యూక్ ఆయిల్' అనే చమురు కంపెనీ రెండు రష్యా ప్రభుత్వ ఏజెన్సీలూ 23 ఏళ్ల ఒప్పందం కుదుర్చుకున్నాయి. దాదాపు 2,000 కోట్ల డాలర్ల విలువచేసే ఈ ఒప్పందంలో సగభాగం ల్యూక్‌ఆయిల్ కంపెనీకి, పావుభాగం ఇరాక్‌కు, పావుభాగం రష్యా ప్రభుత్వ ఏజెన్సీలకూ లభిస్తుంది. పశ్చిమ కుర్నాలో తవ్వకం జరుపుకోడానికి ల్యూక్ ఆయిల్ కంపెనీ 1997 నుండే హక్కులు కలిగిఉన్నప్పటికీ ఇరాక్‌పై ఐక్యరాజ్యసమితి ఆంక్షల కారణంగా ఒక చుక్క చమురును కూడా ఉత్పత్తి చేయలేకపోయింది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన ఆహారం కోసం ఆయిల్ కార్యక్రమం కింద సద్దాం, రష్యాకు 13 కోట్ల డాలర్ల విలువచేసే చమురు సరఫరా చేసి అందుకు సరిపడా ఆహార పదార్థాలను కొనుక్కున్నాడు. తన దేశంపై ఐక్యరాజ్యసమితి ఆంక్షలు ఎత్తివేయగానే రష్యా కంపెనీలతో 400 కోట్ల డాలర్ల విలువైన ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు సద్దాం ప్రకటించాడు. ఫిబ్రవరి 2002లో రష్యా విదేశాంగ మంత్రి ఇవనోవ్ ఒక ప్రకటన చేస్తూ ఉగ్రవాదం సమస్యను రష్యా, ఇరాక్‌లు నిశితంగా పరిశీలించాయని, అమెరికా నేతృత్వంలో విధించిన ఆంక్షలవల్లే అవి తలెత్తుతున్నందున ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేశాడు. ఇరాక్‌తో సహా, చర్చలకు సిద్ధంగా ఉన్న ఏ దేశంపైనైనా అంతర్జాతీయ ఉగ్రవాదంపేరుతో చర్యలు తీసుకుంటే మేం వ్యతిరేకిస్తాం అని రష్యా స్పష్టంగా ప్రకటించింది. అయితే ఇవేవీ అమెరికా-బ్రిటన్ యుద్ధయత్నాలను ఆపలేకపోయాయి. 2003లో ఇరాక్‌పై స్టాండర్డ్ ఆయిల్ - బుష్ ప్రభుత్వం జరిపిన యుద్ధంతో అంతకుముందు రష్యా, జర్మనీ, ఫ్రాన్స్‌తో ఇరాక్ చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దయ్యాయి. ●

కొలంబియాపై దాడి

ఎక్కడ చమురు ఉంటే అక్కడికి వెళ్లాలి. అమెరికా ఇంధన శాఖ సర్వే ప్రకారం కొలంబియాలో చమురు ఉత్పత్తి సామర్థ్యం 1980వ దశకంతో పోల్చితే ప్రస్తుతం 750 శాతం పెరిగింది. అమెరికాకు కొలంబియా ఎగుమతి చేసే చమురు పరిమాణం కూడా బాగా పెరిగింది. అమెరికా అధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో కొలంబియా ఏడవది. కొలంబియాలో ఇంకా వెలికితీయని చమురు, గ్యాస్ నిక్షేపాలు భారీస్థాయిలో దాదాపు 200 కోట్ల బ్యారెళ్లు ఉన్నాయి. (అదే వెనుజులాలో 730 కోట్ల బ్యారెళ్ల నిల్వలు ఉన్నాయి.) దీంతో కొలంబియా దానికి పొరుగున ఉన్న చమురు నిల్వల దేశాలు నయా చమురు సామ్రాజ్యవాదానికి లక్ష్యాలుగా మారాయి. పర్షియన్ గల్ఫ్‌కన్నా కొలంబియా, దాని పొరుగు దేశాలైన వెనుజులా, ఈక్వెడార్‌ల నుండే అమెరికా అధికంగా చమురును దిగుమతి చేసుకొంటోంది. కొలంబియాలోని రెండో అతిపెద్ద చమురు బావి నుండి కరేబియన్ కోస్తాతీరం వరకు 480 మైళ్ల పొడవున ఉన్న ఆక్సిడెంటల్ పెట్రోలియం పైప్‌లైన్‌ను రక్షించేందుకు బుష్ ప్రభుత్వం దాదాపు పదికోట్ల డాలర్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధపడింది. కొలంబియాలో మాదకద్రవ్యాల టెర్రరిస్టులకు వ్యతిరేకంగా పోరాడేందుకు అమెరికా సాయం చేస్తానన్న 13 కోట్ల డాలర్ల నుండే ఈ 10 కోట్ల డాలర్లను కేటాయిస్తామని పేర్కొంది. అయితే 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరుతో దక్షిణ అమెరికా దేశాలపై దాడులు చేయడానికి అమెరికాకు ఓ సమస్య ఉంది. తాలిబన్, అల్‌ఖైదాల మీదికి వెళ్లినట్లు దక్షిణ అమెరికా దేశాల మాదక ద్రవ్యాల టెర్రరిస్టుల మీదికి అమెరికా వెళ్లలేదు. వారిని నాశం చేయలేదు. ఎందుకంటే అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యాపారంవల్ల అమెరికాలో ఏడాదికి దాదాపు 1500 కోట్లడాలర్ల టర్నోవర్ జరుగుతోంది.

ఇప్పుడిక క్షిపణుల ఎగుమతి

భారతదేశం ఎగుమతిచేసే జాబితాలో ఇప్పుడిక క్షిపణులు కూడా చేరాయి. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను ఎగుమతి చేసేందుకు రంగం సిద్ధం చేసింది. లాటిన్ అమెరికా దేశమైన చిలీ మన తొలి కస్టమర్ . మరికొన్ని ఇతర దేశాలు కూడా మన నుంచి క్షిపణులను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని సమాచారం. భారతదేశం, రష్యాలు కలసి సంయుక్త పరిశోధనలో బ్రహ్మోస్ క్షిపణిని రూపొందించాయి. 300 కిలో గ్రాముల బరువు కల సాంప్రదాయ వార్ హెడ్స్‌ను 290 కిలోమీటర్ల దూరానికి ప్రయోగించగల సామర్థ్యం ఈ క్షిపణికి ఉంటుంది. ధ్వని వేగానికి రెండు, మూడు రేట్ల వేగంతో ప్రయాణం చేయగల సామర్థ్యం ఉంటుంది. తీర ప్రాంత యుద్ధంలో సుదూర ప్రాంతాంలో ఉన్న శత్రునౌకలను ఛేదించేందుకు బ్రహ్మోస్‌ను నావికాదళం వినియోగిస్తుంది. నౌకాదళానికి చెందిన రాజ్‌పూట్ యుద్ధ నౌకలకు బ్రహ్మోస్‌ను అమర్చారు. అయితే కేవలం నావికాదళానికే కాదు బహుళ ప్లాట్ ఫారమ్‌ల నుంచి కూడా ఈ క్షిపణిని ప్రయోగించేందుకు అవకాశముంది. రష్యా నుంచి కొనుగోలు చేసిన సుఖోయ్ యుద్ధ విమానాలకు కూడా బ్రహ్మోస్ క్షిపణులను అమర్చేందుకు వీలుంది. గగనతలం నుంచి భూమి పైకి ఈ క్షిపణిని ప్రయోగించవచ్చు. దీనిని భూమి నుంచి భూమి పైకి కూడా ప్రయోగించవచ్చు. సమీకృత క్షిపణి అభివృద్ధి కార్యక్రమం క్రింద భారతదేం అనేక క్షిపణులను రూపొందించింది.

అగ్ని క్షిపణి అభివృద్ధి అనేక ఆంక్షలను ఎదుర్కొంది. భారతదేశ క్షిపణి అభివృద్ధి కార్యక్రమానికి పోటీగా పాకిస్తాన్ హతాఫ్, గజనీ, ఖోరీ, ఘోరీ, బాబ్రీ, అబ్దాలీ క్షిపణులను రూపొందించింది. అయితే, దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన వాటికన్నా పాకిస్తాన్ ఇతర దేశాల నుంచి కొనుగోలు చేసినవే ఎక్కువ.

త్రిశూల్ : ఇది భూ ఉపరితలం మీద నుంచి ప్రయోగించి ఆకాశంలో వేగంగా దూసుకుపోతున్న లక్ష్యాలను ఛేదించగల స్వల్ప దూరపు క్షిపణి. శత్రుపక్షానికి చెందిన విమానాలను, హెలికాప్టర్లను ధ్వంసం చేయడానికి వీలుగా త్రివిధ దళాలు ఈ క్షిపణిని వినియోగించవచ్చు. ఇందుకోసం వీటికి రాడార్ సాయంతో మార్గ నిర్దేశంచేసే వ్యవస్థను అమర్చారు. నావికాదళం అవసరాలకు తగినట్లు సముద్రగర్భంలో కూడా లక్ష్యం వైపు దూసుకుపోగల సామర్థ్యం దీనికి ఉంది. క్షిపణి ప్రయోగ వేదికకు అమర్చిన వాహనానికి శత్రువులపై నిఘావేసి ఉంచడానికి, క్షిపణికి దశదిశా నిర్దేశం చేయడానికి అయ్యే ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రాడార్ వ్యవస్థలు కూడా అమర్చారు. ఈ వ్యవస్థల సహకారంతో అతి తక్కువ ఎత్తులో దాడి చేయడానికి వస్తున్న ప్రత్యర్థి పక్షాల విమానాలను అటకాయించేందుకు వీలవుతుంది.

ఆకాశ్: ఇది మధ్యతరహా దూరంలోని (25 కి.మీ. వరకు) లక్ష్యాలను ఛేదించగల ప్రత్యేక క్షిపణి. దీనిలోని విశేషం ఏమిటంటే ప్రత్యర్థులకు చెందిన నాలుగైదు విమానాలను కాని, క్షిపణులను కాని లక్ష్యంగా చేసుకుని దానిని ప్రయోగించవచ్చు. దీనికి అమర్చిన రాడార్‌కు రాజేంద్ర అని పేరు పెట్టారు. రాజేంద్ర ఏకకాలంలో అనేక లక్ష్యాల కదలికలపై నిఘావేయగల సామర్థ్యం ఉన్న రాడార్ వ్యవస్థ. ఈ క్షిపణి రూపకల్పనలోని సాంకేతిక పరిజ్ఞానం దాదాపు అమెరికా రూపొందించిన పేట్రియట్ క్షిపణులకు దీటైనది.

పృథ్వి : భూ ఉపరితలం మీది లక్ష్యాలను ఛేదించడానికి భూమిపై నుంచే ప్రయోగించడానికి అనువైన క్షిపణి. దీనిని కంప్యూటర్ సాయంతో లక్ష్యం వైపు నిర్దిష్టంగా మార్గాన్ని సవరిస్తూ ప్రయోగించడానికి అనువైన జడత్వ (Inertial Navigation) మార్గనిర్దేశిక వ్యవస్థను ఏర్పాటుచేశారు. స్వల్ప దూరంలోని లక్ష్యాలను ఛేదించగల తరహా క్షిపణులను పదాతి దళాల అవసరానికి, సుదూర లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను వైమానిక దళ అవసరాలకు ఉద్దేశించి రూపొందించారు. 500 కిలోల బరువుగల పేలుడు సామాగ్రిని 250 కిలో మీటర్ల దూరం వరకు, వెయ్యి కిలోల పేలుడు పదార్థాన్ని 150 కిలోమీటర్ల దూరం వరకు ఈ క్షిపణి మోసుకుపోగలదు. సోవియట్ తరహా స్కడ్ క్షిపణులకు దీటుగా పృథ్విని రూపొందించారు. అయితే స్కడ్ క్షిపణి పూర్తిగా ప్రక్షేప మార్గం (Ballistic Trajectory) పై ఆధారపడి పనిచేస్తుంది. కాగా పృథ్వి తుదివరకు కూడా కంప్యూటర్ సాయంతో నిర్దేశించిన మార్గంలో ప్రయాణిస్తుంది. పైగా పృథ్వి ప్రయాణవేగం అతి ధ్వానిక వేగం (Supersonic) కావడం, ప్రయాణకాలం చాలా తక్కువ కావడంవల్ల దీని మార్గాన్ని కాని, అది గురిపెట్టి ఉంచిన లక్ష్యాన్ని కాని ఎలాటి రాడార్ వ్యవస్థ కూడా గుర్తించలేదు.

ధనుష్: ఇది పృథ్వి తరహా క్షిపణి అయినప్పటికీ నౌకలపై నుంచి ప్రయోగించడానికి అనువుగా దీనిని రూపొందించారు. 8.56 మీటర్ల పొడవు ఉండే ధనుష్ క్షిపణి ఒక నౌక పైనుంచి ప్రయోగిస్తే 150 కిలో మీటర్ల దూరంలోని మరో నౌకను ధ్వంసం చేయగల శక్తిగల ఆయుధం ఇది. దీనిని ఇప్పటికే నౌకా దళం

బ్ర హ్మో స్...

అతి ధ్వానక వేగంతో (Super sonic) శత్రువుల నౌకలను లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేయగల బ్రహ్మోస్ క్షిపణి తరహా ప్రపంచంలోనే మరొకటి లేదని అంటారు. భారతదేశం - రష్యా దేశాలు సంయుక్తంగా దీనిని రూపొందించాయి. ఒరిస్సా తీరానికి దూరంగా బంగాళా ఖాతంలో ఎక్కడో గుర్తు తెలియని చోట దీనిని 2003లో (ఫిబ్రవరి 12) ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఎనిమిది మీటర్ల పొడుగు, 670 మిల్లీమీటర్ల వ్యాసంతో కూడిన బ్రహ్మోస్ క్షిపణి 3000 కిలోల బరువు ఉంటుంది. రష్యా రూపొందించిన మరో చాలక వ్యవస్థకు భారత శాస్త్రవేత్తలు రూపొందించిన కంప్యూటర్ మార్గనిర్దేశిక వ్యవస్థ తోడుకావడంతో ఇది సరిలేని బ్రహ్మాస్త్రంగా పేరు సంపాదించుకుంది.

సంప్రదాయక ఆయుధ సామాగ్రిని (దాదాపు 200 కిలోల నుంచి, 300 కిలోల వరకు) మోసుకుపోయి 290 కిలో మీటర్ల పరిధిలో లక్ష్యాన్ని ఇది ఛేదించగలదు. అంతేకాక, రేడియో కిరణాల సాయంతో తీరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. దీనిని నేలపై నుంచి మాత్రమేకాక, నౌకలమీద నుంచి, సబ్‌మెరైన్లలో నుంచి, విమానాలమీద నుంచి కూడా ప్రయోగించడానికి వీలవుతుంది. ఇది 14 కిలో మీటర్ల ఎత్తువరకు వెళ్ళి నిర్దేశించిన ప్రక్షేపమార్గం (Trajectory) అనుసరించి నిర్ణయించిన లక్ష్యంపైకి దూసుకుపోగలదు. ఈ విధంగా దీనిని ఒక నౌకపై నుంచి ప్రయోగించినప్పుడు మాక్2 వేగం (ధ్వనివేగానికి రెట్టింపు వేగం) అందుకోగలదు. అలాగే 20 కి.మీ పరిధిలోని తనకు నిర్దేశించిన లక్ష్యం కదలికలలో మార్పులకు అనుగుణంగా ఇది తన గమన మార్గాన్ని సవరించుకోలదు. ఇందుకోసం ఈ క్షిపణికి సెన్సార్‌లను ఏర్పాటు చేశారు.

అమ్ముల పొదిలో సర్వదా సన్నద్ధంగా ఉంచారు. దీంతో నౌక మీదనుంచి మరో నౌకపై క్షిపణులను ప్రయోగించగల శక్తి సంపాదించుకున్న పరిమిత దేశాల జాబితాలో ఇండియా కూడా చోటు దక్కించుకుంది.

నాగ్: టాంకు విధ్వంసక క్షిపణి అయిన నాగ్ పొగరాకుండా దూసుకు పోగలదు. దీని మార్గనిర్దేశం కోసం మిల్లీ మెట్రిక్ నౌక రాడార్‌లను కనిపెట్టే సాధనం, ఇన్‌ఫ్రారెడ్ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఇది నాలుగు కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగలదు. ఒకసారి నాగ్ క్షిపణిని నిర్దిష్టమైన లక్ష్యానికి గురిపెట్టి ప్రయోగిస్తే, ఆ తరువాత అవసరమైన స్వల్ప మార్పులను స్వయంగా నిర్దేశించుకోగల శక్తి ఉండడం దాని ప్రత్యేకత. హెలికాప్టర్ మీద నుంచి కాని, నిర్ణీత వాహనంపైనుంచి కాని దీనిని ప్రయోగించే సౌలభ్యం ఉంటుంది.

అగ్ని : దీనిని మధ్యతరహా దూరంలోని లక్ష్యాల్ని ఛేదించగల ప్రక్షేప (Ballistic Missile) వ్యవస్థగా పరిగణించవచ్చు. అగ్ని-1 తరహా క్షిపణిలో రెండు వ్యవస్థలు ఉంటాయి. తొలి వ్యవస్థ క్షిపణిని ఘనీ కృత ఇంధన సాయంతో పని చేసే బూస్టర్ నింగికి దూసుకువెళ్ళేలా చేస్తుంది. అక్కడి నుంచి ద్రవీకృత ఇంధనంతో పనిచేసే వ్యవస్థ దీనికి అమర్చిన పేలుడు పదార్థాన్ని నిర్దేశిత లక్ష్యంపైకి నడిపిస్తుంది. ఇది 19 టన్నుల ఆయుధ సామాగ్రిని వెయ్యి కిలోమీటర్ల దూరం వరకూ, టన్ను ఆయుధ సామాగ్రిని 250 కి.మీ. దూరం వరకు మోసుకుపోగలదు. బహుళార్థక ప్రయోజనాలకు ఉద్దేశించిన పేలుడు సామాగ్రిని దీనివెంట ప్రయోగించే అవకాశం ఉంది. ఒకసారి ఆకాశంలోకి దూసుకుపోయి తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించేప్పుడు సమస్యగా పరిణమించే అత్యధిక ఉష్ణోగ్రతను తట్టుకునే విధంగా అగ్ని క్షిపణికి ప్రత్యేక రక్షణ కవచం కూడా ఉంటుంది. దేశీయంగా రూపుదిద్దుకున్న నాగ్ క్షిపణి 5000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను కూడా తట్టుకోగలదు. కవచం పొరలు పొరలుగా ఏర్పాటుచేయడంవల్ల ఎక్కడికక్కడ పొరలు జారిపోతూ ఉంటాయి. ఇక అగ్ని-2 తరహా క్షిపణి రెండో దశకు కూడా ద్రవీకృత ఇంధనానికి బదులు ఘనీకృత ఇంధనాన్నే వినియోగించుకుంటుంది. అగ్ని-1 క్షిపణి ప్రయోగానికి దాదాపు 12 గంటల సమయం పడుతుంది. అదే అగ్ని-2 క్షిపణిని కేవలం 15 నిమిషాల్లో ప్రయోగించడం సాధ్యం అవుతుంది. దీనికి కూడా సరైన మార్గ నిర్దేశం చేయగల పటిష్టమైన వ్యవస్థ అమర్చారు. అలాగే శత్రువుల దాడి నుంచి కాపాడేందుకు దీని ప్రయోగ వాహనానికి చలనశీలత (Mobility) సౌకర్యం ఏర్పాటు చేశారు.

ప్రపంచంలో ప్రస్తుతం రక్షణ పరిశోధనలకు సంబంధించి అన్ని రంగాల్లోనూ భారతదేశం కృషి చేస్తున్నది. క్షిపణులు, విమాన వాహక నౌకలు, వివిధ రకాల ఆయుధాల తయారీలో మనం స్వయంసమృద్ధి సాధించాం. 2003నే తేలికపాటి యుద్ధవిమానం (ఎల్‌సీఎ-తేజస్)ను విజయవంతంగా రూపొందించాం. త్రిశూల్, ఆకాశ్, బ్రహ్మోస్ క్షిపణులను విజయవంతంగా ప్రయోగించ గలిగాం. యుద్ధవిమానాలు, ఎల్‌సీఏల ద్వారా ప్రయోగించగలిగిన అస్త్ర క్షిపణి డిజైన్ దశదాటి అభివృద్ధి దశకు చేరుకున్నాం. 2009 నాటికి ప్రపంచంలో తొలి హైపర్ ప్లేన్ తయారుచేయగలమని భారతదేశ ఆశాభావం.

ఆయుధ వ్యవస్థల్ని రూపొందించటం, క్షిపణి పరిజ్ఞానాన్ని రూపొందించటం మాత్రమే కాకుండా వాటిని ఉపయోగించుకోడానికి అత్యంత కీలకమైన గ్రౌండ్ కంట్రోల్ వ్యవస్థలు, ప్రయోగ వాహక వాహనాలను సైతం రూపొందించే సామర్థ్యం మనకు ఉంది. వీటిని ఇతర దేశాలకు విక్రయించాలనే ఆలోచనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ●

సారంపల్లి మల్లారెడ్డి

తెలంగాణా ప్రాజెక్టులకు అన్యాయం నిజమేనా!

తెలంగాణాలోని సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర వ్యాపిత చర్చసాగుతున్నది. ఈ చర్చ రాజకీయ రంగు పులుముకొని ప్రాంతీయ విభేదాలకు కారణమైంది. జీవనదులైన కృష్ణా, గోదావరి నదుల మధ్యగల తెలంగాణా ప్రాంతం అవకాశాలుండి పాలకుల నిర్లక్ష్యానికి గురైందన్న చర్చలు ఊపందుకున్నాయి. నిజాం ప్రభుత్వ పాలనలో నున్న నేటి తెలంగాణా జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్లు, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలు దక్కన్ పీఠభూమిగా పిలువబడుచున్నది. ఇక్కడ గల నీటి వనరులను క్రీ.శ. 1213లో కాకతీయుల కాలంలోనే కొంతవరకు వినియోగంలోకి తెచ్చారు. వరంగల్‌జిల్లా లోని పాఖాల, రామప్ప, లక్నావరం లాంటి సరస్సులు (నేడు మధ్యతరహా ప్రాజెక్టులు) నిర్మించబడినాయి. రంగారెడ్డిజిల్లాలో ఇబ్రహీంపట్నం చెరువు, ఖమ్మంజిల్లాలో వైరా, పాలేరు చెరువులు స్వాతంత్ర్య పూర్వమే నిర్మించబడినాయి. 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన తర్వాత గోదావరిపైన 1964లో శ్రీరాంసాగర్, 1975లో కృష్ణానదిపైన జూరాల ప్రాజెక్టులు మాత్రమే నిర్మించబడినాయి. అనేక మధ్యతరహా ప్రాజెక్టు ప్రారంభదశలోనో, సర్వే దశలలోనో ఉన్నాయి. ఇంతవరకు పూర్తయిన ప్రాజెక్టులు క్రింద కూడా కాల్వల నిర్మాణం జరగనందున నిర్ణయించిన సాగు అమలులోకి రాలేదు. విశాలమైన భూభాగంలో వర్షాధార పంటలే పండిస్తున్నారు. సాగునీరందించగల్గితే తెలంగాణా వెనుకబాటు తనాన్ని పారద్రోలవచ్చు - పాలకుల నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులు నేడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేకర్ రెడ్డి నేతృత్వంలో నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్ణీత కాలంలో పూర్తిచేయటానికి తగినన్ని నిధులు విడుదల చేయడం లేదని, అనుమతులు పొందడంలో శ్రద్ధ చూపడం లేదన్న భావన ఉంది. తెలంగాణా జిల్లాలో గల సాగునీటి అవకాశాల్ని పరిశీలించాలి.

రాష్ట్రంలో సాగునీటి వసతి కల్పన

రాష్ట్రంలో ప్రాంతాల వారీగా సాగునీటి కల్పన ఈ విధంగా ఉంది. (30-3-2003 నాటికి) తర్వాత సాగునీటి కల్పన పెద్దగా జరిగింది లేదు - (లక్షల ఎకరాలలో).

ప్రాంతం	మొత్తం విస్తీర్ణం	మొత్తం సాగుభూమి	మేజరు ప్రాజెక్టులకింద	మీడియం ప్రాజెక్టులకింద	మైనరు చెరువు క్రింద	నిర్మాణ దశలో	భూగర్భ జలాలతో
కోస్తా	228.63	133.09	44.29	4.85	17.87	7.16	16.14
రాయలసీమ	165.81	98.79	5.42	1.52	6.74	5.89	13.91
తెలంగాణా	283.60	181.69	18.17	3.80	22.95	4.46	36.50
మొత్తం	678.04	413.57	67.88	10.17	47.56	17.51	66.55

తెలంగాణాలో మొత్తం సాగయ్యే విస్తీర్ణంలో స్వాతంత్ర్య పూర్వం నిర్మించిన చెరువులు - కుంటలు వెనక దాదాపు 23 లక్షల ఎకరాలు సాగైంది. వర్షాభావ సంవత్సరాలలో చెరువులలోకి నీరు రాక పంటలు లేని విస్తీర్ణమే ఎక్కువ. గత 7,8 సంవత్సరాలుగా కరువుల సంభవించి గ్రామీణ జీవితం దుర్భరంగా మారింది. గ్రామీణ ప్రాంతాల నుండి బ్రతుకు దెరువుకువలసలు చేపట్టారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల నుండి వలసలు ఎక్కువగా ఉన్నట్టు ప్రభుత్వ రికార్డులు తెలుపుచున్నాయి. భీమండి, సూరత్, అహ్మదాబాద్, హైదరాబాద్ లాంటి పట్టణాలకేకాక జిల్లా కేంద్ర పట్టణాలకు వలసలు పెరిగాయి. కోస్తా జిల్లాలో పంటల కోతకు కూడా పెద్దఎత్తున వలసలు వెళ్లారు. వెళుతున్నారు.

14 మే 2004న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చాక ప్రాజెక్టులపై కదలిక వచ్చింది. పెద్ద ఎత్తున శంఖుస్థాపనలు - భూమి పూజలు జరిగాయి. గతంలో ఒకటి రెండుసార్లు శంకుస్థాపనలు జరిగినవి కూడా మరలా శంఖుస్థాపనలు జరిగాయి. గత తెలుగుదేశం ప్రభుత్వం తెలంగాణాలో ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. నీరు - మీరు, ఇంకుడుగుంతలు, వాటర్‌షెడ్ పథకాలు, డ్రిప్ -స్ప్రింక్లర్ పథకాలపై వేలకోట్లు వ్యయం చేసి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు లాభాలు చేకూర్చి పెట్టింది. ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానంగా ప్రాజెక్టుల పట్ల విముఖత చూపింది.

తెలంగాణా ప్రాజెక్టులపై తెలుగుదేశం ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలపాలన లో చేసిన వ్యయం ఈ విధంగా ఉంది.

ప్రాజెక్టుపేరు	టిడిపి చేసిన వ్యయం(కోట్లలో)	మొత్తం వ్యయం (కోట్లలో)
1. శ్రీరాంసాగర్‌వరదకాలువ	62	2300
2. శ్రీరాంసాగర్ రెండవదశ	65	1000
3. దేవాదుల ఎత్తిపోతలు	42.10	6000
4. గుత్ప	1.05	145

5. అలీసాగర్	1.10	110
6. భీమాఎత్తిపోతల	33.57	1570
7. కల్వకుర్తి ఎత్తిపోతలు	12.01	1500
8. నెట్టెంపాడ్	0.00	147.70

వ్యయ అంచనాకు, వ్యయానికి పోలికే లేదు. ఈ కేటాయింపులు జీతభత్యాలకే సరిపోయాయి. పైగా భూగర్భజలాలు కూడా వినియోగించరాదంటూ "వాల్టా" చట్టం తెచ్చింది. తెంగాణాలోని సాగునీరు కల్పించిన భూమిలో బావుల క్రింద 63.7 శాతం భూమికి రైతులే నీటి వసతి కల్పించుకున్నారు. 2001-02 నాటికి 11.50 లక్షల పంపుసెట్లు ఏర్పాటు చేసుకున్నారు. 1960-61లో 18.3శాతం మాత్రమే సాగునీటి వసతి కల్గిన భూమిలో బావులసేద్యంఉండగా అది నేడు 63 శాతానికి పెరిగింది.

తెలంగాణాలో 100 ఎకరాల పైబడిన 4,105 చెరువుల క్రింద 10.21 లక్షల ఎకరాలు మరియు 100 ఎకరాల లోపు ఆయకట్టు కలిగిన 31,332 చెరువుల క్రింద 6,55,000 ఎకరాలు సాగవుతున్నాయి. ఈ చెరువులలో చాలా భాగం అనేక సంవత్సరాలుగా రిపేర్లకు నోచుకోక వేలాది ఎకరాల అయకట్టు బీడులుగా మారినాయి. ఇందుకు కావల్సిన నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం అలక్ష్యం చూపుతుంది.

సాగునీటి కల్పన - అవకాశాలు

రాష్ట్ర ప్రభుత్వం రెండుసంవత్సరాలలో పూర్తిచేసే ప్రాజెక్టులు, అయిదు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టుల పథకాన్ని ప్రకటించింది.

రెండు సంవత్సరాలలో పూర్తిచేసే ప్రాజెక్టులు

ప్రాజెక్టు పేరు	వ్యయంఅంచనా (కోట్లలో)	సాగువిస్తీర్ణం (లక్షల ఎకరాలు)
1. దేవాదుల ఎత్తిపోతల (మొదటిదశ)	930	1.23
2. ఆలీసాగర్ ఎత్తిపోతల	110	0.54
3. గుత్పా ఎత్తిపోతలు	145	0.39
మొత్తం	1185	2.16

అయిదు సంవత్సరాలలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు :

ప్రాజెక్టు పేరు	వ్యయంఅంచనా (కోట్లలో)	సాగువిస్తీర్ణం (లక్షల ఎకరాలు)
1. శ్రీరాంసాగర్ రెండవదశ	1000	4.40
2.శ్రీరాంసాగర్ వరదకాలువ	2300	2.20
3. శ్రీశైలం ఎడమకాలువ	1260	2.70
4. కల్వకుర్తి ఎత్తిపోతలు	1500	2.50
5. బీమా ఎత్తిపోతల	1570	2.03
6. నెట్టెంపాడ్ ఎత్తిపోతలు	147.70	0.27
	మొత్తం	14.10

2010 నాటికి తెలంగాణాలో 16.26 లక్షల ఎకరాలకు సాగునీటి కల్పన చేస్తానని ప్రభుత్వం ప్రకటించింది. నిధుల కేటాయింపు తగినంత లేకపోవడం వలన పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. గోదావరిపై చేపట్టిన దేవాదుల (గంగారం) ఎత్తిపోతల పథకం క్రింద 5.94 లక్షల ఎకరాలు సాగుకు రావాలి. పథకం పూర్తయితే కరీంనగర్ జిల్లాలో 0.14 లక్షల ఎకరాలు, వరంగల్లు జిల్లాలో 4.46 లక్షల ఎకరాలు, నల్లగొండజిల్లాలో లక్ష ఎకరాలు, మెదక్ జిల్లాలో 34 వేల ఎకరాలు సాగుకు తేవాలి. ప్రాజెక్టు డిజైన్ మార్చడం వలన మెదక్, కరీంనగర్ జిల్లాలకు నిర్ణయించిన విస్తీర్ణం తగ్గింది. ప్రాజెక్టు పూర్తి చేయడానికి మొదట వేసిన 4 వేల కోట్ల అంచనా 6 వేల కోట్లకు చేరుకుంది. ఈ ఎత్తిపోతల గంగారంలో 170 మీటర్ల ఎత్తు నుండి 540 మీటర్లకు ఎత్తుకు నీటిని తీసుకురావాలి. గంగారం నుండి ధర్మసాగర్ (వరంగల్) వరకు అయిదు పైపులైన్లు వేయాలి. కాని ఇంత వరకు ఒకే లైను వేసి ఆయిందనిపిస్తున్నారు. భూసేకరణ పూర్తి కాలేదు.

పై పథకాలతోపాటు వివిధ నిర్మాణ దశలలో నున్న ప్రాజెక్టులున్నాయి. వాటిని కొసాగించాలి. నిధులు కేటాయింపులు చేయాలి. గోదావరి నదిపై దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకానికి రెండు, మూడు సార్లు టెండర్లు పిలవడమే తప్ప ఇంతవరకు ఫైనల్ చేయలేదు. 2450 కోట్లతో రూపొందించిన ఎత్తిపోతల పథకంతో 40 టి.ఎం.సి. నీటిని వినియోగించి 2.55 లక్షల ఎకరాలకు ఖమ్మంజిల్లాలో సాగునీటి వసతి కల్పించాలి. ఈ పథకాన్ని ఒకటి, రెండు దశలుగా విడగొట్టారు. మొదటి దశ టెండర్లు కాలేదు.

అదే విధంగా దుమ్ముగూడెం ఎగువన, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి 140 కిలోమీటర్ల దిగువ గోదావరినది పైన ఎల్లంపెల్లి ఎత్తిపోతల పథకానికి 28 జూలై 2004న ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు శంఖుస్థాపన చేశారు. ఎల్లంపెల్లి - చేవెళ్ళ (రంగారెడ్డి జిల్లా) పథకం అమలు ద్వారా 150 టిఎంసిల నీరు వినియోగంలోకి తెస్తానన్నారు. ప్రాణహిత నుండి ఎల్లంపల్లికి నీటిని మళ్ళిస్తానికి పథకం రూపొందిస్తున్నారు. మొదటి 63 టిఎంసి లకు నిర్ణయించిన పథకం ద్వారా ఆదిలాబాద్ (58000ఎకరాలు) కు, లోయర్‌మానేరు డ్యాంకు 40 టిఎంసిల కేటాయింపుతోపాటుగా, 6.5 టిఎంసిలు ఎన్‌టిపిసికి ఇవ్వాలి. అనేక సంవత్సరాలుగా ఈ పథకం ప్రకటనలకే పరిమితంగా ఉంది. మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగీకరించిన లోయర్‌పెన్‌గంగ ప్రాణహిత ఉమ్మడి ప్రాజెక్టుల ద్వారా ఆదిలాబాద్‌లోని లక్షల ఎకరాలకు ఉద్దేశించిన ప్రాజెక్టులకే ఆటంకాలు కల్పిస్తున్నది. ఆ ప్రభుత్వంతో చర్చలు జరిపే ప్రక్రియ వేగవంతం చేయాలి.

గోదావరిపై తలపెట్టిన మరోభారీ ప్రాజెక్టు ఇచ్చంపల్లి సరేసరి! "వేసినచోటనే గొంగళి" గా ఉంది. ఈ ప్రాజెక్టు ఎత్తుకు 112.77

ప్రాజెక్టు	పూర్తికావల్సిన ప్రాజెక్టులు వ్యయంకోట్లు)	విస్తీర్ణం (ఎకరములు)	కావాల్సిన పనులు
1. శ్రీరాం సాగర్ మొదటి దశ	2765	968632	కాలువలు పూర్తికాలేదు
2. జూరాల	763.63	1,02,000	ప్రాజక్టు ముంపు గ్రామాలుకు పరిహారం ఇవ్వలేదు
3. సింగూరు	180	4000	తూముల నిర్మాణంలో లోపం -కాలువలు కావాలి.
4. నిజాంసాగర్ మెరుగుదల	76.95	2,31,000	స్థిరీకరణ
5. నిజాంసాగర్ ఎత్తిపోతల	-	80500	ప్రారంభం లేదు.

మీటర్ల నుండి 95 మీటర్లకు తగ్గించాలన్న ప్రతిపాదనలుకూడా వచ్చాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ 78.1 శాతం, మహారాష్ట్ర 10.5 శాతం, మధ్యప్రదేశ్ 11.4 శాతం వ్యయం భరించి నిర్మాణం చేయాలన్న నిర్ణయం జరిగింది. ఆ ప్రాజక్టు నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్ 27 శాతం, మహారాష్ట్ర 35శాతం, మధ్యప్రదేశ్ 38శాతం పంపిణీ చేసుకోవాలనుకున్నారు. విద్యుత్‌కు 350 టిఎంసిలు వినయోగించగా ఆంధ్రప్రదేశ్ సాగునీటికి తెలంగాణాలో 85 టిఎంసి వినియోగించుకోవాలి. 1.50 లక్షల ఎకారలు సాగవుతోంది. 112.77 మీటర ఎత్తు నిర్మాణం చేస్తే ముంపు గ్రామాలు 229 కాగా అందులో మహారాష్ట్ర 100 గ్రామాలు, మధ్యప్రదేశ్ 64 గ్రామాలు ముంపుకు గురవుతాయి. ప్రస్తుతం ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణ సమస్యను పక్కనపెట్టింది.

పై భారీ ప్రాజెక్టు దుమ్ముగూడెం, ఎల్లంపలి, ఇచ్చంపల్లి కాక మరో నాలుగు ప్రాజెక్టులు పూర్తికావాల్సి ఉంది.

పై ప్రాజెక్టులు ప్రారంభించి దశాబ్దాలుగడుస్తున్నా పూర్తికాలేదు. నేడు కూడా వాటికి తగిన కేటాయింపులు లేవు.

మధ్యతరహా ప్రాజెక్టులు :

గోదావరి బేసిన్‌లో మధ్యతరహా ప్రాజెక్టులపై అనేక సర్వేలు చేశారు. కొన్ని ప్రారంభించారు. కాని పూర్తికాలేదు. పూర్తయిన వాటికి నిర్ణయించిన భూమి సాగులోకి రావటానికి తగిన కాలువలు లేవు. ఆదిలాబాద్‌లో సాత్నాల (24000) వట్టి వాగు మొదటి దశ (9700) వట్టి వాగు రెండవ దశ (14800) స్వర్ణ ప్రాజెక్టు (8945) సదర్‌మాట్ (6850) ఎకరాలు పూర్తిగా సాగులో రాలేదు. వీటికి నిర్వహణ వ్యయం కేటాయింపు కాలేదు. (బ్రాకెట్‌లోని అంకెలు ఎకరాలులో)

జిల్లాల వారీగా వివిధ దశలలో ఉండి పూర్తికాని ప్రాజెక్టులు (భారీ, మధ్యతరహా)

జిల్లా	ప్రాజెక్టు పేరు (ఎకరాలు)	విస్తీర్ణం	అంచనా వ్యయం (కోట్లు)
ఆదిలాబాద్	1. లోయర్‌పెన్‌గంగ	40,000	-
	2. ప్రాణహిత	50,000	-
	3. సింగటలూరు(HES)	2,00,000	-
	4. ఎర్రవాగు	11000	35.77
	5. సుద్దవాగు	14005	48.70
	6. బిజేరుహత్నూర్	9500	55.00
	7. పెదవాగు(దస్నాపూర్)	10000	46.38
	8. పెదవాగు(బారకగూడెం)	7400	28.61
	9. పెదవాగు (అడ)	24500	202.59
	10. పెదవాగు(జగన్నాధపురం)	15000	60.00
	11. పెదవాగు (నీలివాయి)	15000	53.32
	12. రాలివాగు	6000	30.00
	13. మత్తడివాగు	8500	28.56
	14. గొల్లవాగు	9500	-
	15. పాలకేరువాగు	-	-
	16. చిక్కిలివాగు	-	-
	17. సిరికొండవాగు	-	-
	18. పెదవాగు(బోరపల్లి)	-	-
	19. మందమర్రి	-	-
	20. పెదవాగు (నందానం)	-	-
నిజామాబాద్	1. లెండి	22000	-
	2. కప్పాలవాగు	-	-
	3. గుత్పఎత్తిపోతలు	38792	145
	4. అలీసాగర్ ఎత్తిపోతలు	53739	110
	5. నిజాంసాగర్ లిఫ్టు	80500	-
మెదక్	1. దేవాదులు	1,00,000	-
	(తగ్గించి 34 వేల ఎకరాలకు డిజైన్ చేశారు.)		
	2. సింగూరు	40000	-
	3. ఎల్లంపల్లి	నిజాంసాగర్ స్థిరీకరణ	

మహబూబ్‌నగర్		
	1. భీమ ఎత్తిపోతలు	2,03,000
	2. నెట్టెంపాడ్	2,00,000
	3. కల్వకుర్తి	2,50,000
	4. జూరాల	1,02,000
	(తూము వెడల్పు చేసిన కాలువలు త్వ్వాలి ముంపు గ్రామాల నష్టం కర్ణాటకకు యివ్వాలి)	
కరీంనగర్	1. శ్రీరాంసాగర్ వరదకాలువ	1,30,000
	2. దేవాదుల ఎత్తిపోతలు	95,000
	3. ఎల్లింపల్లి	94,000
వరంగల్	1. శ్రీరాంసాగర్ రెండవదశ	74500
	2. శ్రీరాంసాగర్ వరదకాలువ	60,000
	3. దేవాదుల ఎత్తిపోతలు	4,46,000
	4. ఎల్లంపల్లి ఎత్తిపోతలు	1,72,000
నల్లగొండ	1. శ్రీరాంసాగర్ వరదకాలువ	30,000
	2. శ్రీరాంసాగర్ రెండవదశ	2,47,500
	3. దేవాదులఎత్తిపోతల	1,10,000
	4. శ్రీశైలం ఎడమకాలువ	2,70,000
	5. నాగార్జున సాగర్ వరదకాలువ	-
ఖమ్మం	1. శ్రీరాంసాగర్ రెండవదశ	74,500
	2. దుమ్ముగూడెం	1,00,000
	3. పాలెంవాగు	10131
	4. మొండికుంటవాగు	13,600
	5. ముర్రేడ్ వాడు	6300
	6. కైపేరు వాగు -	-
	7. చెరుకుపల్లి వాగు -	-
	8. ఆలుగువాగు -	-
	9. కిన్నెరసాని ప్రాజెక్టు10,000 నీరివ్వడంలేదు	

పై ప్రాజెక్టులు ప్రారంభించి 40 సంవత్సరాలకు పైగా గడిచినప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న లక్ష్యం గత ప్రభుత్వాలకు లేనదనేది గత చరిత్ర రుజువుచేసింది. భ్రమలు కల్పించడానికి నిధులు కేటాయించడమే తప్ప విడుదల చేయలేదు.

రంగారెడ్డి జిల్లాకు పథకాలు లేవు. ఎల్లంపల్లి లిఫ్టు తెస్తానని ప్రభుత్వం చెప్పుచున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌కు వస్తున్న కృష్ణా నీటి నుండి గాని లేక వేరే పైపులైన్ వేసిగాని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చెరువులకు నీరు ఇవ్వవచ్చు. గ్రామాలకు త్రాగునీరివ్వవచ్చు.

తెలంగాణా ప్రాంతంలో పై ప్రాజెక్టులు పూర్తి చేస్తే ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. వలసలు ఆగిపోతాయి. కరువులు తొలిగిపోతాయి. నిధుల కేటాయింపు చాలినంత లేవు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యయం ఈ విధంగా ఉంది.

18 మాసాలలో కాంగ్రెస్ చేసిన వ్యయం (కోట్లలో)

1.	దేవాదుల ఎత్తిపోతలు	250	-
2.	శ్రీరాంసాగర్ వరదకాలువ	260.72	-
3.	శ్రీరాంసాగర్ రెండవదశ	183	-
4.	గుత్త ఎత్తిపోతల	50.05	
5.	అలీసాగర్ ఎత్తిపోతల	50.51	
6.	బీమా ఎత్తిపోతలు	144.32	
7.	కల్వకుర్తి ఎత్తిపోతలు	184.56	
8.	నెట్టింపాడ్ ఎత్తిపోతలు	15	54

ఈ కేటాయింపులు చాలవు. నిర్ణీత గడువుకు పూర్తి చేయాలంటే మరిన్ని నిధులు విడుదల కావాలి. కల్వకుర్తి పనులలో నాణ్యత పూర్తిగా లోపించింది. జరుగుతున్న పనులలో అవినీతి విచ్చలవిడిగా సాగుతున్నది. ఇంజనీర్స్ అసోసియేషన్ ద్వారా ప్రజా పరిశీలన జరిపిస్తామన్నారు. కాని ఆ వైపు కాలుకదలడంలేదు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక ప్రాజెక్టులు నాణ్యతలేని నిర్మాణాల వలన వినియోగానికి రాకుండా ఉన్నాయి. పి.ఎ. బి.ఆర్. వెలిగోడు, యోగివేమన, బుగ్గవంక, ఆవుకు, ఆలుగనూర్ బాలెన్సింగ్ రిజర్వాయరు లాంటివి పూర్తయినా నీటి సామర్థ్యం మేర నీరు నిలువ పెట్టలేని స్థితి ఉంది. వాటిని గుణపాఠంగా తీసుకోవాలి.

తెలంగాణాలోని ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేసే చర్యలు చేపట్టాలి. ఇంతవరకు ప్రభుత్వం చొరవ చూపడం హర్షనీయమే. ప్రాజెక్టులు పూర్తయినా కాలువ పూర్తికాక సాగునీరు అందడంలేదు. మధ్యతరహా ప్రాజెక్టులుచేయటానికి తగిన నిధులు విడుదల చేయాలి. ఒక ఆదిలాబాద్ జిల్లాలోనే మధ్యతరహా ప్రాజెక్టుల వలన 7 లక్షల ఎకరాలకు సాగునీరివ్వవచ్చు. నిధుల కేటాయింపులోను, కాంట్రాక్టుల నియమాకంలోను రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా ప్రాజెక్టుల నిర్మాణాలు దశాబ్దాలు గడిచినా పూర్తి కావడంలేదు.

తెలంగాణా అభివృద్ధికి 20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటిస్తానన్న ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు కనీసం మధ్యతరహా ప్రాజెక్టులను పూర్తిచేస్తానికి నిధులు విడుదల చేయాలి. ●

ఈ వ్యాసరచయిత ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అనాలిసిస్ ప్రచురణలు

APPSC & UPSC EXAMS

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

ఇండియన్ అడ్మినిస్ట్రేషన్

రెడీ రెఫరెన్స్ సిరీస్



గౌరవ సంపాదకులు డాక్టర్ కె.నాగేశ్వర్


కాపీలకు సంప్రదించండి
Plot No.221, Saket, Kapra,
ECIL Post, Hyderabad - 500 062
Ph: 2712 8507 / 5516 0540
Cell: 94404 49050 / 98492 81561

వెల : రూ. **40/-**

ఎం.ఒ. ద్వారా చెల్లించినచో ఈ పుస్తకాన్ని పోస్ట్ ద్వారా కూడా పొందవచ్చు.

RNI-No.64645/98

"REGD"NO.H/Sd-361/2003-05



Printed, Published and Owned by K.SreeLaxmi, Printed at Prajasakti Daily Printing Press, 1-1-60/2, R.T.C. 'X' Roads, Hyderabad-20, Place of Publication : Plot No.221, Saket, ECIL POST, Hyderabad - 500 062, Ranga Reddy Dist.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA101M217
పుస్తకం పేరు	ఎనాలిసిస్
తారీఖు	08 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	37
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	na
లేని పేజీలు	no
తయారు చేసినది	Bhanu
పేజీలు విడదీసినది	Bhanu
స్కాన్ చేసినది	Naveena
పరీక్ష చేసినది	sireesha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good